


KADILIMCHE VAARTHA Telugu daily

కదిలించే వార్త

తెలుగు దినపత్రిక

TV6 NATIONAL NEWS CHANNEL

బ్యూరో చీఫ్ జోడు రమేష్ కుమార్, కడప జిల్లా, అన్నమయ్య జిల్లా. అన్నమయ్య జిల్లా : సంపుటి : 11 సంచిక : 294 శనివారం 24 అక్టోబర్ 2026 పేజీలు 8 వెల : 05

Published From Kadapa : Circulated at | Ananthapuram | Tirupati | Vishakapatnam | Tadepalligudem | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Vijayawada | Ongole | Chittore | Khammam | Hyderabad | Mahabubnagar


## విభజన శక్తులపై ఐక్యంగా పోరాడాలి



- వికసిత్ భారత్ 2047 దిశగా అడుగులు వేయాలి
- సమాజంలో తలెత్తుతున్న కొత్త సవాళ్లు, రుగ్మతలను ఎదుర్కోవడంతో పాటు దేశాన్ని విభజించే శక్తులకు వ్యతిరేకంగా ప్రజలంతా ఏకం కావాలి
- గడిచిన దశాబ్దాల్లో కాలం మారింది
- దేశం ముందు కొత్త సవాళ్లు తలెత్తాయి
- కొత్త సామాజిక రుగ్మతలు బయటపడ్డాయి



## ఆఖరి రోజు నామినేషన్ల పర్వం

- టీడీపీ, వైఎస్సార్సీపీ శ్రేణుల మధ్య స్వల్ప ఘర్షణలు
- స్వల్ప ఘర్షణలు మినహా పరిషత్ పోరుకు ఆఖరి రోజు నామినేషన్ల ఘట్టం ప్రశాంతంగా ముగిసింది
- కొన్నిచోట్ల టీడీపీ, వైఎస్సార్సీపీ నేతలు గొడవకు దిగగా పోలీసులు వెంటనే చెదరగొట్టారు.

## కూటమిలో సీట్ల సర్దు'పాట్లు'

- ప్రధాన సవాలుగా రెబల్ అభ్యర్థుల బెడద
- చంద్రబాబుతో ప్రత్యేకంగా సమావేశమైన పవన్‌కల్యాణ్, మాధవ్
- స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల గడువు ముగిసిన వేళ, కూటమి పార్టీల మధ్య సమన్వయమే కీలకంగా మారింది
- సీఎం చంద్రబాబుతో ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ ప్రత్యేకంగా సమావేశమయ్యారు.



అమరావతి

స్థానిక పోరులో సీట్ల లెక్కలు కూటమి నేతలకు అసలు పరీక్షగా మారాయి. ఆశావహుల ఒత్తిళ్లు, రెబల్స్ బెడద, మిత్రపక్షాల డిమాండ్ల మధ్య సీట్ల సర్దుబాటుపై చంద్రబాబు, పవన్ కల్యాణ్, మాధవ్ కసరత్తు చేశారు. ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాల్లో ఎవరికి ఎంత వాటా స్థానిక బలాబలాల ప్రాతిపదికన పంపకాలు ఎలా ఉండబోతున్నాయి అన్నది ఇప్పుడు కూటమి రాజకీయాల్లో ఆసక్తికరంగా మారింది. పవన్‌తో భేటీ తర్వాత చంద్రబాబు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్‌తోనూ ప్రత్యేకంగా సమావేశమవడంతో సీట్ల సర్దుబాటుపై చర్చలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల గడువు - మిగతా3లో



## లైసెన్స్‌కు కొత్త రూల్స్

- డ్రైవింగ్ టెస్ట్ పాస్ మార్కులు 75 శాతానికి పెంపు
- భారతీయులు, విదేశీయులకు జారీ చేసే లేదా రెన్యూవల్ డ్రైవింగ్ లైసెన్సుల కోసం వేర్వేరు రంగుల పథకాలను ప్రవేశపెట్టాలని కేంద్రం భవన
- విదేశీయులను సులభంగా గుర్తించేందుకు వీలుగా ఈ ప్రత్యేక రంగుల విధానాన్ని ప్రతిపాదించింది

## భారత్ లక్ష్యంగా చేసుకున్నది కాదు

- అమెరికా వర్క్ వీసా రూల్స్‌పై రూబియో
- అమెరికా జాతీయ ప్రయోజనాలకు, ముఖ్యంగా కార్మికులకు ప్రాధాన్యం ఇస్తోందని రూబియో స్పష్టం




## పెరుగుతున్న వాయు కాలుష్యం



- హైదరాబాద్, సంగారెడ్డిలో జాతీయ పరిమితి కంటే 33.3 శాతం ఎక్కువ
- తెలంగాణలో హైదరాబాద్‌తో పాటు పలు జిల్లాలో వాయు కాలుష్యం పెరిగిపోతోంది
- వాతావరణంలో కలుస్తున్న దుమ్ము, ధూళి వల్ల పీఎం
- 10 స్థాయి జాతీయ ప్రమాణాల కంటే ఎక్కువగా నమోదవుతున్నాయి.



## భారత ఆర్మీకి స్వదేశీ 'నాగాస్త్ర-2' ఆత్మాహుతి డ్రోన్లు

- 60 నిమిషాల పాటు గాల్లో ఉండేలా డిజైన్
- రక్షణ రంగంలో ఆత్మనిర్భర భారత్ లక్ష్యానికి ఊతమిస్తూ నాగ్‌పుర్‌కు చెందిన సోలార్ డిఫెన్స్ సంస్థ 'నాగాస్త్ర-2' వ్యవస్థను అభివృద్ధి చేసింది.
- సోలార్ డిఫెన్స్ అండ్ ఏరోస్పేస్ సంస్థ తయారీ..

## ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు



- చంద్రబాబుపై జగన్ ఫైర్
- నామినేషన్ కేంద్రాల్లో వైసీపీ అభ్యర్థులపై దాడులు చేశారన్న జగన్
- వైసీపీ నేతలను గృహ నిర్బంధం చేస్తున్నారని మండిపాటు
- సుప్రీంకోర్టు ఆదేశాల తర్వాత కూడా ప్రభుత్వ వైఖరిలో మార్పు రాలేదని విమర్శ

అమరావతి

ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియలో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని వైసీపీ అధినేత జగన్ ఆరోపించారు. రాష్ట్రంలో రావణకాసుర పాలన నడుస్తోందని ఆయన మండిపడ్డారు. నామినేషన్ కేంద్రాల వద్ద వైసీపీ అభ్యర్థులపై దాడులు చేసి, వారి నామినేషన్ పత్రాలను చించివేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ పార్టీ నేతలను పోలీసులు గృహ నిర్బంధం చేయడం, పోలీస్ స్టేషన్లకు పిలిపించడం వంటి చర్యలకు పాల్పడుతున్నారని విమర్శించారు. ఈ అక్రమాలపై తాము ఆధారాలు సేకరించి రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ), గవర్నర్‌తో పాటు సుప్రీంకోర్టును కూడా - మిగతా3లో



## దేశం ముందు వాస్తవాలు పెట్టండి

- మోదీకి ఖర్గే మూడు ప్రశ్నలు- చైనా పాలసీపై తీవ్ర విమర్శలు
- భారత విదేశాంగ విధానంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ లక్ష్యంగా తీవ్ర స్థాయిలో విమర్శలు
- కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే.
- చైనాకు ఇప్పటికే చాలా క్లీన్ చిట్‌లు ఇచ్చేశారని ఆరోపించారు.
- అరుణాచల్‌లో చైనా సైన్యంతో ఘర్షణలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి

## ఏపీలో ముగిసిన 'పరిషత్' ఎన్నికల నామినేషన్ల ఘట్టం




- 25న తుది జాబితా ప్రకటన
- రాష్ట్రంలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు నామినేషన్ల దాఖలు ప్రక్రియ ముగిసింది.
- నామినేషన్ల ఘట్టం చివరిరోజున పోలీసులు కేంద్రాల భారీ బందోబస్తు ఏర్పాటు
- నామినేషన్ల చివరి రోజు బాపట్ల జిల్లా చీరాల, పర్చూరు నియోజకవర్గాల్లో సందడి వాతావరణం నెలకొంది

# ఆఖరి రోజు నామినేషన్ల పర్వం

స్వల్ప ఘర్షణలు మినహా పరిషత్ పోరుకు ఆఖరి రోజు నామినేషన్ల ఘట్టం ప్రశాంతంగా ముగిసింది. కొన్నిచోట్ల టీడీపీ, వైఎస్సార్సీపీ నేతలు గొడవకు దిగగా పోలీసులు వెంటనే చెదరగొట్టారు. అలాగే సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో నామినేషన్ల గడువు పొడిగించిన చోట, పోలీసుల భద్రత మధ్య వైఎస్సార్సీపీ అభ్యర్థులు నామపత్రాలు సమర్పించారు. మరికొన్నిచోట్ల పోలీసులు కొందరు వైఎస్సార్సీపీ నేతలను ముందస్తు గృహనిర్బంధం చేశారు.

తిరుపతి జిల్లా చిన్నగొట్టిగల్లు మండలం కురవపల్లిలో దుండగులు రెచ్చిపోయారు. సింగిల్ విండో చైర్మన్, టీడీపీ నేత ముట్టం ప్రభాకర్ కారుకు నిప్పుబెట్టారు. సీసీ కెమెరాలను పక్కకు తిప్పి కారును తగులబెట్టినట్లు తెలుస్తోంది. భయభ్రాంతులకు గురిచేసేందుకే ఈ దారుణానికి ఒడిగట్టారని ప్రభాకర్ ఆరోపించారు. చంద్రగిరి మండలంలో భారీ బందోబస్తు మధ్య నామినేషన్ల ప్రక్రియ కొనసాగింది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

పుంగనూరులో రెండు రోజుల పాటు జరిగిన ఘర్షణలు, దాడుల నేపథ్యంలో అప్రమత్తమైన పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎలాంటి ఘర్షణలు లేకుండా అభ్యర్థులు నామినేషన్లు వేశారు. పుంగనూరు ఎంపీటీసి నామినేషన్ల సందర్భంగా చెలరేగిన ఘర్షణలపై పోలీసులు కేసులు నమోదు చేశారు. టీడీపీ నేత నారాయణస్వామి ఫిర్యాదు మేరకు చిత్తూరు మాజీ ఎంపీ రెడ్డప్పతో పాటు 177 మందిపై పుంగనూరు పీఎస్‌లో కేసు నమోదు చేశారు. దాడులకు పాల్పడిన 15 మందిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. శ్రీకాళహస్తిలోనూ ప్రత్యేక భద్రత మధ్య వైఎస్సార్సీపీ అభ్యర్థులతో నామినేషన్లు వేయించారు. ఎస్పీ, కలెక్టర్ పరిస్థితిని పరిశీలించారు.



### వైఎస్సార్సీపీ నేతలను వాహనాల్లో

పల్నాడు జిల్లా నరసరావుపేటలో వైఎస్సార్సీపీ నేతలను వాహనాల్లో తీసుకొచ్చి పోలీసులు నామినేషన్లు వేయిస్తూ టీడీపీ నేతలను మాత్రం నామినేషన్లు వేయకుండానే బయటికి నెట్టేశారంటూ ఆర్డీవో కార్యాలయం వద్ద ఆ పార్టీ అభ్యర్థులు ఆందోళనకు దిగారు. వైఎస్సార్సీపీ నేతలను ప్రత్యేకంగా చూస్తూ తమను బయటికి పంపించడమేంటని ప్రశ్నించారు. దీంతో అడిషనల్ ఎస్పీ హనుమంతరావు టీడీపీ నేతలకు నచ్చజెప్పి పంపించారు. అలాగే వైఎస్సార్సీపీ మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆమరణ నిరాహారదీక్ష చేపట్టారు.

బుధవారం నామినేషన్ల సందర్భంగా కార్యకర్తలతో కలిసి గోపిరెడ్డి భారీ ర్యాలీగా వెళ్లారు. ర్యాలీకి అనుమతి లేదని అడ్డుకున్న పోలీసులపై దాడికి దిగడంతో ఎస్సైకి గాయాలయ్యాయి. ఈ క్రమంలో గురువారం పోలీసులే వైఎస్సార్సీపీ అభ్యర్థులను తీసుకెళ్లి నామినేషన్లు వేయించారు. అయితే అవి ఫేక్ అని తన ఆధ్వర్యంలో వేయించాలంటూ దీక్షకు కూర్చున్నారు. మాజీ మంత్రి విడదల రజినిని చిలకలూరిపేటలో పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. ఇంటి నుంచి రజిని బయటకు రాకుండా మహిళా పోలీసులు అడ్డుకున్నారు. వైఎస్సార్సీపీ అభ్యర్థులతో మాట్లాడాలంటూ మాజీ మంత్రి ఇంటి నుంచి బయటకు వచ్చే ప్రయత్నం చేయగా స్థానిక మహిళా ఎస్సై అడ్డుకున్నారు. ఈ క్రమంలో కిందపడిన రజిని పోలీసులతో వాగ్వాదానికి దిగారు.

### నామపత్రాలు చించేసిన టీడీపీ నేతలు

నెల్లూరు జిల్లా మర్రిపాడు ఎంపీటీసి స్థానానికి వైఎస్సార్సీపీ అభ్యర్థిగా నామినేషన్ వేసేందుకు వచ్చిన షేక్ ఖాస్సను టీడీపీ నేతలు అడ్డుకున్నారు. నామపత్రాలు అందజేస్తున్న సమయంలో పత్రాలను చించేశారు. ఇరువర్గాల మధ్య ఘర్షణ తలెత్తగా పోలీసులు ఇరువర్గాలను చెదరగొట్టారు. అనంతపురం జిల్లా పెద్దవడుగూరులో ఎంపీటీసి నామినేషన్ల వేళ టీడీపీ, వైఎస్సార్సీపీ కార్యకర్తల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. నామినేషన్ దాఖలు చేసేందుకు ఎంపీడీవో కార్యాలయానికి వచ్చిన వైసీపీ అభ్యర్థులను టీడీపీ నాయకులు అడ్డుకోవడంతో ఉద్రిక్తత నెలకొంది. పోలీసు భద్రత మధ్య మరోసారి నామినేషన్ వేసేందుకు వైఎస్సార్సీపీ వర్గీయులు రాగా ఇరు వర్గాల మధ్య రాళ్ల దాడి జరిగింది. పోలీసులు లాఠీఛార్జి చేసి అదుపు చేశారు. సత్యసాయి జిల్లా కదిరి నియోజకవర్గంలోని నల్లచెరువు నుంచి కూటమి జడ్పీటీసీ అభ్యర్థిగా టీడీపీ యువనేత పరిటాల శ్రీరామ్ నామినేషన్ వేశారు. మార్కాపురం జిల్లా యర్రగొండపాలెంలో తమ అభ్య ర్థులను నామినేషన్ వేసేందుకు వెళ్లనీయట్లేదంటూ వైఎస్సా ర్సీపీ శ్రేణులు రహదారిపై ఆందోళన చేపట్టాయి. గుంపులుగా కాకుండా ఒక్కొక్కరుగా వస్తే నామినేషన్లు వేయిస్తామని పోలీసులు చెప్పారు. ఆ తర్వాత లైన్‌లో నిలబడ్డారు. అయితే క్యూ ఎంతకూ కదలేట్లేదంటూ వైఎస్సార్సీపీ అభ్యర్థులు నామినేషన్లు వేయకుండానే వెళ్లిపోయారు.

### ఎంపీ అవినాష్ రెడ్డి నివాసానికి నోటీసులు

కడప కార్పొరేషన్, రాజంపేట మున్సిపాలిటీలో ప్రత్యేక నామినేషన్ల కేంద్రాన్ని ఏర్పాటు చేసి బందోబస్తు మధ్య అభ్యర్థుల్ని తీసుకెళ్లి పోలీసులు నామినేషన్లు వేయించారు. సుప్రీంకోర్టు ఆదేశాలతో మైదుకూరు మున్సిపాలిటీకి నామినేషన్ల దాఖలుకు సమయం ఇవ్వడంతో వైఎస్సార్సీపీ వాళ్లు నామినేషన్లు దాఖలు చేశారు. రక్షణ మధ్య ప్రత్యేక వాహనాల్లో తీసుకొచ్చి పోలీసులు నామినేషన్లు వేయించారు. ప్రొద్దుటూరులో బందోబస్తు మధ్య ఆటోల్లో వచ్చి వైఎస్సార్సీపీ అభ్యర్థులు నామినేషన్ వేశారు. పులివెందులలో ఎంపీ అవినాష్ రెడ్డి నివాసానికి నోటీసులు అంటించిన పోలీసులు ర్యాలీలు, సమావేశాలు నిర్వహించవద్దని స్పష్టం చేశారు. జమ్మలమడుగు నియోజకవర్గం వద్దిరాల ఎంపీటీసి అభ్యర్థిగా నామినేషన్ వేయడానికి అభ్యర్థితోపాటు వెళ్లిన వారి కారుపై గుర్తుతెలియని వాళ్లు కర్రలతో దాడి చేశారు. దాడిలో కారు ధ్వంసమైంది.

కడప జిల్లా పరిషత్ కార్యాలయం వద్ద నామినేషన్ల కార్యక్రమాన్ని కవర్ చేస్తున్న ఈనాడు-ఈటీవీ ప్రతినిధి సుందర్ రావుపై దుండగుల దాడి చేశారు. నామినేషన్లు దాఖలు చేసేందుకు వచ్చిన ఓ అభ్యర్థి నుంచి కొంతమంది దుండగులు దాడి చేసి పత్రాలు లాక్కున్నారు. దృశ్యాలను కవర్ చేస్తున్న సుందర్ రావును చొక్కా పట్టుకుని లాక్కెళ్లి దాడి చేశారు. సెల్ ఫోన్ లాక్కుని ఫోటోలు, వీడియోలు తొలగించారు. విషయం తెలుసుకున్న విలేకర్లు జెడ్పీ కార్యాలయం వద్ద ఆందోళనకు దిగారు. బాధ్యులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. సుందర్ రావుపై దాడిని ఖండించిన టీడీపీ నాయకులు శ్రీనివాసరెడ్డి, కృష్ణచైతన్య రెడ్డి ఈటీవీ ప్రతినిధికి క్షమాపణ చెప్పారు.

ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నంలో వైఎస్సార్సీపీ నేత జోగి రమేష్‌ను పోలీసులు గృహనిర్బంధం చేశారు. మిగతా జిల్లాల్లోనూ పెద్దఎత్తున అభ్యర్థులు నామపత్రాలు సమర్పించారు. చివరి రోజు కావడంతో పెద్దఎత్తున కార్యాలయాలకు వచ్చి నామినేషన్లు దాఖలు చేశారు. పోలీసులు సైతం పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ఆఖరి రోజు నామినేషన్ల పర్వం

స్వల్ప ఘర్షణలు మినహా పరిషత్ పోరుకు ఆఖరి రోజు నామినేషన్ల ఘట్టం ప్రశాంతంగా ముగిసింది. కొన్నిచోట్ల టీడీపీ, వైఎస్సార్సీపీ నేతలు గొడవకు దిగగా పోలీసులు వెంటనే చెదరగొట్టారు. అలాగే సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో నామినేషన్ల గడువు పొడిగించిన చోట, పోలీసుల భద్రత మధ్య వైఎస్సార్సీపీ అభ్యర్థులు నామపత్రాలు సమర్పించారు. మరికొన్నిచోట్ల పోలీసులు కొందరు వైఎస్సార్సీపీ నేతలను ముందస్తు గృహనిర్బంధం చేశారు. తిరుపతి జిల్లా చిన్నగొట్టిగల్లు మండలం కురవపల్లిలో దుండగులు రెచ్చిపోయారు. సింగిల్ విండో చైర్మన్, టీడీపీ నేత ముట్టం ప్రభాకర్ కారుకు నిప్పుబెట్టారు. సీసీ కెమెరాలను పక్కకు తిప్పి కారును తగులబెట్టినట్లు తెలుస్తోంది. భయభ్రాంతులకు గురిచేసేందుకే ఈ దారుణానికి ఒడిగట్టారని ప్రభాకర్ ఆరోపించారు. చంద్రగిరి మండలంలో భారీ బందోబస్తు మధ్య నామినేషన్ల ప్రక్రియ కొనసాగింది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

పుంగనూరులో రెండు రోజుల పాటు జరిగిన ఘర్షణలు, దాడుల నేపథ్యంలో అప్రమత్తమైన పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎలాంటి ఘర్షణలు లేకుండా అభ్యర్థులు నామినేషన్లు వేశారు. పుంగనూరు ఎంపీటీసి నామినేషన్ల సందర్భంగా చెలరేగిన ఘర్షణలపై పోలీసులు కేసులు నమోదు చేశారు. టీడీపీ నేత నారాయణస్వామి ఫిర్యాదు మేరకు చిత్తూరు మాజీ ఎంపీ రెడ్డప్పతో పాటు 177 మందిపై పుంగనూరు పీఎస్‌లో కేసు నమోదు చేశారు. దాడులకు పాల్పడిన 15 మందిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. శ్రీకాళహస్తిలోనూ ప్రత్యేక భద్రత మధ్య వైఎస్సార్సీపీ అభ్యర్థులతో నామినేషన్లు వేయించారు. ఎస్పీ, కలెక్టర్ పరిస్థితిని పరిశీలించారు.

వైఎస్సార్సీపీ నేతలను వాహనాల్లో : పల్నాడు జిల్లా నరసరావుపేటలో వైఎస్సార్సీపీ నేతలను వాహనాల్లో తీసుకొచ్చి పోలీసులు నామినేషన్లు వేయిస్తూ టీడీపీ నేతలను మాత్రం నామినేషన్లు వేయకుండానే బయటికి నెట్టేశారంటూ ఆర్డీవో కార్యాలయం వద్ద ఆ పార్టీ అభ్యర్థులు ఆందోళనకు దిగారు. వైఎస్సార్సీపీ నేతలను ప్రత్యేకంగా చూస్తూ తమను బయటికి పంపించడమేంటని ప్రశ్నించారు. దీంతో అడిషనల్ ఎస్పీ హనుమంతరావు టీడీపీ నేతలకు నచ్చజెప్పి పంపించారు. అలాగే వైఎస్సార్సీపీ మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆమరణ నిరాహారదీక్ష చేపట్టారు.

బుధవారం నామినేషన్ల సందర్భంగా కార్యకర్తలతో కలిసి గోపిరెడ్డి భారీ ర్యాలీగా వెళ్లారు. ర్యాలీకి అనుమతి లేదని అడ్డుకున్న పోలీసులపై దాడికి దిగడంతో ఎస్సైకి గాయాలయ్యాయి. ఈ క్రమంలో గురువారం పోలీసులే వైఎస్సార్సీపీ అభ్యర్థులను తీసుకెళ్లి నామినేషన్లు వేయించారు. అయితే అవి ఫేక్ అని తన ఆధ్వర్యంలో వేయించాలంటూ దీక్షకు కూర్చున్నారు. మాజీ మంత్రి విడదల రజినిని చిలకలూరిపేటలో పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. ఇంటి నుంచి రజిని బయటకు రాకుండా మహిళా పోలీసులు అడ్డుకున్నారు. వైఎస్సార్సీపీ అభ్యర్థులతో మాట్లాడాలంటూ మాజీ మంత్రి ఇంటి నుంచి బయటకు వచ్చే ప్రయత్నం చేయగా స్థానిక మహిళా ఎస్సై అడ్డుకున్నారు. ఈ క్రమంలో కిందపడిన రజిని పోలీసులతో వాగ్వాదానికి దిగారు.

### నామపత్రాలు చించేసిన టీడీపీ నేతలు

నెల్లూరు జిల్లా మర్రిపాడు ఎంపీటీసి స్థానానికి వైఎస్సార్సీపీ అభ్యర్థిగా నామినేషన్ వేసేందుకు వచ్చిన షేక్ ఖాస్సను టీడీపీ నేతలు అడ్డుకున్నారు. నామపత్రాలు అందజేస్తున్న సమయంలో పత్రాలను చించేశారు. ఇరువర్గాల మధ్య ఘర్షణ తలెత్తగా పోలీసులు ఇరువర్గాలను చెదరగొట్టారు. అనంతపురం జిల్లా పెద్దవడుగూరులో ఎంపీటీసి నామినేషన్ల వేళ టీడీపీ, వైఎస్సార్సీపీ కార్యకర్తల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. నామినేషన్ దాఖలు చేసేందుకు ఎంపీడీవో కార్యాలయానికి వచ్చిన వైసీపీ అభ్యర్థులను టీడీపీ నాయకులు అడ్డుకోవడంతో ఉద్రిక్తత నెలకొంది. పోలీసు భద్రత మధ్య మరోసారి నామినేషన్ వేసేందుకు వైఎస్సార్సీపీ వర్గీయులు రాగా ఇరు వర్గాల మధ్య రాళ్ల దాడి జరిగింది. పోలీసులు లాఠీఛార్జి చేసి అదుపు చేశారు. సత్యసాయి జిల్లా కదిరి నియోజకవర్గంలోని నల్లచెరువు నుంచి కూటమి జడ్పీటీసీ అభ్యర్థిగా టీడీపీ యువనేత పరిటాల శ్రీరామ్ నామినేషన్ వేశారు. మార్కాపురం జిల్లా యర్రగొండపాలెంలో తమ అభ్యర్థులను నామినేషన్ వేసేందుకు వెళ్లనీయట్లేదంటూ వైఎస్సార్సీపీ శ్రేణులు రహదారిపై ఆందోళన చేపట్టాయి. గుంపులుగా కాకుండా ఒక్కొక్కరుగా వస్తే నామినేషన్లు వేయిస్తామని పోలీసులు చెప్పారు. ఆ తర్వాత లైన్‌లో నిలబడ్డారు. అయితే క్యూ ఎంతకూ కదలేట్లేదంటూ వైఎస్సార్సీపీ అభ్యర్థులు నామినేషన్లు వేయకుండానే వెళ్లిపోయారు.

### ఎంపీ అవినాష్ రెడ్డి నివాసానికి నోటీసులు

కడప కార్పొరేషన్, రాజంపేట మున్సిపాలిటీలో ప్రత్యేక నామినేషన్ల కేంద్రాన్ని ఏర్పాటు చేసి బందోబస్తు మధ్య అభ్యర్థుల్ని తీసుకెళ్లి పోలీసులు నామినేషన్లు వేయించారు. సుప్రీంకోర్టు ఆదేశాలతో మైదుకూరు మున్సిపాలిటీకి నామినేషన్ల దాఖలుకు సమయం ఇవ్వడంతో వైఎస్సార్సీపీ వాళ్లు నామినేషన్లు దాఖలు చేశారు. రక్షణ మధ్య ప్రత్యేక వాహనాల్లో తీసుకొచ్చి పోలీసులు నామినేషన్లు వేయించారు. ప్రొద్దుటూరులో బందోబస్తు మధ్య ఆటోల్లో వచ్చి వైఎస్సార్సీపీ అభ్యర్థులు నామినేషన్ వేశారు. పులివెందులలో ఎంపీ అవినాష్ రెడ్డి నివాసానికి నోటీసులు అంటించిన పోలీసులు ర్యాలీలు, సమావేశాలు నిర్వహించవద్దని స్పష్టం చేశారు. జమ్మలమడుగు నియోజకవర్గం వద్దిరాల ఎంపీటీసి అభ్యర్థిగా నామినేషన్ వేయడానికి అభ్యర్థితోపాటు వెళ్లిన వారి కారుపై గుర్తుతెలియని వాళ్లు కర్రలతో దాడి చేశారు. దాడిలో కారు ధ్వంసమైంది.

కడప జిల్లా పరిషత్ కార్యాలయం వద్ద నామినేషన్ల కార్యక్రమాన్ని కవర్ చేస్తున్న ఈనాడు-ఈటీవీ ప్రతినిధి సుందర్ రావుపై దుండగుల దాడి చేశారు. నామినేషన్లు దాఖలు చేసేందుకు వచ్చిన ఓ అభ్యర్థి నుంచి కొంతమంది దుండగులు దాడి చేసి పత్రాలు లాక్కున్నారు. దృశ్యాలను కవర్ చేస్తున్న సుందర్ రావును చొక్కా పట్టుకుని లాక్కెళ్లి దాడి చేశారు. సెల్ ఫోన్ లాక్కుని ఫోటోలు, వీడియోలు తొలగించారు. విషయం తెలుసుకున్న విలేకర్లు జెడ్పీ కార్యాలయం వద్ద ఆందోళనకు దిగారు. బాధ్యులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. సుందర్ రావుపై దాడిని ఖండించిన టీడీపీ నాయకులు శ్రీనివాసరెడ్డి, కృష్ణచైతన్య రెడ్డి ఈటీవీ ప్రతినిధికి క్షమాపణ చెప్పారు. ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నంలో వైఎస్సార్సీపీ నేత జోగి రమేష్‌ను పోలీసులు గృహనిర్బంధం చేశారు. మిగతా జిల్లాల్లోనూ పెద్దఎత్తున అభ్యర్థులు నామపత్రాలు సమర్పించారు. చివరి రోజు కావడంతో పెద్దఎత్తున కార్యాలయాలకు వచ్చి నామినేషన్లు దాఖలు చేశారు. పోలీసులు సైతం పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

# ఏపీలో ముగిసిన 'పరిషత్' ఎన్నికల నామినేషన్ల ఘట్టం

రాష్ట్రంలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు నామినేషన్ల దాఖలు ప్రక్రియ ముగిసింది. 659 జడ్పీటీసీ స్థానాలు, 9,829 ఎంపీటీసీ స్థానాల్లో నామినేషన్ల దాఖలుకు ఇవాళ సాయంత్రం 5 గంటలకు గడువు ముగిసింది. దీంతో ఈనెల 25న ఎంపీటీసీ, జడ్పీటీసీ నామినేషన్ల పరిశీలన, తుది జాబితా ప్రకటన ఉంటుంది.

రాష్ట్రంలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు నామినేషన్ల దాఖలు ప్రక్రియ ముగిసింది. నేడు చివరిరోజు ప్రధాన పార్టీల అభ్యర్థులు కోలాహలంగా నామినేషన్లు దాఖలు చేశారు. నామినేషన్ల ఘట్టం చివరిరోజున పోలీసులు కేంద్రాల భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. నామినేషన్ల చివరి రోజు బాపట్ల జిల్లా చీరాల, పర్చూరు నియోజకవర్గాల్లో సందడి వాతావరణం నెలకొంది. చీరాలలో టీడీపీ, వైఎస్సార్సీపీ అభ్యర్థులు ర్యాలీగా వచ్చి ఎంపీటీసీ స్థానాలకు నామినేషన్లు వేశారు. నెల్లూరు జిల్లా పరిషత్ చైర్మన్ అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. ఆయనకు మద్దతుగా కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంత్‌రెడ్డి నామినేషన్ కేంద్రం వద్దకు వచారు.

కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు డివిజన్ పరిధిలో 7 మండలాల్లో ఎంపీటీసీ నామినేషన్లు పర్వం ప్రశాంతంగా సాగింది. కౌతాళంలో నామినేషన్ల దాఖలు కేంద్రాల వద్ద భారీ భద్రతను ఏర్పాటు చేశారు. శ్రీ సత్యసాయి జిల్లా కదిరి నియోజకవర్గంలోని నల్లచెరువు మండలం నుంచి కూటమి జడ్పీటీసీ అభ్యర్థిగా పరిటాల శ్రీరామ్ నామినేషన్ దాఖలు చేశారు. కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్, మడకశిర ఎమ్మెల్యే, జిల్లా టీడీపీ అధ్యక్షుడు ఎమ్మెస్ రాజు శ్రీరామ్?తో కలిసి నామినేషన్?కు వెళ్లారు.

పోలీస్ రక్షణ మధ్య ప్రత్యేక వాహనాల్లో : సుప్రీంకోర్టు ఆదేశాలతో పురపాలక సంఘ ఎన్నికల నామినేషన్ దాఖలు సమయం పొడిగించడంతో కడప జిల్లా మైదుకూరులో వైఎస్సార్సీపీ అభ్యర్థులు నామినేషన్ వేశారు. పోలీస్ రక్షణ మధ్య ప్రత్యేక వాహనాల్లో నామినేషన్ కేంద్రం వద్దకు వచ్చి నామపత్రాలు సమర్పించారు. కడప జిల్లా వేంపల్లిలో నామినేషన్ వేసేందుకు ర్యాలీగా వెళ్తున్న వైఎస్సార్సీపీ శ్రేణులను విడాలమిట్ట కాలేజీ రోడ్డు వద్ద పోలీసులు అడ్డుకున్నారు. వైఎస్సార్సీపీ శ్రేణులు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. మార్కాపురం జిల్లా యర్రగొండపాలెంలో నామినేషన్ వేసేందుకు వెళ్లనీయడం లేదంటూ పెద్ద సంఖ్యలో వైఎస్సార్సీపీ శ్రేణులు ఆందోళన చేపట్టారు. రహదారిపై బైటాయించారు. నామినేషన్ కేంద్రం వద్ద గుంపులు గుంపులుగా వెళ్లడం నిషేధమని అభ్యర్థి తనతో పాటు మరో ఇద్దరినీ అనుమతిస్తామని పోలీసులు సర్దిచెప్పారు. నామపత్రాలు సమర్పించే అభ్యర్థులను క్యూ లైన్ ద్వారా ఒక్కొక్కరిని లోపలికి పంపించారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలోని ముంచంగిపుట్టు మండలంలో నామినేషన్లు కోలాహలంగా సాగింది. అనకాపల్లి జిల్లా రోలుగుంట, రావికమతం, మాకవరపాలెం, గొలుగొండ ప్రాంతాల్లో ప్రధాన పార్టీల అభ్యర్థులు భారీగా నామినేషన్లు దాఖలు చేశారు.

### రాష్ట్ర ఎన్నికల సంఘం కీలక ఆదేశాలు

అంతకుముందు రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేసింది. నామినేషన్లు వేసేందుకు ఎవరైనా అడ్డంకులు సృష్టిస్తున్నారని ఫిర్యాదులు వస్తే వెంటనే వారిని కాంటాక్ట్ చేసి నామినేషన్ వేసేందుకు అవసరమైన రక్షణ కల్పించాలని రిటర్నింగ్ అధికారులను, జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించింది. ఈ మేరకు జిల్లా ఎస్పీలు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది. ఎస్పీలు, ఆర్వోలు గడువులోగా నామినేషన్లు వేయించేలా చూడాలని ఆదేశించింది. ఆయా జిల్లాల ఎస్పీలు, పోలీసులు వెంటనే చర్యలు చేపట్టాలని ఆదేశించింది. ఈమేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రత్యేకంగా ఉత్తర్వులు జారీ చేసింది.

## ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు

-మొదటిపేజీ తరువాయి



ఆశ్రయించామని తెలిపారు.

తమ పిటిషన్‌పై స్పందించిన సుప్రీంకోర్టు, అభ్యర్థుల తుది జాబితా ప్రకటనను అక్టోబర్ 25 వరకు వాయిదా వేయాలని, నామినేషన్ల దాఖలుకు స్వేచ్ఛ కల్పించాలని, అభ్యర్థులకు రక్షణ, సీసీటీవీ రికార్డింగ్ ఏర్పాటు చేయాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిందని జగన్ గుర్తుచేశారు. అయినప్పటికీ ప్రభుత్వ యంత్రాంగం వైఖరిలో ఎలాంటి మార్పు రాలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని 19 మున్సిపాలిటీలలో తమ అభ్యర్థులు నామినేషన్లు వేయకుండా అడ్డుకున్నారని, కానీ ఎస్ఈసీ కేవలం పరిమిత సంఖ్యలో కొన్ని చోట్ల మాత్రమే రీ-నామినేషన్లకు అవకాశం ఇచ్చిందని జగన్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఏకపక్ష విజయాల కోసం చంద్రబాబు నిబంధనలు మార్చుతున్నారని, ఇది మహాభారతంలోని మాయాజూదాన్ని తలపిస్తోందని ఆయన విమర్శించారు.

# కూటమిలో సీట్ల సర్దు'పాట్లు'

-మొదటిపేజీ తరువాయి

ముగిసిన వేళ, కూటమి పార్టీల మధ్య సమన్వయమే కీలకంగా మారింది. సీఎం నివాసంలో ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, ముఖ్యమంత్రి చంద్రబాబుతో ప్రత్యేకంగా సమావేశమై దాదాపు 40 నిమిషాల పాటు చర్చించుకున్నారు. ఎన్నికల తాజా పరిణామాలు, గ్రామీణ స్థానిక సంస్థల్లో సీట్ల పంపకాలపై ఇరువురు నేతలు చర్చించినట్లు సమాచారం. ఇప్పటికే మూడు పార్టీలకు చెందిన ఆశావహులు తమకు అవకాశం ఉన్న స్థానాల్లో నామినేషన్లు దాఖలు చేయడంతో అభ్యర్థుల ఎంపిక, సీట్ల సర్దుబాటు వ్యవహారం అధినేతలకు సవాలుగా మారింది.

ఇప్పటికే మున్సిపల్ ఎన్నికల్లో కూటమి సీట్ల పంపకాల ఫార్ములా అమలైంది. మొత్తం 123 స్థానాల్లో జనసేనకు 24, బీజేపీకి 9 స్థానాలు కేటాయించారు. ఈ లెక్కన జనసేనకు దాదాపు 20 శాతం, బీజేపీకి 7 శాతం మేర వాటా దక్కింది. మరి ఇదే ఫార్ములాను ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లోనూ కొనసాగిస్తారా? లేక గ్రామీణ ప్రాంతాల్లో పార్టీల బలం, స్థానిక రాజకీయ సమీకరణాలకు అనుగుణంగా సీట్ల కేటాయింపుల్లో మార్పులు చేస్తారా? అన్నది చర్చనీయాంశంగా మారింది.

### రాజకీయ వర్గాల్లో ప్రచారం



గ్రామీణ స్థానిక ఎన్నికల్లో 30 శాతం సీట్లు కేటాయించాలని పవన్ కల్యాణ్ కోరినట్లు రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. స్థానికంగా పార్టీల బలాబలాలను బట్టి సర్దుబాటు చేసుకుందామని చంద్రబాబు బదులిచ్చినట్లు సమాచారం. పవన్‌తో సమావేశం అనంతరం చంద్రబాబు, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్‌తోనూ విడిగా భేటీ అయ్యారు. ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాల్లో బీజేపీ అభ్యర్థులకు కేటాయించాల్సిన సీట్లపై ఇరువురూ చర్చించినట్లు తెలుస్తోంది. దీంతో మూడు పార్టీల మధ్య సీట్ల పంపకాలపై ఏకాభిప్రాయం సాధించేందుకు అగ్రనాయకత్వం కసరత్తు చేస్తున్నట్లు స్పష్టమవుతోంది.

సీట్ల సర్దుబాటులో అసంతృప్తులు, రెబల్ అభ్యర్థుల బెడదే ఇప్పుడు ప్రధాన సవాలుగా కనిపిస్తోంది. నామినేషన్ల దాఖలు చేసిన ఆశావహుల్లో ఎవరికి అవకాశం కల్పించాలి? సీటు దక్కని నేతలను ఎలా బుజ్జగించాలి? అన్నది పార్టీల ముందున్న ప్రశ్న. నామినేషన్ల ఉపసంహరణ గడువులోగా అసంతృప్తులను సముదాయించి, రెబల్స్ పోటీని తగ్గించగలిగితేనే క్షేత్రస్థాయిలో కూటమి ఐక్యతను నిలబెట్టుకునే అవకాశం ఉంటుంది. పార్టీ శ్రేణుల ఆకాంక్షలు, స్థానిక రాజకీయ సమీకరణాలు, మిత్రపక్షాల ప్రయోజనాల మధ్య సమతుల్యత సాధించడంపైనే సీట్ల పంపకాల ఫలితం ఆధారపడి ఉంది. అధినేతల చర్చలు సర్దుబాటుకు మార్గం సుగమం చేస్తాయా? ఇంకా కొన్ని స్థానాలపై సంప్రదింపులు కొనసాగుతాయా? అన్నది రాజకీయ వర్గాల్లో ఉత్కంఠగా మారింది.

# పులివెందుల మున్సిపాలిటీ అభివృద్ధి వైసీపీతోనే సాధ్యం

-వైఎస్సార్‌సీపీ ఎన్నికల సమరశంఖం - హోరెత్తిన ప్రచారం
-ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించండి
-ఇంటింటా ప్రచారంలో వైఎస్ మనోహర్ రెడ్డి

పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 23

పులివెందుల మున్సిపాలిటీలోని 25వ, 26 వ వార్డులో వైయస్ మనోహర్ రెడ్డి, వైయస్ ప్రమీలమ్మ వై.ఎస్ కిరణ్ కుమార్ రెడ్డి ప్రచారం లో పాల్గొని చైర్మన్ అభ్యర్థి వై.ఎస్ ప్రమీలమ్మ మరియు వార్డ్ కౌన్సిలర్ బొలికొండ వరలక్ష్మి కి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఇంటింటా ప్రచారాన్ని నిర్వహిస్తూ అభ్యర్థించారు. శుక్రవారం, వారు వార్డుల్లోని ఇంటింటికీ తిరుగుతూ స్థానిక ప్రజలను,వృద్ధులను ఆప్యాయంగా పలకరించారు. దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి కుటుంబంపై పులివెందుల ప్రజలు చూపిస్తున్న ప్రేమాభిమానాలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ ప్రాంత సమగ్ర అభివృద్ధి, సంక్షేమ వథకాల నిరంతర అమలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, పులివెందుల





పురోగతి ఆగకుండా ముందుకు సాగాలంటే ఫ్యాన్ గుర్తు అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని స్పష్టం చేశారు. ప్రచారంలో పాల్గొన్న వైఎస్ మనోహర్ రెడ్డి,కిరణ్ కుమార్ రెడ్డి,శిల్పారెడ్డిలకు స్థానిక మహిళలు మంగళహారతులు పట్టి ఘన స్వాగతం పలికారు.వార్డు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని,ప్రజలంతా వైఎస్సార్‌సీపీ వెంటే ఉన్నారని వారు ధీమా వ్యక్తం చేశారు.రాబోయే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై తమ అమూల్యమైన ఓటు వేసి అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు,కార్యకర్తలు, మహిళలు,వైఎస్సార్‌సీపీ అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆదరించండి- నమ్మకాన్ని వమ్ముచేయము

-ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా టిడిపికి మద్దతు ఇవ్వండి
-అభివృద్ధి చేయాలంటే స్థానిక సంస్థల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేయండి

పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 23

పులివెందుల మున్సిపాలిటీ ప్రజల ఆశల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రతి వార్డు అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమవుతుందని, తమ విలువైన ఓటును సైకిల్ గుర్తుకు వేసి అత్యధిక మెజారిటీతో టిడిపి బలపరిచిన చైర్‌పర్సన్ గీతా కుమారి కౌన్సిలర్లల అభ్యర్థులను, గెలిపించాలని టిడిపి సీనియర్ నాయకుడు తుగుట్ల మధుసూదన్ రెడ్డి, టిడిపి నాయకులతో కలిసి పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని శ్రీరామ హాల్ దగ్గర బాకరాపురం తదితర ప్రాంతాల్లో

-ఇంటింటా ప్రచారంలో అభ్యర్థించారు. శుక్రవారం,

మున్సివల్ ఎన్నికల ప్రచారంలో ప్రతి ఇంటి వద్దకు వెళ్లి ఆప్యాయంగా పలకరిస్తూ నేరుగా వార్డు ప్రజలతో ముఖాముఖిగా మాట్లాడుతూ పులివెందుల పట్టణ పరిధిలోని ప్రతి వార్డును అభివృద్ధి చేయాలంటే స్థానిక సంస్థల్లో టీడీపీ గెలుపుకు సహకరించాలని, గత ప్రభుత్వ హయాంలో అభివృద్ధి పేరుతో డబ్బులు ఖర్చు చేశారు తప్ప అభివృద్ధి శూన్యమని, టిడిపికి





ఒకసారి అవకాశం కల్పిస్తే పులివెందుల మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని, ప్రజలకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటూ, ప్రజా సమస్యలకు కృషి చేస్తామని, ఆదరించి ఓటు వేసి గెలిపించండి, మీ నమ్మకాన్ని వమ్ముచేయనని, హామీ కల్పిస్తూ విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో గుట్ల సాయి సంధ్యారెడ్డి, ముల్లా అజ్మతుల్లా, ఆంజనేయులు, ఆటో నూరి , శివ, ఫయాజ్, అక్రమ్, షామ్ ,చిన్న , మల్లీ, సిద్దయ్య ఇతర టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చిత్తూరు నగర కార్పొరేషన్ పరిధిలో జోరుగా మేయర్ అభ్యర్థి కటారి హేమలత ఎన్నికల ప్రచార కొంగారెడ్డిపల్లెలో బ్రహ్మరథం పట్టిన ప్రజలు

-ప్రజా సంక్షేమం, నగర ప్రగతి కోసం పాటుపడే కూటమి అభ్యర్థులను ఆదరించండి
-చిత్తూరు నగర కార్పొరేషన్ ప్రజలను అభ్యర్థించిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల తిరుపతి ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు

చిత్తూరు కార్పొరేషన్ కదిలించే వార్త 23 అక్టోబర్

చిత్తూరు నగర కార్పొరేషన్ పరిధిలో కూటమి మేయర్ అభ్యర్థి కటారి హేమలత ఎన్నికల ప్రచారం అత్యంత జోరుగా సాగుతోంది.ఇందులో భాగంగా కొంగారెడ్డిపల్లెలో నిర్వహించిన విస్తృత స్థాయి ఇంటింటి ప్రచారానికి స్థానిక ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చి బ్రహ్మరథం పట్టారు. కూటమి శ్రేణులతో కలిసి కటారి హేమలత ప్రతి ఇంటికీ వెళ్తూ, స్థానికులను కలుస్తూ ఓట్లను అభ్యర్థించారు. ఈ ఎన్నికల ప్రచారంలో చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, స్థానిక ఎమ్మెల్యే గురుజాల జగన్మోహన్ ముఖ్య అతిథులుగా పాల్గొని కూటమి అభ్యర్థి విజయానికి శ్రేణులను నడిపించారు. వారితో పాటు మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, తిరుపతి ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు, మాజీ ఎమ్మెల్యే ఏఎస్ మనోహర్, టీడీపీ ప్రముఖ నాయకులు చంద్రప్రకాష్, మాజీ డిప్యూటీ మేయర్ రాజేష్ రెడ్డి, పార్టీ సీనియర్ నేత కాజూరి బాలాజీ మరియు కూటమి పక్షాల ముఖ్య నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యే గురుజాల జగన్మోహన్ మాట్లాడుతూ, చిత్తూరు నగర సమగ్ర అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని స్పష్టం చేశారు. ప్రజా సంక్షేమం, నగర ప్రగతి కోసం అహర్నిశలూ పాటుపడే నాయకత్వానికి ప్రజలు పట్టం కట్టాలని వారు పిలుపునిచ్చారు. కటారి హేమలతను భారీ మెజారిటీతో గెలిపించి చిత్తూరు నగర కార్పొరేషన్‌ను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు సహకరించాలని స్థానిక ప్రజలను అభ్యర్థించారు. ప్రచారంలో భాగంగా మహిళలు కటారి



హేమలతకు హారతులు ఇచ్చి, ఘన స్వాగతం పలికారు. ప్రజల నుంచి వస్తున్న ఈ అపూర్వ స్పందన కూటమి ఘన విజయానికి సంకేతమని నాయకులు ఈ సందర్భంగా ధీమా వ్యక్తం చేశారు.

# ప్రతి శుక్రవారం తప్పనిసరిగా 'డ్రైడే' పాటించాలి

-సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య

తొండూరు కదిలించే వార్త అక్టోబర్ 23

తొండూరు పరిసరాల పరిశుభ్రతతోనే నీజనల్ వ్యాధులను సమర్థవంతంగా అరికట్టవచ్చని, ప్రతి ఒక్కరూ ప్రతి శుక్రవారం తప్పనిసరిగా 'డ్రైడే' పాటించాలని సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం తొండూరు పరిధిలోని సైదాపురం గ్రామంలో సిద్దయ్య ఆధ్వర్యంలో ఆరోగ్య సిబ్బంది 'ఫ్రైడే - డ్రైడే' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరోగ్య కార్యకర్తలు ఇంటింటా తిరిగి ఫీవర్ సర్వే, లార్వా సర్వేలు చేవట్టారు. అనంతరం దోమల ద్వారా వ్యాపించే వివిధ రకాల వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య మాట్లాడుతూ... నీరు నిల్వ ఉండే ప్రదేశాల్లోనే డెంగ్యూ, మలేరియా వ్యాధులను వ్యాప్తి చేసే దోమలు వృద్ధి చెందుతాయని తెలిపారు. అందువల్ల ప్రతి ఒక్కరూ వారానికి





ఒకరోజు (శుక్రవారం) ఇళ్లలోని నీటి తొట్లు, కూలర్లు, పాత టైర్లు, రోళ్లు తదితర నీటి నిల్వ పాత్రలను ఖాళీ చేసి, శుభ్రంగా కడిగి ఆరబెట్టుకోవాలని సూచించారు. దోమల నివారణకు దోమతెరలు వాడాలని, ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని కోరారు. ఎవరికైనా జ్వరం, తీవ్రమైన తలనొప్పి, ఒళ్లు నొప్పులు వంటి లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించి అవసరమైన ఉచిత వైద్య పరీక్షలు, చికిత్స పొందాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు సతీష్, శ్రీమతి అశ్వని, ఆశా కార్యకర్త శ్రీమతి సరోజమ్మ తదితరులు పాల్గొన్నారు

# స్వేచ్ఛాయుత వాతావరణంలో నామినేషన్ ప్రక్రియ

-ఎన్నికల నియమావళిని అభ్యర్థులు తప్పనిసరిగా పాటించాలి
-పులివెందుల డిఎస్పి మురళి నాయక్

పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 23

పులివెందుల నియోజకవర్గ వ్యాప్తంగా చివరి రోజు స్థానిక సంస్థల నామినేషన్ల ప్రక్రియ స్వేచ్ఛాయుత వాతావరణంలో కొనసాగిందని, ఎన్నికల నియమావళిని పార్టీ అభ్యర్థులు మరియు స్వతంత్ర అభ్యర్థులు తప్పనిసరిగా పాటించాలని పులివెందుల డిఎస్పి మురళి నాయక్ పేర్కొన్నారు. పులివెందుల నియోజకవర్గ పరిధిలోని నామినేషన్ కేంద్రాలను పులివెందుల రెవెన్యూ డివిజనల్ అధికారి చిన్నయ్యతో కలిసి పులివెందుల మురళి నాయక్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఉన్నతాధికారులు కలెక్టర్, ఎస్పీ ఆదేశాలతో వేంపల్లి, లింగాల, తొండూరులో నామినేషన్ కేంద్రాలను పరిశీలించామని, లింగాల, తొండూరు మండలాల్లో ప్రశాంతంగా నామినేషన్ల ప్రక్రియ కొనసాగిందని, శుక్రవారం నామినేషన్ల చివరి రోజు కావడంతో వేంపల్లిలో కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామని, నామినేషన్ కేంద్రాల్లో అభ్యర్థి, ప్రతిపాదకుడు మాత్రమే అనుమతించబడతారని, నామినేషన్ కేంద్రాల వద్ద గుమిగూడిన నాయకులు, కార్యకర్తలను వెనక్కి పంపామని, అన్ని పార్టీల అభ్యర్థులు, స్వతంత్ర అభ్యర్థులు స్వేచ్ఛగా నామినేషన్లు వేసేందుకు ఏర్పాట్లు చేశామని, శాంతిభద్రతల పరిరక్షణకు అసాంఘిక శక్తులపై బైండోవర్ కేసులు నమోదు చేశామని, ఆర్డీఓ, ఎంఆర్ఓ సమక్షంలో రూ.5 లక్షల షూరిటీతో బైండోవర్ చర్యలు చేపట్టడం జరిగిందని, ఎన్నికల విధుల్లో ఉన్న రెవెన్యూ, పోలీస్ సిబ్బందికి



అభ్యర్థులు మరియు నేతలు సహకరించాలని డీఎస్పీ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల సిబ్బంది మరియు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వేంపల్లె జెడ్పీటీసీ అభ్యర్థిగా గౌసియా బేగం నామినేషన్

వేంపల్లె అక్టోబర్ 23(కదిలించే వార్త):

వేంపల్లె మండల జెడ్పీటీసీ స్థానానికి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా గౌసియా బేగం శుక్రవారం కడపలో నామినేషన్ దాఖలు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో సంబంధిత అధికారులకు నామినేషన్ పత్రాలను సమర్పించారు.గౌసియా బేగం స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్ భార్య. టీడీపీ తరఫున ఆమె జెడ్పీటీసీ అభ్యర్థిగా పోటీకి దిగడంతో వేంపల్లె మండలంలో ఎన్నికల సందడి నెలకొంది. రానున్న ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయానికి నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయనున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.



# కమల్ అమృత్ వాణి-294



విమర్శా యది నిర్మాణీ దోషదర్శనపూర్వికా।
ఉన్నతేఃసోపానం స్యాత్ న తు మనసి వేదనా॥

తాత్పర్యం. విమర్శ అనేది ఎదుటివారిని కించపరచడానికి కాదు,వారి పనిని మెరుగుపరచడానికి ఉపయోగపడాలి.తప్పును చూపించడం మాత్రమే కాదు,దాన్ని సరిదిద్దుకునే మార్గాన్ని సూచించడం కూడా అవసరం.వ్యక్తిని కాకుండా అతని పనిలోని లోపాన్ని విశ్లేషించాలి.మాటల్లో గౌరవం ఉంటే సూచనలను స్వీకరించడం సులభమవుతుంది.నిజాయితీతో, నిర్మాణాత్మకంగా చేసే విమర్శ మనిషి ఎదుగుదలకు మెట్లుగా నిలుస్తుంది. విమర్శించేటప్పుడు మన ఉద్దేశం గాయపరచడం కాదని,మేలు చేయడమేనని మన మాటలు తెలియజేయాలి.

✍కమలేకర్ నాగేశ్వర్ రావు 'కమల్'

# అమ్మ చౌడమాంబ కరుణించవమ్మ

పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 23



పులివెందుల పట్టణంలోని బ్రాహ్మణపల్లి రోడ్డు చౌడమ్మ వీధిలో కొలువైన శ్రీ రామలింగ చౌడేశ్వరి దేవస్థానంలో అమ్మవారికి భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు.శుక్రవారము పురస్కరించుకుని ఉదయస్తమాన ఆలయ ప్రధాన అర్చకులు ప్రవీణ్ స్వామి ఆధ్వర్యంలో అమ్మవారికి సుప్రభాత సేవ విశేష పంచామృతాభిషేకం,కుంకుమార్చన ,మహా మంగళహారతి తదితర పూజా కైంకర్యాలు అనంతరం విశేష అలంకారంలో చౌడేశ్వరి అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు, అమ్మవారిని దర్శించిన వారికి సకల నరఘోష తొలగి జన,ధన ఆకర్షణ శక్తి పెరుగుతుంది అని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు.ఆలయున ఉదయం 10.30 నిమిషములకు రాహుకాల పూజలు నిర్వహించారు. ఈ సందర్భముగా ఆలయ నిర్వాహకులు రాజేంద్రప్రసాద్ ,అర్చకులు ప్రవీణ్ స్వామి మాట్లాడుతూ కష్టాలలో ఉన్నపుడు శుక్రవారము లేదా పౌర్ణమి అమావాస్య రోజున 108 ప్రదక్షిణములు చేసి అమ్మని వేడుకుంటే కష్టాలు తొలగిపోతాయని భక్తుల నమ్మకము,.ఆలయ ప్రాంగణం మొత్తము అమ్మవారి నామస్మరణతో మార్మోగాయి. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# వేముల మండల కాంగ్రెస్ ఎంపీటీసీ అభ్యర్థిగా నీలకంఠ రెడ్డి నామినేషన్

వేముల కదిలించే వార్త అక్టోబర్ 23



వేముల మండలం వేముల ఎంపీటీసీ కాంగ్రెస్ అభ్యర్థిగా వెన్నపూస నీలకంఠారెడ్డి శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి 22వ తేదీ నుండి ప్రక్రియ ప్రారంభమైన నేపథ్యంలో పులివెందుల నియోజకవర్గ ఇన్చార్జి మూలం రెడ్డి ధ్రువ కుమార్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ తన సామర్థ్యాలను నిరూపించుకొని ప్రజాక్షేత్రంలో తమకు గల ప్రత్యేక ఆదరణను ఎన్నికల రూపంలో ఓటు ద్వారా బలపరిచేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని వాటిలో భాగంగానే వేముల ఎంపిటిసి అభ్యర్థిగా నీలకంఠారెడ్డిని ప్రకటించి వేముల మండల ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు అందజేయడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో వేముల మండలాధ్యక్షుడు చాగలేటి వెంకటేష్ బాబు, వేంపల్లి మండల అధ్యక్షుడు బీగాల రామకృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి కరీమీరెడ్డి అమర్నాథ్ రెడ్డి, తిరుమల శెట్టి వేమయ్య తదితరులు పాల్గొన్నారు.

## లింగాల జడ్పీటీసీ స్థానానికి వైకాపా,టీడీపీ

# అభ్యర్థుల నామినేషన్ దాఖలు

లింగాల కదిలించే వార్త అక్టోబర్ 23

లింగాల మండల జడ్పీటీసీ ఉప ఎన్నికల బరిలో ప్రధాన పార్టీల అభ్యర్థులు తమ నామినేషన్లను దాఖలు చేశారు.శుక్రవారం కడప నగరంలోని జిల్లా పరిషత్ (జెడ్పీ) సభాభవనంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారికి వారు నామినేషన్ పత్రాలను అందజేశారు.?వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ (వైకాపా) తరఫున పెద్దకూడాల గ్రామానికి చెందిన పెద్దమల్లు శ్రీదేవి తమ నామినేషన్ దాఖలు చేయగా,తెలుగుదేశం పార్టీ (టీడీపీ) తరఫున ఇంటేపల్లి గ్రామానికి చెందిన యమ్మనూరు సరళాదేవి నామినేషన్ పత్రాలను సమర్పించారు.?నామినేషన్ల దాఖలుతో లింగాల మండలంలో ఎన్నికల వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది.ఈ కార్యక్రమంలో ఇరు పార్టీల ముఖ్య నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# పులివెందుల మున్సిపాలిటీ ఎన్నికల్లో ఘన విజయం సాధిస్తాం

పులివెందుల టీడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి



పులివెందుల మున్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా 23,26 వార్డులలో లక్ష్మీదేవి, బి.కమలమ్మ తరుపున ఎన్నికల ప్రచారం నిర్వహించాను.. గతంలో వైఎస్సార్ పార్టీ హయాంలో ఇబ్బందులు ఎదుర్కొన్న మరియు నష్టపోయిన కుటుంబాలకే కౌన్సిలర్ అభ్యర్థిగా అత్యంత ప్రాధాన్యతనిచ్చి బరిలోకి దింపారు. ఈ ఎన్నికల్లో తమ అభ్యర్థిని గెలిపించుకుని, పులివెందుల మున్సిపాలిటీలో అత్యధిక మెజారిటీ సాధిస్తామని పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి ధీమా వ్యక్తం చేశారు. మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి గీత కుమారి భర్త అయిన తూగుట్ల మధు, గత మూడు నెలల నుంచి సోషల్ మీడియా ద్వారా డ్రైనేజ్ సమస్యలు, సిమెంట్ రోడ్ల మరమ్మతులు, వీధి లైట్లు, వందుల బెడద వంటి అనేక సమస్యలపై స్పందిస్తూ తమ టీమ్‌తో కలిసి ఎప్పుడూ ఆక్టివ్‌గా ఉంటున్నారు. క్యాంప్ ప్రాజెక్ట్ కింద 25 కోట్ల రూపాయలతో రోడ్ల నిర్మాణం మరియు ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కోసం 40 కోట్ల రూపాయలతో పులివెందులలో పలు అభివృద్ధి పనులు చేపట్టేలా ప్రణాళికలు రూపొందించాము. అమృత్ మరియు జలజీవన్ పథకాల ద్వారా తాగునీటి సరఫరాలో తలెత్తుతున్న సమస్యలను ముందస్తు చర్యల ద్వారా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నారు. గత 40 ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్నవారికి బదులుగా, తమకూ ఒక్కసారి అవకాశం కల్పించాలని పులివెందుల ప్రజలను కోరుతున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వేంపల్లెలో రేపు ఎంపీటీసీ నామినేషన్ల పరిశీలన

వేంపల్లె అక్టోబర్ 23( కదిలించే వార్త ):

వేంపల్లె మండల పరిధిలో జరుగుతున్న ఎంపీటీసీ ఎన్నికలు--2026లో భాగంగా నామినేషన్లు దాఖలు చేసిన అభ్యర్థుల పత్రాల పరిశీలన (స్క్రూటినీ) శనివారం నిర్వహించనున్నట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి నాగసుధ తెలిపారు.శనివారం ఉదయం 8 గంటలకు వేంపల్లె మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో నామినేషన్ పత్రాల పరిశీలన ప్రక్రియ ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. ఎంపీటీసీ స్థానాలకు నామినేషన్లు దాఖలు చేసిన అభ్యర్థుల పత్రాలను నిబంధనల ప్రకారం పరిశీలించి, అర్హత కలిగిన అభ్యర్థులను గుర్తించనున్నట్లు తెలిపారు.అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాల పరిశీలనకు హాజరయ్యేటప్పుడు ఎన్నికల రిటర్నింగ్ అధికారి జారీ చేసిన రసీదులను వెంట తీసుకురావాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియను నిష్పక్షపాతంగా, సజావుగా నిర్వహించేందుకు అభ్యర్థులు సహకరించాలని కోరారు.పత్రాల పరిశీలనకు సంబంధించిన పూర్తి సమాచారం అభ్యర్థులకు తెలియజేయనున్నట్లు రిటర్నింగ్ అధికారి వెల్లడించారు.

# మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి వాహనాన్ని తనిఖీ చేసిన ఫ్లయింగ్ స్క్వాడ్ సుధీర్

పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 23



పులివెందుల నియోజకవర్గంలో స్థానిక సంస్థల (జడ్పిటిసి, ఎంపిటిసి) ఎన్నికల నామినేషన్ ప్రక్రియ లో భాగంగా శుక్రవారం పులివెందుల పట్టణంలోని శిల్పారామం సమీపంలో వాహనాల తనిఖి కార్యక్రమాన్ని ఫ్లయింగ్ స్క్వాడ్ చింతాటి సుధీర్ , పోలీసు అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కడప నుండి పులివెందులకు వస్తున్న టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి వాహనాన్ని నిలిపి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నేపథ్యంలో ఇతర ప్రాంతాల నుండి నగదు, మద్యం లాంటివి తరలిస్తారని పై అధికారుల సూచనల మేరకు ఇక్కడ తనిఖీలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ తనిఖీలలో ఎవరినైనా ఎంతటి వారినైనా చట్ట వ్యతిరేక పనులు నిర్వహిస్తే ఉపేక్షించేది లేదు అన్నారు.

# వేంపల్లి మండలంలో ఎంపీటీసీ స్థానాలకు 45 నామినేషన్లు

-18 ఎంపీటీసీ స్థానాలకు కొనసాగుతున్న ఎన్నికల ప్రక్రియ

వేంపల్లె అక్టోబరు 23 (కదిలించే వార్త):



వేంపల్లె మండలంలో ఎంపీటీసీ స్థానాలకు మొత్తం 45 నామినేషన్లు దాఖలయ్యాయి. మండల పరిధిలోని 18 ఎంపీటీసీ స్థానాలకు సంబంధించి ఎన్నికల ప్రక్రియ కొనసాగుతోంది. నామినేషన్ల దాఖలుతో స్థానికంగా రాజకీయ సందడి నెలకొంది.మండలంలోని ముత్తుకూరు, అలవలపాడు, కతలూరు, తాళ్లపల్లి, టీ.వెలమవారిపల్లి, బక్కన్నగారిపల్లి, ఇడుపులపాయ, అలిరెడ్డిపల్లి గ్రామాలతో పాటు వేంపల్లి పట్టణంలోని వది ఎంపీటీసీ స్థానాలకు రిజర్వేషన్లు కేటాయించారు. ఇందులో ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్ కేటగిరీలకు మహిళలు, జనరల్ అభ్యర్థుల వారీగా స్థానాలను కేటాయించారు.మొత్తం 18 స్థానాలకు 45 నామినేషన్లు దాఖలు కావడంతో ఆయా స్థానాల్లో పోటీపై ఆసక్తి నెలకొంది. ఎన్నికల అధికారులు నామినేషన్ల పరిశీలన, తదువరి ఎన్నికల ప్రక్రియను నిబంధనల ప్రకారం నిర్వహిస్తున్నారు.

# వివేకానంద డిగ్రీ కళాశాలలో ఘనంగా అంతర్జాతీయ మోల్ దినోత్సవం

-మోల్ సంఖ్య ప్రాముఖ్యతపై విద్యార్థులకు అవగాహన

వేంపల్లె అక్టోబర్ 23 (కదిలించే వార్త):



వేంపల్లెలోని వైఎస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం అంతర్జాతీయ మోల్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రసాయన శాస్త్రంలో మోల్ , అవగాడ్రో సంఖ్య ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. ఉషశ్రీ మాట్లాడుతూ, అవగాడ్రో సంఖ్య (6.022 లబ్రైమ్స్) 10గీట23ఊర సాయన శాస్త్రంలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. పదార్థాల పరిమాణాలను అర్థం చేసుకోవడంలో మోల్ భావన ఎంతో ప్రాముఖ్యమైనదని వివరించారు.రసాయన శాస్త్ర విభాగాధివతి నాగేంద్ర మాట్లాడుతూ, విద్యార్థులు రసాయన శాస్త్రంపై ఆసక్తి, అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని, కృషి పట్టుదలతో ముందుకు సాగి జీవితంలో మంచి విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో రసాయన శాస్త్ర అధ్యాపకుడు కుమార్ రాజా, ఇతర అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# చిత్తూరు జిల్లా ఎదురు కుప్పం మండలం ఎంపీటీసీగా మోహన్ మురళి



వెదురుకుప్పం మండలం తెలుగుదేశం పార్టీ ఎంపీపీ అభ్యర్థి మోహన్ మురళి ఎంపీటీసీ గా నామినేషన్..

చిత్తూరు రూరల్ కదిలించే వార్త 23 అక్టోబర్

చిత్తూరు జిల్లా వెదురుకుప్పం మండలం ఎంపీటీసీగా మోహన్ మురళి ఈరోజు నామినేషన్ వేయడం జరిగింది మురళితోపాటు కూటమి నాయకులు అందరూ పాల్గొని ఘనంగా నామినేషన్ వేయడం జరిగింది

# పురపాలక అభివృద్ధి ప్రామాణికంగా అడుగులు వేస్తాం, ఆదరించండి

-కూటమి శ్రేణులతో ఇంటింటి ప్రచారం నిర్వహించిన బీటెక్ రవి

పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 23





అకాడమీ డైరెక్టర్ మహబూబ్ బాషా, అక్రమ్ భాష, కాసిం వల్లి మరియు ఇతర కూటమి నేతలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.o

గత పాలకుల అస్తవ్యస్త చర్యలను గాడిలో పెట్టి పురపాలక అభివృద్ధి ప్రామాణికంగా అడుగులు వేస్తామని పులివెందుల టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి పేర్కొన్నారు. పులివెందుల మున్సిపాలిటీలో మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి తూగుట్ల గీత కుమారితో పాటు కూటమి కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ, కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి పులివెందుల టీడీపీ ఇన్చార్జ్ బీటెక్ రవి శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 26వ వార్డు కూటమి అభ్యర్థి కదిరి లక్ష్మీదేవి, 23వ వార్డు కూటమి అభ్యర్థి బి. కమలమ్మ తరపున వార్డుల్లో పర్యటిస్తూ, ప్రజలను కలిసి కూటమి అభ్యర్థులకు మద్దతు తెలిపి గెలిపించాలని అభ్యర్థించారు. పులివెందుల అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కూటమి అభ్యర్థుల విజయానికి నాయకులు, కార్యకర్తలు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నేతలు తూగుట్ల మధుసూదన్ రెడ్డి, ఉర్దూ

# 26వ వార్డులో జనసేన కౌన్సిలర్ అభ్యర్థి డిష్ రాజు ఎన్నికల ప్రచారం ప్రారంభం





కదిలించే వార్త ; ధర్మవరం, అక్టోబర్ 23:



ధర్మవరం పట్టణంలోని 26వ వార్డు యాదవ స్టేట్‌లో జనసేన పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి డిష్ రాజు తొలి రోజు ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన వార్డులోని స్థానిక ప్రజలను కలుసుకుంటూ, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జనసేన పార్టీ గుర్తుకు ఓటు వేసి, తనను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో హిమాం సాబ్, రామ్ తుల్లా, నాగరాజు, గోవర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

# వేంపల్లెలో వైసీపీ ర్యాలీకి పోలీసుల అడ్డుకట్ట

-నామినేషన్ల వేళ ఉద్రిక్తత..

-అధికారుల జోక్యంతో వెనుదిరిగిన వైసీపీ నేతలు

-నామినేషన్ల దాఖలుకు అభ్యర్థులతో వెళ్లిన నేతలు.. ఎన్నికల నిబంధనలు పాటించాలని అధికారుల సూచన

వేంపల్లె అక్టోబర్ 23(కదిలించే వార్త):



నామినేషన్లు వేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. పోలీసుల సూచనతో వైసీపీ నాయకులు అక్కడి నుంచి వెనుదిరిగారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా జరిగేలా నిబంధనలు పాటించాలని అధికారులు సూచించారు.

కడప జిల్లా వేంపల్లెలో ఎంపీటీసీ నామినేషన్ల దాఖలు సందర్భంగా రాజకీయ వరిణామాలు చోటుచేసుకున్నాయి. నామినేషన్లు వేసేందుకు వైసీపీ అభ్యర్థులు, నాయకులు ర్యాలీగా బయలుదేరగా, విడాలమిట్ట కాలేజీ రోడ్డు వద్ద పోలీసులు అడ్డుకున్నారు. ఎన్నికల నిబంధనల ప్రకారం ర్యాలీలకు అనుమతి లేదని స్పష్టం చేశారు.వేంపల్లె పులివెందుల రోడ్డులోని వైసీపీ తాత్కాలిక కార్యాలయం నుంచి అభ్యర్థులు, నాయకులు ర్యాలీగా బయలుదేరారు. విడాలమిట్ట కాలేజీ రోడ్డు వద్ద పోలీసులు వారిని నిలువరించడంతో కొంతసేపు ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసేందుకు పోలీసు భద్రత కల్పించాలని వైసీపీ నాయకులు వేంపల్లె సీఐ నర్సింహులును కోరారు. ఉన్నతాధికారులతో మాట్లాడి భద్రత కల్పించే విషయాన్ని పరిశీలిస్తామని సీఐ తెలిపారు.సమాచారం అందుకున్న పులివెందుల డీఎస్పీ మురళి నాయక్, ఆర్డీవో చిన్నయ్య ఘటనాస్థలికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ఎన్నికల నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని వైసీపీ నాయకులకు సూచించారు. అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసేందుకు అవకాశం కల్పించాలని కోరుతూ వైసీపీ నాయకులు రోడ్డుపై బైఠాయించారు.దీంతో రోడ్డుపై కూర్చోవడం వల్ల శాంతిభద్రతల సమస్య తలెత్తే అవకాశం ఉందని పోలీసులు హెచ్చరించారు. నాయకులు అక్కడి నుంచి వెళ్లిపోతే అభ్యర్థులు

# ధర్మవరంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మంత్రి సత్యకుమార్ యాదవ్ సతీమణి త్రివేణి

-1వ వార్డు బీజేపీ అభ్యర్థి సాకే లక్ష్మీదేవి, కూటమి చైర్మన్ అభ్యర్థి పరిసె సుధాకర్‌ను గెలిపించాలని విజ్ఞప్తి

కదిలించే వార్త ధర్మవరం అక్టోబర్ 23:





గెలిపిస్తే ప్రజల సమస్యల పరిష్కారానికి తన వంతు బాధ్యత తీసుకుంటానని ఆమె హామీ ఇచ్చారు.

ధర్మవరం: పట్టణంలో స్థానిక ఎన్నికల ప్రచారంలో భాగంగా రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, వైద్య విద్యాశాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ సతీమణి శ్రీమతి త్రివేణి 1వ వార్డులో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా 1వ వార్డు బీజేపీ అభ్యర్థి శ్రీమతి సాకే లక్ష్మీదేవిని, కూటమి తరపున చైర్మన్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పరిసె సుధాకర్‌ను గెలిపించాలని పట్టణ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రచారంలో భాగంగా స్థానిక ప్రజలు తమ సమస్యలను త్రివేణి దృష్టికి తీసుకురాగా, వాటి పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. 1వ వార్డు బీజేపీ అభ్యర్థి సాకే లక్ష్మీదేవిని, కూటమి చైర్మన్ అభ్యర్థి పరిసె సుధాకర్‌ను

# ప్రతి ఒక్కరిలోనూ సామాజిక సేవ స్ఫూర్తి కలగాలి

-ఆశ్రమ వాసులకు వస్త్ర దానం- అన్నదానం

లింగాల కదిలించే వార్త అక్టోబర్ 23





తదితరులు పాల్గొన్నారు.

లింగాల మండలం ఇప్పట్ల గ్రామ సమీపంలో ఉన్నటువంటి లీలావతి వృద్ధాశ్రమంలో, శుక్రవారం ఆశ్రమ వాసులకు వస్త్ర దానంతో పాటు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. పులివెందులకు చెందిన మిట్ట లక్ష్మీదేవి రామ్మోహన్ రావు దంపతుల వివాహ మహోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ పెళ్లిరోజున ఆశ్రమ వాసులకు వస్త్రాలను అందజేయడంతో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. తమ పెళ్ళి రోజున ఇలాంటి సామాజిక సేవలు అందించడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీదేవి రామ్మోహన్ రావు ల కోడలు లక్ష్మి శిరీష కుమారుడు లోకేష్, అలాగే మనవరాలు గంగా వేదశ్రీ, సోదరుడు వెంకటేశ్వర్లు

# ఎస్.వి.ఆర్ట్స్ కళాశాలలో ఓట్ల లెక్కింపు కేంద్రం ఏర్పాట్లను తనిఖీ చేసిన కమిషనర్ ఎం.జయకృష్ణ.

తిరుపతి కార్పొరేషన్ కదిలించే వార్త 23 అక్టోబర్



డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సర్వేయర్ గురువారెడ్డి, తదితరులు ఉన్నారు.

తిరుపతి నగరపాలక సంస్థ ఎన్నికల ఓట్ల లెక్కింపు కొరకు ఎస్.వి. ఆర్ట్స్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఓట్ల లెక్కింపు కేంద్రం, స్ట్రాంగ్ రూమ్ వద్ద చేపట్టిన ఏర్పాట్లను నగరపాలక కమిషనర్ ఎం.జయకృష్ణ శుక్రవారం అధికారులతో కలసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఓట్ల లెక్కింపు కేంద్రం వద్ద చేపట్టిన మౌలిక సదుపాయాలు, భద్రతా ఏర్పాట్లు, కౌంటింగ్ హాళ్లలో అవసరమైన సౌకర్యాలు, అధికారులకు మరియు సిబ్బందికి కల్పించాల్సిన వసతులను పరిశీలించారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ సజావుగా, పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను సమన్వయంతో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఎన్నికల నిబంధనలను ఖచ్చితంగా పాటిస్తూ, విధులు నిర్వహించే అధికారులు, సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఓట్ల లెక్కింపు కేంద్రం వద్ద అవసరమైన సదుపాయాలను ముందుగానే పరిశీలించి, లోటుపాట్లు ఉంటే వెంటనే సరిదిద్దాలని సంబంధిత అధికారులకు సూచించారు. కమిషనర్ వెంట మేయర్ రిటర్నింగ్ ఆఫీసర్ భరత్ నాయక్,

# కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి.. రాష్ట్రాన్ని రక్షించండి

-స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు చారిత్రక అవశ్యకత:

డాక్టర్ తులసిరెడ్డి

వేంపల్లె అక్టోబర్ 23 (కదిలించే వార్త):

స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి రాష్ట్రాన్ని రక్షించాలని రాజ్యసభ మాజీ సభ్యుడు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నరైడ్డి తులసిరెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం వేంపల్లెలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. టీడీపీ కూటమి, వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను ఓడించి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాల్సిన చారిత్రక అవసరం ఉందన్నారు. ఇందుకు ఏడు ప్రధాన కారణాలను వివరించారు.టీడీపీ కూటమి, వైఎస్సార్‌సీపీ పాలనలో రాష్ట్రంలో శాంతిభద్రతలు దెబ్బతిన్నాయని తులసిరెడ్డి విమర్శించారు. అరాచకం పెరిగిపోయిందని, రౌడీయిజం రాజ్యమేలుతోందని ఆరోపించారు. ప్రజలు ప్రశాంతంగా జీవించే పరిస్థితులు కల్పించడంలో పాలకులు విఫలమయ్యారని విమర్శించారు బియ్యం, పప్పుధాన్యాలు, వంటనూనెలు, ఉల్లి, మిర్చి, ఆకుకూరలు, కూరగాయలు సహా నిత్యావసర వస్తువుల ధరలు పెరిగిపోయాయని అన్నారు. పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరల పెరుగుదలతో సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ధరల భారంతో ప్రజలు సతమతమవుతున్నారని విమర్శించారు.రాష్ట్రంలో కరువు పరిస్థితులు తీవ్రంగా ఉన్నాయని తులసిరెడ్డి అన్నారు. సాగునీరు, తాగునీరు, పశుగ్రాసం, ఉపాధి కోసం ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు.గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో భూములు, ఇసుక, మద్యం, గనులు, ఎర్రచందనం, ఎర్రమట్టి, బియ్యం మాఫియాలు చెలరేగిపోయాయని తులసిరెడ్డి ఆరోపించారు. ప్రస్తుత టీడీపీ కూటమి ప్రభుత్వ హయాంలోనూ మాఫియా కార్యకలాపాలు కొనసాగుతున్నాయని విమర్శించారు.గత వైఎస్సార్‌సీపీ పాలనలో రాష్ట్రం మద్యం, జూదం, డ్రగ్స్, గంజాయికి కేంద్రంగా మారిందని ఆరోపించారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వ హయాంలోనూ ఇదే పరిస్థితి కొనసాగుతోందని విమర్శించారు.వైఎస్సార్‌సీపీ పాలనలో రాష్ట్రం అప్పుల కుప్పగా మారిందని తులసిరెడ్డి విమర్శించారు. ప్రస్తుత టీడీపీ కూటమి ప్రభుత్వం అంతకుమించి అప్పులు చేస్తోందని ఆరోపిస్తూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ఆందోళన వ్యక్తం చేశారు.గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో ప్రజాస్వామ్యం దెబ్బతిందని, ప్రస్తుత కూటమి పాలనలోనూ ప్రజాస్వామ్య విలువలకు భంగం కలుగుతోందని తులసిరెడ్డి విమర్శించారు.ఈ ఏడు అంశాలను దృష్టిలో ఉంచుకుని స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ కూటమి, వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను ఓడించి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని తులసిరెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. “ధర్మో రక్షతి రక్షితః.. వృక్షో రక్షతి రక్షితః.. కాంగ్రెసో రక్షతి రక్షితః” అంటూ



ధర్మాన్ని, చెట్లను కాపాడినట్లే కాంగ్రెస్‌ను కూడా కాపాడాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్‌ను గెలిపిస్తే ప్రజలకు మేలు జరుగుతుందని పేర్కొంటూ రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని కాంగ్రెస్‌కు మద్దతు ఇవ్వాలని కోరారు.

# అక్టోబర్ 24 నుంచి 26వ తేదీ వరకు శ్రీ పట్టాభిరామ స్వామివారి పవిత్రోత్సవాలు

తిరుపతి కదిలించే వార్త 23 అక్టోబర్

అన్నమయ్య జిల్లా వాల్మీకిపురం మండల కేంద్రంలోని శ్రీ పట్టాభిరామ స్వామివారి ఆలయంలో అక్టోబర్ 24 నుంచి 26వ తేదీ వరకు వార్షిక పవిత్రోత్సవాలను టీటీడీ వైభవంగా నిర్వహించనుంది. ఇందులో భాగంగా 23వ తేదీ శుక్రవారం సాయంత్రం అంకురార్పణ కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అక్టోబర్ 24న పవిత్ర ప్రతిష్ఠ, స్నపన తిరుమంజనం; 25న పవిత్ర సమర్పణ; 26న మహా పూర్ణాహుతి, చక్రస్నానం నిర్వహించనున్నారు. చివరి రోజు సాయంత్రం స్వామివారి తిరుచ్చి వీధి ఉత్సవం నిర్వహిస్తారు.

-పవిత్రోత్సవాల విశిష్టత

ఆలయంలో నిత్యం నిర్వహించే అర్చనలు, ఆర్జిత సేవలు, వారోత్సవాలు, పక్షోత్సవాలు, మాసోత్సవాలు బ్రహ్మోత్సవాలు తదితర వైదిక క్రతువుల్లో తెలిసీ తెలియక సంభవించే దోషాల నివారణకు పవిత్రోత్సవాలు నిర్వహిస్తారు. ఈ ఉత్సవాల్లో అంకురార్పణ, యాగశాలలో వైదిక కార్యక్రమాలు, పవిత్ర ప్రతిష్ఠ, విశేష హోమాలు, పవిత్ర సమర్పణ, పూర్ణాహుతి తదితర క్రతువులను ఆగమోక్తంగా నిర్వహిస్తారు. తద్వారా స్వామివారి కృపాకటాక్షాలు భక్తులపై ప్రసరించి, సకల శుభాలు కలగాలని ప్రార్థిస్తారు. పవిత్రోత్సవాల్లో పాల్గొనదలచిన భక్తులు ఒక్క టికెట్‌కు రూ.300 చెల్లించాలి. ఒక్క టికెట్‌పై ఇద్దరికి ప్రవేశం కల్పిస్తారు. భక్తులు ఈ పవిత్రోత్సవాల్లో పాల్గొని శ్రీ పట్టాభిరామ స్వామివారి అనుగ్రహాన్ని పొందాలని టీటీడీ కోరుతోంది. ఈ కార్యక్రమంలో టిటిడి స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ ఈవో శ్రీమతి వరలక్ష్మీ, ఏఈవో



గోపినాథ్, టెంపుల్ ఇన్స్పెక్టర్ ఉమావతి, అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి.. కడపలో శాంతిని నిలబెట్టాలి

-కడప మేయర్ అభ్యర్థి బండి దీప్తి గారిని భారీ మెజార్టీతో గెలిపించండి.

కడప అక్టోబర్, 23 కదిలించే వార్త

కడప నగర స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇబ్రహీం ఖలీలుల్లా మస్జిద్ వద్ద వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కడప మేయర్ అభ్యర్థి బండి దీప్తి గారిని గెలిపించాలని వైఎస్సార్‌సీపీ మాజీ డివ్యూటీ సీఎం ఎస్.బి. అంజాద్ బాషా, మేయర్ అభ్యర్థి బండి దీప్తి కరపత్రాలను వంపిణి చేసి ఓటు వేసి అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని అభ్యర్థించారు. కడపలో జరుగుతున్న ప్రతి పరిణామాన్ని ప్రజలు నిశితంగా గమనిస్తున్నారు. ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా జరిగే ప్రతి చర్యకు ప్రజలు సరైన సమయంలో తమ తీర్పుతో గుణపాఠం చెబుతారు. ప్రజల ఆశీస్సులు, అండదండలే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి కొండంత బలం. రానున్నది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమే కడప నగరంలో టీడీపీకి చెందిన వ్యక్తులు దాడులకు పాల్పడుతూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని వైఎస్సార్‌సీపీ నాయకులు ఆరోపిస్తున్నారు. ప్రశాంతతకు, ప్రజాస్వామ్యానికి ప్రతీకగా నిలిచిన కడపలో ఇలాంటి ఘటనలు చోటుచేసుకోవడం ఆందోళనకరం. దాడులతో ప్రజలను భయపెట్టవచ్చు.. కానీ ప్రజల గొంతును అణచలేరు! కడప ప్రజలు జరుగుతున్న ప్రతి పరిణామాన్ని గమనిస్తున్నారు. సరైన సమయంలో ప్రజలే తమ తీర్పుతో సమాధానం చెబుతారు.



# యనమలరామకృష్ణుడును పరామర్శించిన ఎమ్మెల్యేలు జ్యోతుల నెహ్రూ, నిమ్మకాయల చినరాజప్ప, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి

కాకినాడ,అక్టోబర్ 23 (కదిలించే వార్త) :

కాకినాడ ట్రస్ట్ ఆసుపత్రిలో గుండె కు సంబంధించిన చికిత్స పొందుతున్న మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడును శుక్రవారం జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, పెద్దాపురం ఎమ్మెల్యే , మాజీ మంత్రి నిమ్మకాయల చినరాజప్ప, అనవర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షుడు బిక్కిన విశ్వేశ్వరరావు పరామర్శించారు.వైద్యులను కలిసి యనమల ఆరోగ్య పరిస్థితి, అందిస్తున్న చికిత్స వివరాలను అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ యనమల రామకృష్ణుడు తెలుగుదేశం పార్టీకి పెద్ద దిక్కు, ఎన్నో ఏళ్లుగా పార్టీకి, ప్రజలకు విశేష సేవలు అందించిన అనుభవజ్ఞుడు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో స్పీకర్ గా, ఆర్థిక మంత్రిగా ఆయన చేసిన సేవలు చిరస్మరణీయం. ఆయన త్వరగా కోలుకొని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని ఆకాంక్షిస్తున్నాం. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరాం" అని అన్నారు.నిమ్మకాయల చినరాజప్ప, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి కూడా యనమల త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.పార్టీ శ్రేణులు, అభిమానులు యనమల ఆరోగ్యం కోసం ప్రార్థనలు చేస్తున్నారు.



# నామినేషన్ల పర్వం ముగిసిన రోజే ప్రచారానికి శ్రీకారం

గండేపల్లి,అక్టోబర్ 23 (కదిలించే వార్త):

నామినేషన్ల ముగింపు రోజే ప్రచార బరిలోకి దిగిన వేమగిరి నూకరాజు గండేపల్లి మండలం సింగంపాలెం, గోపాలవరం గ్రామాల్లో కూటమి ఎంపీటీసీ అభ్యర్థి వేమగిరి నూకరాజు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామాల్లో వర్యటిస్తూ కూటమి అభ్యర్థిగా తనకు మద్దతు ఇవ్వాలని ఓటర్లను కోరారు.ఈ సందర్భంగా గ్రామంలోని ప్రజలను కలిసి వారి సమస్యలను తెలుసుకుంటూ, ఎంపీటీసీగా అవకాశం కల్పిస్తే గ్రామ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వేమగిరి నూకరాజు తెలిపారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ ప్రచార కార్యక్రమంలో పోతుల మోహనరావు, కోర్పు సాయితేజ తదితర కూటమి నాయకులు,



కార్యకర్తలు, అభిమానులు పాల్గొని అభ్యర్థికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు.

# మల్లేపల్లిలో వైసీపీ ఎంపీటీసీ అభ్యర్థుల నామినేషన్లు

-ఎంపీటీసీ బరిలో బలిరెడ్డి శ్రీను, కర్రి శివకృష్ణ

గండేపల్లి,అక్టోబర్ 23 (కదిలించే వార్త):

గండేపల్లి మండలం మల్లేపల్లి గ్రామానికి చెందిన ఎంపీటీసీ స్థానాలకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు.మల్లేపల్లి--2 ఎంపీటీసీ అభ్యర్థిగా బలిరెడ్డి శ్రీను, మల్లేపల్లి--1 ఎంపీటీసీ అభ్యర్థిగా కర్రి శివకృష్ణ తమ నామినేషన్ పత్రాలను సంబంధిత అధికారులకు సమర్పించారు.ఈ సందర్భంగా అభ్యర్థులు మాట్లాడుతూ ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు, గ్రామ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ మల్లేపల్లి ప్రాంత అభివృద్ధి, సంక్షేమం



కోసం పనిచేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చల్లగుల్ల దొరబాబు,గొర్ల శివ, హేమంత్, యర్ర రామకృష్ణ,



బొడ్డుపాటి వెంకన్న,అడబాల సూరిబాబు, చిక్కాల పెద్ద కావు, ముమ్మాన శ్రీను, మేడి బోయిన శ్రీను,వైసీపీ నాయకులు అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎంపీటీసీ, జడ్పీటీసీ నామినేషన్ల చివరి రోజు భద్రతా ఏర్పాట్లపై కలెక్టర్, జిల్లా ఎస్పీ క్షేత్రస్థాయి పరిశీలన

-ఆర్.సి. పురం, చంద్రగిరి నామినేషన్ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ..

-బందోబస్తు, సీసీ కెమెరాల నిఘా, పోలీసు బలగాల మోహరింపుపై సమీక్ష..

-ఎన్నికల నిబంధనల అమలులో అప్రమత్తంగా ఉండాలని అధికారులకు ఆదేశాలు.



తిరుపతి, రూరల్ కదిలించే వార్త అక్టోబర్ 23

తిరుపతి జిల్లా పరిధిలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నామినేషన్ల చివరి రోజు సందర్భంగా ఆర్.సి. పురం, చంద్రగిరి, నామినేషన్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్లు, మరియు జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు సంయుక్తంగా పరిశీలించారు. నామినేషన్ కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన పోలీసు బందోబస్తు, భద్రతా ఏర్పాట్లు, సీసీ కెమెరాల నిఘా, విధుల్లో ఉన్న సిబ్బంది అప్రమత్తత తదితర అంశాలను క్షేత్రస్థాయిలో సమీక్షించి, సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. నామినేషన్ కేంద్రాల వద్ద పటిష్ట భద్రతా చర్యలు నామినేషన్ల చివరి రోజు కావడంతో కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, వరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు. అవసరమైన చోట పోలీసు బలగాలను సమర్థవంతంగా వినియోగిస్తూ, శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. ఎన్నికల నిబంధనల అమలులో అప్రమత్తత: ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, ఎన్నికల ప్రవర్తనా నియమావళిని కచ్చితంగా అమలు చేయాలని, నిబంధనల ఉల్లంఘనలపై తక్షణమే స్పందించి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. నామినేషన్ల ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా పూర్తయ్యేలా పోలీసు, ఎన్నికల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజలు ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు ప్రజలు, రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు ఎన్నికల నిబంధనలను తప్పనిసరిగా పాటిస్తూ పోలీసులకు సహకరించాలని అధికారులు కోరారు. ప్రజాస్వామ్యబద్ధమైన ఎన్నికల నిర్వహణకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించి, ప్రశాంత వాతావరణాన్ని కాపాడాలని విజ్ఞప్తి చేశారు.

# ప్రజలు మెచ్చే పాలన కూటమి ప్రభుత్వంతో సాధ్యం

-మైనార్టీ టిడిపి మద్దతుతో ఘన విజయం



తిరుపతి రూరల్ కదిలించే వార్త 23 అక్టోబర్

తిరుపతి అభివృద్ధి గతంలో తెలుగుదేశం పార్టీతో సాధ్యమైందని, ప్రస్తుతం కూటమి ప్రభుత్వం సంక్షేమ అభివృద్ధి రెండు కళ్లుగా పని చేస్తుందని కూటమి ప్రభుత్వ తిరుపతి మేయర్ అభ్యర్థి మన్యం జేబీ శ్రీనివాస్ ఉద్ఘాటించారు. తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో భాగంగా 47, 48, 49 డివిజన్లలో శుక్రవారం ఇంటింటి ప్రచారం చేపట్టారు. ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్లతో మమేకమవుతూ చెప్పాం... చేస్తున్నాం అని ఇప్పటివరకు జరిగిన అభివృద్ధి సంక్షేమాన్ని వివరిస్తూ సైకిల్ గుర్తు కు ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో యాదవ కార్పొరేషన్ ఛైర్మన్ నరసింహ యాదవ్, కూటమి నుంచి కార్పొరేటర్లుగా పోటీ చేస్తున్న 47 ఆర్సీ మునికృష్ణ, 48 ఆర్పీ శ్రీనివాసులు, 49 సంధ్య, నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ రుద్రకోటి సదాశివం, సింగం శెట్టి సుబ్బరామయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

-మైనార్టీ మద్దతుతో విజయం

తిరుపతి మహతి ఆడిటోరియం సమీపంలోని మసీద్ వద్ద శుక్రవారం ప్రత్యేక ప్రార్థనల అనంతరం పార్టీ మైనార్టీ సోదరులతో కలిసి ముస్లిం సోదరులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా మైనార్టీ సోదరులు మాట్లాడుతూ రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో కూటమి పార్టీ తరపున విజయం సాధించేందుకు తమ మద్దతు ఎప్పుడు ఉంటుందని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# టీడీపీ మైనార్టీ యువ నాయకుడు గౌస్ బాబా జన్మదిన వేడుకలు

వేంపల్లె అక్టోబర్ 23 (కదిలించే వార్త):



టీడీపీ ముస్లిం మైనార్టీ యువ నాయకుడు ఎస్. గౌస్ బాబా అలియాస్ మొండోడు గౌస్ జన్మదిన వేడుకలను శుక్రవారం వేంపల్లెలో ఘనంగా నిర్వహించారు. టీడీపీ నాయకుడు దేవర్ల చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆయన కార్యాలయంలో ఈ వేడుకలు జరిగాయి.ఈ సందర్భంగా గౌస్ బాబాకు నాయకులు, కార్యకర్తలు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి, ఆయన ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. వేడుకల్లో టీడీపీ నాయకులు, మైనార్టీ యువకులు, అభిమానులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో గంగరాజు, గంగాధర్, సెట్, మెకానిక్ భాష, తాజ్,అల్తాఫ్, రాహుల్, మెకానిక్ బాబ్జాన్, సంధాని, కోనేటి చంద్ర, తక్కల షరీఫ్, మహేష్, జిలాన్ తదితర టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మేయర్ అభ్యర్థి జేబీ శ్రీనివాస్ కి వార్డుల్లో స్వాగతం పలికిన ప్రజలు

తిరుపతి కదిలించే వార్త 23 అక్టోబర్



తిరుపతి మేయర్ అభ్యర్థి జేబీ శ్రీనివాస్ తో కలిసి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మరియు రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ జి. నరసింహ యాదవ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. డివిజన్ల కార్పొరేటర్ అభ్యర్థులు ఆర్సీ మునికృష్ణ , ఆర్పీ శ్రీనివాసులు, శ్రీమతి సంధ్య , నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయా డివిజన్లలో పర్యటించారు. ప్రతి ఇంటికి వెళ్లి కరపత్రాలను అందజేస్తూ, కూటమి ప్రభుత్వం "చెప్పాం.. చేస్తున్నాం" అంటూ ప్రజలకు అందించిన సంక్షేమం, అభివృద్ధిని వివరించారు. ప్రతి ఓటరు తమ అమూల్యమైన ఓటును సైకిల్ గుర్తుపై వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ ముందుకు సాగారు. ఓటర్లు బ్రహ్మరథం పట్టారు. ప్రతి వార్డులో టిడిపి నాయకులు జనసేన బిజెపి నాయకులు పాల్గొన్నారు

# టిడిపి మండల అధ్యక్షుడు నగిరి భైరవపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

-బలిజ, కాపు ఉద్యమ నేత సమతం రాము

కడప అక్టోబర్ 23 కదిలించే వార్త




బద్వేల్ నియోజకవర్గంలోని పోరుమామిళ్ల మండల టిడిపి అధ్యక్షుడు నగిరి భైరవపై రవి నాయుడు దాడి చేయడాన్ని బలిజ, కాపు ఉద్యమ నేత సమతం రాము తీవ్రంగా ఖండించారు. శుక్రవారం సందర్భంగా కడప నగరం తన కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ఈ ఘటనకు నిరసనగా టిడిపి నాయకులు రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేపట్టారు. సాధనాకారి రంతు, ఇతర టిడిపి నాయకులు దాడిని ఖండిస్తూ నిరసన వ్యక్తం చేశారు. పార్టీ మండల అధ్యక్షుడిపై దాడి చేయడం దుశ్చర్యమని వారు పేర్కొన్నారు. ఈ ఘటనపై సంబంధిత అధికారులు స్పందించి పూర్తిస్థాయిలో విచారణ జరిపి, బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని సమతం రాము డిమాండ్ చేశారు. ఒకే పార్టీలో ఉంటూ బలిజ సామాజిక వర్గాలను ఎదగనీయకుండా చేస్తే, ఏ పార్టీ అయినా రాబోయే ఎన్నికల్లో మూల్యం చెల్లించక తప్పదని ఆయన హెచ్చరించారు. ఈ నిరసనతో పోరుమామిళ్లలో రాజకీయ వాతావరణం వేడెక్కిందన్నారు.

# ఈటీవీ రిపోర్టర్ సుందర్‌పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

-బీజేపీ యువ నాయకుడు చాగలమర్రి ఓబులేష్

కడప అక్టోబర్ 23 కదిలించే వార్త



నామినేషన్ కేంద్రం వద్ద ఈటీవీ రిపోర్టర్ సుందర్‌పై దాడి చేసి, ఆయన సెల్‌ఫోన్ లాక్కోవడాన్ని బీజేపీ యువ నాయకుడు చాగలమర్రి ఓబులేష్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఏవైనా అభ్యంతరాలు ఉంటే చర్చల ద్వారా పరిష్కరించుకోవాలే తప్ప, మీడియా ప్రతినిధులపై దాడులకు పాల్పడటం సరైన పద్ధతి కాదన్నారు. జర్నలిస్టులు ప్రజలకు, అధికారులకు మధ్య వారధిగా ఉంటూ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువస్తారని పేర్కొన్నారు. మీడియా స్వేచ్ఛకు భంగం కలిగించే ఇలాంటి ఘటనలను ఉన్నతాధికారులు తీవ్రంగా పరిగణించి, బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని ఓబులేష్ కోరారు.

# ఈటీవీ రిపోర్టర్ సుందర్‌పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

-జర్నలిస్టులపై దాడులకు పాల్పడితే సహించేది లేదు: ఉప్పు శ్రీకాంత్






కడప అక్టోబర్ 23 కదిలించే వార్త

నామినేషన్ కేంద్రం వద్ద ఈటీవీ రిపోర్టర్ సుందర్‌పై దాడి చేసి, సెల్‌ఫోన్ లాక్కోవడాన్ని ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ కడప జిల్లా అధ్యక్షుడు ఉప్పు శ్రీకాంత్ తీవ్రంగా ఖండించారు. విధి నిర్వహణలో ఉన్న జర్నలిస్టులపై దాడులు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని పేర్కొన్నారు. ఈ ఘటనను నిరసిస్తూ ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ ఆధ్వర్యంలో జిల్లా వరిష్ట్ కార్యాలయం ఎదుట జర్నలిస్టులు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు పాల్గొని దాడికి నిరసన తెలిపారు. జర్నలిస్టులపై దాడులను సహించేది లేదని సంఘం నాయకులు స్పష్టం చేశారు. దాడికి పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని డీఐజీ కోయ ప్రవీణ్ హామీ ఇవ్వడంతో జర్నలిస్టులు ధర్నాను విరమించారు. జర్నలిస్టులకు రక్షణ కల్పించి, స్వేచ్ఛగా విధులు నిర్వహించే వాతావరణం కల్పించాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు బండారు కిషోర్, దుర్గ, శ్రీనివాసులు మౌలా కృష్ణమూర్తి సురేష్ ఓబులేష్ జైపాల్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# కడప ప్రాంత మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ అధ్యక్షుడిగా సగినాల శ్రీనివాసులు ఏకగ్రీవ ఎన్నిక

కడప,అక్టోబర్. 23 కదిలించే వార్త



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ప్రజా రవాణా విభాగం) జాతీయ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ కడప ప్రాంత అధ్యక్షుడిగా సగినాల శ్రీనివాసులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం కడపలో నిర్వహించిన అసోసియేషన్ ప్రాంతీయ సమావేశానికి జిల్లా వ్యాప్తంగా వివిధ డిపోలకు చెందిన సంఘ నాయకులు హాజరయ్యారు. ఈ సమావేశానికి పరిశీలకులుగా రాష్ట్ర ఉపాధ్యక్షులు భాస్కర్ నాయుడు, పి.వి. శివారెడ్డి పాల్గొన్నారు. ప్రస్తుతం కడప డిపో కార్యదర్శిగా పనిచేస్తున్న సగినాల శ్రీనివాసులును కడప ప్రాంత అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పలువురు సంఘ నాయకులు నూతన అధ్యక్షుడు సగినాల శ్రీనివాసులుకు హృదయపూర్వక శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు. సంఘంలోని ఉద్యోగుల సమన్వయ పరిష్కారానికి, వారి సంక్షేమానికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ఉద్యోగుల హక్కుల పరిరక్షణతో పాటు సంఘ అభివృద్ధికి తన వంతు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ కార్యదర్శి పి. సుధాకర్, నాగముని, వివిధ డిపోల అధ్యక్షులు, కార్యదర్శులు, ఇతర సంఘ నాయకులు పాల్గొన్నారు.

# ఎంపీటీసీ అభ్యర్థుల నామినేషన్ల ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది






-కడప ఆర్డీవో మురళి నామినేషన్ కేంద్రాన్ని పరిశీలన

-అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు

కమలాపురం కదిలించే వార్త అక్టోబర్ 23

కమలాపురం ఎంపీడీవో కార్యాలయంలో మూడో రోజు శుక్రవారం కట్టుదిట్టమైన ఏర్పాట్ల మధ్య ఎంపీటీసీ అభ్యర్థుల నామినేషన్ల ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. నాలుగు నామినేషన్లు దాఖలు చేయగా అందులో ఒకటి వైకాపా, మూడు స్వతంత్ర అభ్యర్థులు నామినేషన్లు వేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా సీఐ మోహన్ వర్యవేక్షణలో, ఎస్సై శ్రీనివాసుల ఆధ్వర్యంలో స్పెషల్ పార్టీ పోలీసులు, స్థానిక పోలీసులు బందోబస్తు నిర్వహించారు. అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. కడప ఆర్డీవో మురళి నామినేషన్ కేంద్రాన్ని పరిశీలించారు. అధికారులు, పోలీసులకు పలు సూచనలు, సలహాలు చేశారు. మండలంలో 9 ఎంపీటీసీ స్థానాలు ఉండగా అందులో చదిపిరాళ్ల ఎంపీటీసీ స్థానానికి సంబంధించి కోర్టులో కేసు నడుస్తున్న 8 ఎంపీటీసీ స్థానాలకు మాత్రం అధికారులు నామినేషన్ల స్వీకరణ చేపట్టారు. మూడు రోజులకు గాను మొత్తం 26 మంది అభ్యర్థులు తమ నామినేషన్లు వేసినట్లు అధికారులు తెలిపారు.

# గండేపల్లి జెడ్పిటిసి జనసేన అభ్యర్థి మంగిన గనిలక్ష్మి శ్రీనివాస్ నామినేషన్ కు భారీ ర్యాలీ

-ఎమ్మెల్యే నెహ్రూను మర్యాదపూర్వకంగా కలిసిన జెడ్పిటిసి అభ్యర్థి గని లక్ష్మి శ్రీనివాస్

జగ్గంపేట అక్టోబర్ 23 (కదిలించే వార్త) :





గండేపల్లి మండలం జెడ్పిటిసి స్థానానికి జనసేన పార్టీ అభ్యర్థిగా పవన్ కళ్యాణ్, జ్యోతుల నెహ్రూ, తుమ్మలపల్లి రమేష్ బలపరిచిన మంగిన గనిలక్ష్మి శ్రీనివాస్ బరిలో నిలిచారు.శుక్రవారం స్థానిక రావులమ్మ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయానికి జగ్గంపేట నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ తో కలిసి భారీ ర్యాలీగా తరలివచ్చారు. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూను మర్యాద పూర్వకంగా కలిసి ఆశీస్సులు తీసుకున్నారు.అనంతరం ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ, జగ్గంపేట నియోజకవర్గంలో గండేపల్లి మండల జెడ్పిటిసి స్థానాన్ని కూటమిలో భాగంగా జనసేన పార్టీకి కేటాయించడం జరిగిందని, అభ్యర్థి గనిలక్ష్మి శ్రీనివాస్ విజయానికి టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులు కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రజలందరూ అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు.తుమ్మలవల్లి రమేష్ మాట్లాడుతూ, గండేపల్లి మండలంలో యువతలో మంచి గుర్తింపు ఉన్న గనిలక్ష్మి శ్రీనివాస్ ను అభ్యర్థిగా ప్రతిపాదించగానే పార్టీ అధిష్టానం ఆమోదించిందని చెప్పారు.అభ్యర్థి గనిలక్ష్మి శ్రీనివాస్ మాట్లాడుతూ, తనకు అవకాశం ఇచ్చిన పవన్ కళ్యాణ్, జ్యోతుల నెహ్రూ, తుమ్మలపల్లి రమేష్ నమ్మకాన్ని నిలబెడతానని, అఖండ మెజార్టీతో గెలిచి పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా గండేపల్లి మండల అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.నామినేషన్ కు బయలుదేరిన అభ్యర్థి వెంట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కొద్దిదూరం ర్యాలీలో పాల్గొని సంఘీభావం తెలిపారు.

# జగ్గంపేట లో అర్ ఎస్ కే డాష్ బోర్డు పై శిక్షణాకార్యక్రమం

జగ్గంపేట అక్టోబర్ 22 (కదిలించే వార్త ):






జగ్గంపేట లో జిల్లా సంయుక్త వ్యవసాయ సంచాలకులు వి టి రామారావు ఆదేశాల మేరకు పెద్దాపురం జగ్గంపేట సబ్ డివిజన్లకు గ్రామ వ్యవసాయ సహాయకులు, గ్రామ ఉద్యాన సహాయకులకు వ్యవసాయ శాఖ కొత్తగా తీసుకువచ్చిన డాష్ బోర్డు మీద శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో డాష్ బోర్డు యాప్ గురించి వివరించి వారి చేత యాప్ ను ఇన్స్టాల్ చేయించి ఎలా ఉపయోగించాలో తెలియపరిచారు.ఈ సందర్భంగా వి.టి.రామారావు మాట్లాడుతూ ఈ యాప్ ఆధారంగానే అన్ని ఉపయోగాలు ఉంటాయని తెలిపారు.ముఖ్యంగా వరిలో ధాన్యం కొనుగోలు చేసుకోవాలంటే ఈ యాప్ తప్పనిసరి అని అంతేకాకుండా ఈ కేవైసీ కూడా వేసినట్లయితేనే వారు సక్రమంగా ధాన్యమును ప్రభుత్వ కొనుగోలు కేంద్రం ద్వారా పంపించడానికి వీలుంటుందని తెలిపారు. ఇందులో ఏ ఒక్క రైతుని మినహాయించకుండా ప్రతి రైతుని ఈ పంటను తీసుకురావాలని సూచించారు.ధాన్యం కొనుగోలు సంబంధించి వెహికల్స్ రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకుంటే దానిని తోలుకునేటప్పుడు ఎటువంటి ఇబ్బంది ఉండదని ఆదేశాలు ఇచ్చారు. అంతేగాక పంట కోత ప్రయోగాలు సంబంధించి పత్రాలను త్వరితగతిన ఆన్లైన్ చేసి పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు, జగ్గంపేట జి శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారి జగ్గంపేట ఎస్ నరసింహం,పెద్దాపురం మండల వ్యవసాయ అధికారి సంజయ్,ఆరు మండలాల వ్యవసాయ విస్తరణ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# 1వ వార్డుల్లో మంత్రి సత్యకుమార్ యాదవ్ సతీమణి త్రివేణి ఎన్నికల ప్రచారం



-గుడ్‌సెట్ కొట్టాల్లో త్రివేణి ఎన్నికల ప్రచారం.. ఎన్డీఏ అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి

-1వ వార్డు బీజేపీ అభ్యర్థి సాకే లక్ష్మీదేవికి మద్దతుగా ఇంటింటి ప్రచారం..

-చైర్మన్ అభ్యర్థి పలిశే సుధాకర్ విజయానికి సహకరించాలని ప్రజలకు పిలుపునిచ్చిన త్రివేణి

ధర్మవరం, కదిలించే వార్త, అక్టోబరు 23:--





ధర్మవరం మున్సిపల్ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ఎన్నికల ప్రచారం ముమ్మరంగా సాగుతోంది. ఇందులో భాగంగా రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్యాశాఖ మంత్రి, ధర్మవరం శాసనసభ్యులు సత్యకుమార్ యాదవ్ సతీమణి త్రివేణి శుక్రవారం సాయంత్రం ధర్మవరం పట్టణంలోని 1వ వార్డు గుడ్‌సెట్ కొట్టాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీజేపీ అభ్యర్థి సాకే లక్ష్మీదేవితో పాటు ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆమె వార్డులో పర్యటించి స్థానిక ప్రజలను కలుసుకున్నారు. లిలిప్రజల వద్దకు వెళ్లి మద్దతు కోరిన త్రివేణి... గుడ్‌సెట్ కొట్టాల్లో ప్రజలను కలుసుకున్న త్రివేణి 1వ వార్డు బీజేపీ అభ్యర్థి సాకే లక్ష్మీదేవిని కమలం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తెలుసుకొని, వార్డు అభివృద్ధికి కృషి చేసే నాయకత్వానికి ప్రజలు మద్దతు ఇవ్వాలని కోరారు. వార్డు ప్రజల ఆదరణతో సాకే లక్ష్మీదేవి విజయం సాధించేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆమె పిలుపునిచ్చారు. లిలిచైర్మన్ అభ్యర్థి వరిశే సుధాకర్‌కు మద్దతివ్వండి.... ధర్మవరం మున్సిపాలిటీ చైర్మన్ పదవికి ఎన్డీఏ కూటమి తరఫున పోటీ చేస్తున్న వరిశే సుధాకర్ గారిని సైకిల్ గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని త్రివేణి గారు ప్రజలను కోరారు. వార్డు స్థాయిలో కౌన్సిలర్ అభ్యర్థుల విజయంతో పాటు మున్సిపాలిటీ స్థాయిలో ఎన్డీఏ కూటమికి ప్రజల మద్దతు లభించాలని, పట్టణ అభివృద్ధికి కూటమి అభ్యర్థులకు అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. ఎన్డీఏ నాయకులు, కార్యకర్తల భాగస్వామ్యంతో ఈ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో టీడీపీ నాయకులు రాళ్లపల్లి షరీఫ్, సాకే ఓబిలేసు, పోతలయ్య, లింగమయ్య, ఖాదర్ బాషా, జనసేన నాయకులు విజయ్, రాములప్ప తదితర ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలపై పరిటాల శ్రీరామ్ వ్యూహాత్మక అడుగులు



-జిల్లాలో ముఖ్య నేతలతో వరుస భేటీలు

-ఎంపీ రాజుతో కలిసి పుట్టపర్తి పార్టీ కార్యాలయంలో ముఖ్యనేతలతో చర్చలు

-మాజీ మంత్రి పల్లెతో మర్యాదపూర్వక భేటీ

-వరిటాల ఘాట్ వద్ద తండ్రి రవీంద్రకు ఘన నివాళి

రాప్తాడు నియోజకవర్గం, కదిలించే వార్త, అక్టోబర్ 23:





శ్రీ సత్యసాయి జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలపై ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి వరిటాల శ్రీరామ్ వ్యూహాత్మకంగా ముందుకెళ్తున్నారు. నల్లచెరువు జడ్పీటీసీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన అనంతరం కూటమి యువనేత వరిటాల శ్రీరామ్ జిల్లావ్యాప్తంగా తన రాజకీయ పర్యటనలను ముమ్మరం చేశారు. ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా జిల్లాలోని ముఖ్య నేతలందరినీ వరుసగా కలుస్తూ సరికొత్త వ్యూహాలకు పదును పెడుతున్నారు. ఇందులో భాగంగా నామినేషన్ ప్రక్రియ ముగిసిన వెంటనే టీడీపీ జిల్లా అధ్యక్షుడు ఎం.ఎస్. రాజుతో కలిసి వరిటాల శ్రీరామ్ పుట్టపర్తిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి వెళ్లారు. అక్కడ నియోజకవర్గ పరిధిలోని ముఖ్య నేతలు, కూటమి శ్రేణులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి క్లీన్ స్వీప్ దిశగా ఎలాంటి వ్యూహాత్మక చర్యలు తీసుకోవాలో, క్యాడర్‌ను ఎలా సమన్వయం చేసుకోవాలో ఈ సందర్భంగా సుదీర్ఘంగా చర్చించారు. అక్కడి నుంచి నేరుగా పుట్టపర్తిలోనే ఉన్న మాజీ మంత్రి, సీనియర్ నేత పల్లె రఘునాథ్ రెడ్డి నివాసానికి వెళ్లి ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. తాను జడ్పీటీసీ అభ్యర్థిగా నామినేషన్ వేసిన విషయాన్ని పల్లె రఘునాథ్ రెడ్డికి, పల్లె సింధూర రెడ్డి గారికి తెలియజేస్తూ ప్రస్తుత రాజకీయ సమీకరణాలు, స్థానిక పోరులో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు. అనంతరం పరిటాల శ్రీరామ్ నేరుగా తన స్వగ్రామమైన రామగిరి మండలం వెంకటాపురానికి చేరుకున్నారు. అక్కడ ఇలవేల్పు ఎల్లమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం, పరిటాల రవీంద్ర స్మారక చిహ్నమైన 'పరిటాల ఘాట్' వద్దకు వెళ్లి శ్రద్ధాంజలి ఘటించారు. తండ్రి సమాధిపై పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులర్పించిన శ్రీరామ్.. కాసేపు అక్కడే గడిపారు. శ్రీరామ్ వరుస భేటీలతో ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా కూటమి క్యాడర్‌లో సరికొత్త ఉత్సాహం వ్యక్తమవుతోంది.

# నల్లచెరువు జడ్పీటీసీగా పరిటాల శ్రీరామ్ నామినేషన్

-జిల్లాలో సరికొత్త రాజకీయ పరిణామం

-ఎమ్మెల్యేలు కందికుంట, ఎంఎస్ రాజుతో కలిసి శ్రీరామ్ నామినేషన్

-స్థానిక సంస్థల ఎన్నికల్లో క్లీన్ స్వీప్ చేస్తామన్న శ్రీరామ్

-గతంలో లాగా దౌర్జన్యాలు లేవు.. స్వేచ్ఛగా నామినేషన్లు జరుగుతున్నాయన్న శ్రీరామ్

ధర్మవరం నియోజకవర్గం, కదిలించే వార్త, అక్టోబర్ 23:



శ్రీ సత్యసాయి జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల వేళ సరికొత్త రాజకీయాలు తెరపైకి వచ్చాయి. ఎవరూ ఊహించని విధంగా ధర్మవరం నియోజకవర్గ తెదేపా ఇన్ ఛార్జి వరిటాల శ్రీరామ్, కదిరి నియోజకవర్గంలోని నల్లచెరువు జడ్పీటీసీ స్థానానికి నామినేషన్ దాఖలు చేశారు. శ్రీ సత్యసాయి జిల్లా కొత్తచెరువులోని జిల్లా పరిషత్ కార్యాలయంలో ఎలాంటి హడావుడి లేకుండా, అత్యంత సాదాసీదాగా ఆయన ఈ నామినేషన్ ప్రక్రియను పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో పరిటాల శ్రీరామ్ వెంట కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్, టీడీపీ జిల్లా అధ్యక్షుడు ఎం.ఎస్. రాజు తదితరులు పాల్గొన్నారు. నామినేషన్ దాఖలు చేసిన అనంతరం వరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ ఈ స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థులు మున్సిపల్, జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాల్లో అన్ని చోట్లా క్లీన్ స్వీప్ చేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో లాగా దౌర్జన్యాలు, బెదిరింపులు, దాడులు ఇప్పుడు లేవని స్పష్టం చేశారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో ఎన్నికల ప్రక్రియ అత్యంత ప్రశాంతంగా జరుగుతోందని, ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా నామినేషన్లు వేసుకునే అనుకూల వాతావరణం ఉందని చెప్పారు. ప్రజాస్వామ్యబద్ధంగా అర్హులైన ప్రతి ఒక్కరితోనూ నామినేషన్లు వేయించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టమైన సూచనలు చేశారని శ్రీరామ్ గుర్తుచేశారు. సీఎం ఆదేశాల ప్రకారమే ఇవాళ తమతో పాటు ఇండిపెండెంట్లు, అన్ని రాజకీయ పార్టీల వారు ఎటువంటి భయం లేకుండా స్వేచ్ఛగా నామినేషన్లు వేశారని తెలిపారు. గత మూడు రోజులుగా ఈ నామినేషన్ల ప్రక్రియ అంతా ప్రశాంతంగా సాగిందన్నారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో చేపడుతున్న సంక్షేమం, ప్రగతిని చూసి ప్రజలు కచ్చితంగా తమ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపిస్తారని పరిటాల శ్రీరామ్ అన్నారు. పరిటాల శ్రీరామ్ జడ్పీటీసీ అభ్యర్థిగా బరిలోకి దిగడంతో ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా కూటమి శ్రేణుల్లో సరికొత్త ఉత్సాహం కనిపించింది...

# ధర్మవరంలో బీజేపీ అభ్యర్థులకు మద్దతుగా మంత్రి సత్యకుమార్ యాదవ్ సతీమణి త్రివేణి ఎన్నికల ప్రచారం







-46, 16, 19వ వార్డుల్లో మంత్రి సత్యకుమార్ యాదవ్ సతీమణి త్రివేణి ఎన్నికల ప్రచారం

-కమలం గుర్తుకు ఓటు వేసి బీజేపీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించండి..

-సైకిల్ గుర్తుపై ఓటు వేసి ఎన్డీఏ చైర్మన్ అభ్యర్థి పరిశే సుధాకర్‌ను భారీ మెజారిటీతో గెలిపించండి...

-బీజేపీ అభ్యర్థులతో కలిసి వార్డుల్లో పర్యటించి ఓట్లు అభ్యర్థించిన త్రివేణి....

ధర్మవరం, కదిలించే వార్త, అక్టోబరు 23:--

ధర్మవరం మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఎన్డీఏ కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ఎన్నికల ప్రచారం కొనసాగుతోంది. ఇందులో భాగంగా రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్యాశాఖ మంత్రి, ధర్మవరం శాసనసభ్యులు సత్యకుమార్ యాదవ్ గారి సతీమణి త్రివేణి శుక్రవారం ఉదయం ధర్మవరం పట్టణంలోని వలు వార్డుల్లో ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. బీజేపీ తరఫున పోటీ చేస్తున్న 46వ వార్డు అభ్యర్థి జింకా భారతి, 16వ వార్డు అభ్యర్థి కృష్ణాపురం రజియా బేగం, 19వ వార్డు అభ్యర్థి గుండా పద్మావతి లతో కలిసి ఆయా వార్డుల్లో ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకున్నారు. ఈ సందర్భంగా త్రివేణి ఆయా వార్డుల ప్రజలతో మాట్లాడి, బీజేపీ అభ్యర్థులను కమలం గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తెలుసుకొని, వార్డుల అభివృద్ధికి కృషి చేసే అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ధర్మవరం పట్టణ అభివృద్ధి, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన, స్థానిక సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తూ ఎన్డీఏ కూటమి అభ్యర్థులకు ప్రజలు తమ మద్దతు తెలపాలని కోరారు. అదేవిధంగా ధర్మవరం మున్సిపల్ చైర్మన్ పదవికి ఎన్డీఏ కూటమి తరఫున పోటీ చేస్తున్న పరిశే సుధాకర్ ని సైకిల్ గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని త్రివేణి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మున్సిపాలిటీ అభివృద్ధి కోసం ఎన్డీఏ కూటమి అభ్యర్థులకు ప్రజలు అండగా నిలిచి, ఎన్నికల్లో విజయాన్ని అందించాలని ఆమె కోరారు.



# రెడ్ బుక్ రాజ్యాంగానికి నిదర్శనం స్థానిక సంస్థల ఎన్నికలలో దౌర్జన్యాలు?







-వైసీపీ అభ్యర్థులను గెలిపించండి

-మాజీ మేయర్ మహమ్మద్ వసీం

అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 23:

రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగం పక్కన పెట్టి రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారనడానికి నిదర్శనం స్థానిక సంస్థల ఎన్నికలలో దౌర్జన్యంగా నామినేషన్ లు అడ్డుకోవడమేనని మాజీ మేయర్ మహమ్మద్ వసీం విమర్శించారు. నగరంలోని 46వ డివిజన్ పరిధిలో వైసీపీ కార్పొరేటర్ అభ్యర్థి షేక్ ఖాజా తో కలసి మాజీ మేయర్ మహమ్మద్ వసీం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి వైసీపీ కార్పొరేటర్ అభ్యర్థి షేక్ ఖాజా తోపాటు మేయర్ అభ్యర్థి చిట్టూరి రమేష్ లకు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ప్రజాస్వామ్యంను కలరాస్తున్నారని మండిపడ్డారు. 40 ఏళ్ళ రాజకీయ అనుభవం,4 సార్లు ముఖ్యమంత్రి అని చెప్పుకునే చంద్రబాబు నాయుడు పాలనలో దారుణ పరిస్థితులు నెలకొంటున్నాయని మహిళలను కూడా నామినేషన్ లు వేయకుండా అడ్డుకుంటున్నారని విమర్శించారు. ఓటమి భయంతోనే స్థానిక సంస్థల ఎన్నికలను అడ్డుకుంటున్నారని పోలీసులు కూడా వారికి సహకరిస్తున్నారని విమర్శించారు. అనంతపురం నగరంలో ఒక సీనియర్ వైసీపీ నాయకులు ఎన్నికల్లో పోటీ చేస్తూ .మైక్ పర్మిషన్ కోసం వెళ్తే ఒక సిఐ అతనిని బెదిరిస్తూ 3,4 కంటే ఎక్కువగా ప్రచారం చేయొద్దు, ఎక్కువ చేస్తే లోపల వేస్తా అంటూ బెదిరించడం సమంజసం కాదని, ఇలాంటి వాటిపై జిల్లా ఎస్పి దృష్టి సారించాలని ఆయన సూచించారు. 46 వ డివిజన్ వరిధిలో తాను మేయర్ గా ఉన్న సమయంలో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేశామని ,మరోమారు వైసీపీ కి ఓటు వేసి గెలిపిస్తే మరింత అభివృద్ధి సాగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

# గ్రామీణ క్రికెట్ ప్రతిభకు ఆర్డీటీ ప్రోత్సాహం







-నేడు అనంత క్రీడా గ్రామంలో ప్రారంభమైన టాలెంట్ హంట్ రెండో దశ..

-మడకశిర, హిందూపురం, పెనుకొండ, పుట్టపర్తి క్రీడాకారుల హాజరు

-మచ్చా రామలింగారెడ్డి చైర్మన్స్ క్రికెట్ డెవలప్మెంట్ ఆర్డిటీ

అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 23 :

అనంతపురం జిల్లాలో ప్రతిభ ఉన్న యువ క్రికెటర్లను గుర్తించి ప్రోత్సహించాలన్న లక్ష్యంతోగ్రామీణ ప్రాంతాల్లో దాగి ఉన్న క్రికెట్ ప్రతిభను వెలికితీసి, వారికి మెరుగైన అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ (=ణు) మంచో ఫెర్రర్ ప్రత్యేక చొరవ చూపి నూతన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని యువ క్రికెటర్లందరూ ఉపయోగించుకోవాలని మచ్చా రామలింగారెడ్డి చైర్మన్ ఆర్డిటి క్రికెట్ డెవలప్మెంట్ కమిటీ పిలుపునిచ్చారుఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ టాలెంట్ హంట్ రెండో దశ నేడు ఆర్డిటి క్రీడా మైదానంలో ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్డిటి క్రికెట్ డెవలప్మెంట్ కమిటీ చైర్మన్ మచ్చా రామలింగారెడ్డి పాల్గొన్నారు.. ఈ సందర్భంగా మచ్చా రామలింగారెడ్డి మాట్లాడుతూ రెండో దశలో భాగంగా మడకశిర, హిందూపురం, పెనుకొండ, పుట్టపర్తి ప్రాంతాలకు చెందిన క్రీడాకారులు 91 మంది పాల్గొన్నారు. క్రీడాకారుల బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్ నైపుణ్యాలను ఎంపిక కమిటీ సభ్యులు, కోచ్‌లు వరిశీలించి మూడోదశ సెలక్షన్కు ఎంపిక చేస్తారని తెలిపారు ప్రతిభను గుర్తించి సరైన శిక్షణ అందించడం ద్వారా భవిష్యత్‌లో ఉమ్మడి అనంతపురం జిల్లా నుంచి జిల్లా, రాష్ట్ర స్థాయిలో రాణించే క్రీడాకారులను తీర్చిదిద్దడమే టాలెంట్ హంట్ ప్రధాన ఉద్దేశమని మచ్చ రామలింగారెడ్డి అన్నారు. రెండో దశలో ఎంపికైన ప్రతిభావంతులకు తదుపరి శిక్షణ, ఎంపిక ప్రక్రియలో అవకాశం కల్పించనున్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్, కోఆర్డినేటర్ ప్రవీణ్, సెలెక్టర్లు ప్రదీప్, విజయరాజు, యోగానంద కోచ్ లు ఎస్.ఎల్.ఎన్ ప్రసాద్, హరినాథ్ రెడ్డి, మోహన్, రాజశేఖర్,, విజయ్, సల్మాన్ పాల్గొన్నారు.

# ప్రచారంలో దూకుడు పెంచిన ఎమ్మెల్యే దగ్గుపాటి





-కూటమి అభ్యర్థుల తరపున విస్తృతంగా ప్రచారం

-ప్రచారంలో పాల్గొన్న మేయర్ అభ్యర్థి రాజేష్ సతీమణి స్నేహలత, అభ్యర్థులు

-గత రెండున్నరేళ్లుగా మేము చేసిన అభివృద్ధే మా నినాదం..

ఎమ్మెల్యే దగ్గుపాటి

-గొడ్డలి పార్టీ ఎన్నికలు జరగకూడదని కుట్రలు చేస్తోందన్న దగ్గుపాటి

అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 23:

జగన్ రెడ్డి నేతృత్వంలోని వైసీపీ గొడ్డలి పార్టీ గత ఐదేళ్ల పాలనలో ఎక్కడా ఎలాంటి అభివృద్ధి చేయకుండా, ఇప్పుడు ఎన్నికలు జరగకుండా కుట్రలు చేస్తోందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కూటమి అభ్యర్థుల తరుపున ఆయన ఎన్నికల ప్రచారంలో దూకుడు పెంచారు. శుక్రవారం రోజు నగరంలోని పలు ప్రాంతాల్లో ఆయన విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. మేయర్ అభ్యర్థి రాజేష్ సతీమణి స్నేహలతతో కలిసి 9వ డివిజన్ టిడిపి కార్పొరేటర్ అభ్యర్థి నాగరత్న, 10వ డివిజన్ అభ్యర్థి రెడ్డిశ్వరి, 11వ డివిజన్ అభ్యర్థి కంఠాదేవి, 14వ డివిజన్ అనసూయమ్మల తరపున కాలనీల్లో ఇంటింటికీ తిరుగుతూ ఓట్లు అభ్యర్థించారు. జగన్ ప్రభుత్వ వైఫల్యాలను, కూటమి సాధించిన ప్రగతిని ప్రజలకు వివరించారు.మా కాలనీల్లో అనేక సమస్యలు పరిష్కారమయ్యాయని ప్రజలే స్వచ్ఛందంగా ముందుకు వచ్చి కూటమికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ గత ఐదేళ్ల దుర్మార్గపు పాలనలో ఎక్కడా ఎలాంటి అభివృద్ధి చేయని జగన్ పార్టీ, ఇప్పుడు ఓటమి భయంతో ఎన్నికల ప్రక్రియను అడ్డుకోవాలని చూస్తోందన్నారు. ఎన్నికల్లో ఉద్దేశపూర్వకంగా ఘర్షణ వాతావరణం సృష్టించడమే కాకుండా, పోలింగ్ జరగకుండా న్యాయవరమైన, రాజకీయపరమైన కుట్రలు చేస్తోందన్నారు. కానీ ఎన్నికల కమిషన్ నవంబర్ 1వ తేదీన ఎన్నికలు నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేసింది, ప్రజలు ఓటు ద్వారా జగన్ కు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. గత రెండున్నరేళ్లుగా కూటమి ప్రభుత్వం చేసిన ప్రజాహిత కార్యక్రమాలు, మౌలిక వసతుల కల్పనే మా నినాదమన్నారు. గత 25 ఏళ్లుగా ఏ ప్రభుత్వాలు పట్టించుకోని స్థానిక కాలనీల సమస్యలను సైతం మేము అధికారంలోకి వచ్చిన స్వల్ప కాలంలోనే పరిష్కరించామన్నారు. ప్రజలంతా ఆలోచించి కూటమి అభ్యర్థులకు ఓటు వేస్తేనే డివిజన్ల వారీగా సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ముఖ్యంగా ఇక్కడ బీజేపీ మేయర్ అభ్యర్థి అజేష్ గెలిస్తే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో దశాబ్దాలుగా వేధిస్తున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్యను కచ్చితంగా పరిష్కరించి తీరుతామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నగర అధ్యక్షుడు సుధాకర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ అహ్మద్, టిడిపి నాయకులు కుంచపు వెంకటేష్, సుంకన్న, గుర్రం నాగభూషణం, రాప్తాడు రంగా తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పలపాడు ఎంపీటీసీగా జనసేన అభ్యర్థి

## మేడిబోయిన శివరామకృష్ణ నామినేషన్ దాఖలు



గండేపల్లి అక్టోబర్ 23 (కదిలించే వార్త):

గండేపల్లి మండలం ఉప్పలపాడు ఎంపీటీసీ అభ్యర్థిగా కూటమి నాయకులు బలపరిచిన జనసేన పార్టీ అభ్యర్థి మేడిబోయిన శివ రామకృష్ణ శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో నామినేషన్ల ప్రక్రియ కొనసాగుతున్న క్రమంలో నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారులకు సమర్పించారు.గ్రామంలోని సమస్యలను పరిష్కరించడంతో పాటు గ్రామ అభివృద్ధి, మౌలిక వసతుల మెరుగుదల, సంక్షేమ కార్యక్రమాల కోసం కృషి చేస్తానని,శివరామకృష్ణ తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మేడిబోయిన శ్రీను,నుబ్బయంపేట టిడిపి నాయకులు బొండా శ్రీను,అడబాల సత్తిబాబు, అడబాల పెద్దకాపు కూటమి నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

# జడ్పీటీసీ అభ్యర్థిగా నామినేషన్ వేసిన పరిటాల శ్రీరామ్



-కదిరి నియోజకవర్గం, నల్లచెరువు, కదిలించే వార్త, అక్టోబర్ 23 :

అనూహ్యంగా కదిరి నియోజకవర్గం, నల్లచెరువు జడ్పిటిసి అభ్యర్థిగా నామినేషన్ ఇవాళ శ్రీ సత్యసాయి జిల్లా, జిల్లా పరిషత్ కార్యాలయంలో (కొత్తచెరువు) నామినేషన్ వేసిన శ్రీరామ్ శ్రీరామ్ వెంట కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకట ప్రసాద్, జిల్లా అధ్యక్షుడు ఎం.ఎస్ రాజు. ఎలాంటి హడావుడి లేకుండా నామినేషన్ దాఖలు చేసిన శ్రీరామ్

# మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా

-జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, మాజీ మేయర్ వసీం







అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 23 :

అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పాతూరులో గల 'జంగాల పల్లి మసీదు' సమీపంలో వైయస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, మాజీ మేయర్ వసీం లు మైనార్టీ ముఖ్య నాయకులు లతో కలిసి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైయస్సార్ సీపీ మేయర్ అభ్యర్థి రమేష్ గౌడ్, కార్పొరేటర్ అభ్యర్థులను గెలిపించాల్సినదిగా అభ్యర్థించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి హయాంలో ముస్లిం మైనార్టీలకు జరిగిన మేలును వివరించారు. అనంతపురం నగరాన్ని మళ్లీ అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లాలంటే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు.

# పెనుకొండ క్యాంపు కార్యాలయంలో

## మంత్రి సవితను కలిసిన పరిటాల శ్రీరామ్





పెనుకొండ, కదిలించే వార్త, అక్టోబర్ 23 :

పెనుకొండ: ధర్మవరం నియోజకవర్గ ఇన్‌చార్జి, నల్లచెరువు మండల జడ్పీటీసీ అభ్యర్థి పరిటాల శ్రీరామ్ నామినేషన్ ప్రక్రియ అనంతరం పెనుకొండలోని క్యాంపు కార్యాలయంలో మంత్రి సవిత ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా లోని తాజా రాజకీయ పరిణామాలు, స్థానిక పరిస్థితులపై ఇరువురూ చర్చించారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిరోజూ తేనె తీసుకుంటున్నారా..? అయితే ఈ సమస్యలు తప్పవు!

చాలామంది తేనెను సహజమైన తీపి పదార్థంగా ఉపయోగిస్తారు. చక్కెర బదులుగా తేనె తీసుకోవడం మంచిదని భావిస్తారు. నిజానికి తేనెలో కూడా గ్లూకోజ్, ఫ్రక్టోజ్ వంటి చక్కెరలు ఉంటాయి. అందువల్ల దీన్ని ఎక్కువగా తీసుకోవడం వల్ల కొన్ని ఆరోగ్యపరమైన సమస్యలు తలెత్తుతాయి. ముఖ్యంగా మధుమేహం ఉన్నవారు, బరువు తగ్గడానికి ప్రయత్నించేవారు, దంత సంబంధిత సమస్యలు ఉన్నవారు తేనె వాడకంలో జాగ్రత్తలు వహించాలి. అధికంగా దీన్ని వినియోగిస్తే తలెత్తే సమస్యలేంటో తెలుసా..?



**-రక్తంలో చక్కెర స్థాయిలు..**

తేనెలోని చక్కెర రక్తంలోని గ్లూకోజ్ స్థాయిలను ప్రభావితం చేస్తుంది. అందుకే మధుమేహంతో బాధపడేవారు దీన్ని అధిక పరిమాణంలో తీసుకోవడం మంచిది కాదు. వైద్యుడిని సంప్రదించి ఎంత పరిమాణంలో తేనెను వినియోగించాలో తెలుసుకోవాలి.

**-బరువు పెరుగుదల..**

తేనెలోనూ కేలరీలు ఉంటాయి. మీరు ఆహారం ద్వారా ఎక్కువ కేలరీలు తీసుకున్న తరువాత అదనంగా తేనె వినియోగించడం వల్ల బరువు పెరిగే అవకాశాలున్నాయి. కొందరు గోరువెచ్చని నీటిలో తేనె కలిపి తాగితే శరీరంలోని కొవ్వు కరుగుతుందని నమ్ముతుంటారు. అయితే ఈ నమ్మకాలకు ఎలాంటి శాస్త్రీయ ఆధారాలూ లేవు.

తేనెలోని చక్కెర శాతం దంతక్షయం ప్రమాదాన్ని పెంచుతుంది. రోజూ తేనె వినియోగిస్తూ.. దంతాలను సరిగ్గా శుభ్రం చేయకపోతే ఈ సమస్య రావచ్చు. ఫ్లోరైడ్ టూత్‌పేస్ట్‌తో రోజుకు రెండుసార్లు బ్రష్ చేయడం ద్వారా దంతక్షయం రాకుండా నివారించగలం.

**-జీర్ణ సమస్యలు..**

ఎక్కువ మొత్తంలో తేనె తీసుకోవడం వల్ల జీర్ణక్రియపై ప్రభావం పడే అవకాశమూ ఉంది. కడుపు ఉబ్బరం, విరేచనాలు లాంటి సమస్యలు రావచ్చు. అందుకే తేనె పరిమాణం విషయంలో జాగ్రత్తగా ఉండాలి.

**-దంత ఆరోగ్యం**

# ఆరోగ్యానికి పైనా'పిల్'.. ఈ పండు తింటే ఇన్ని ప్రయోజనాలా..

అత్యంత ఆరోగ్యకరమైన పండ్లలో పైనాపిల్ ఒకటి. ఇది రుచితో పాటు శరీరానికి పోషకాలనూ అందిస్తుంది. ఈ పండులో విటమిన్ సి, మాంగనీస్, పొటాషియం, పీచుపదార్థాలు పుష్కలంగా ఉంటాయి. ఈ పోషకాలు శరీర పనితీరును మెరుగుపరుస్తాయి. పైనాపిల్ తినటం వల్ల లభించే ప్రయోజనాలేంటో తెలుసా..?రోగనిరోధక శక్తి: పైనాపిల్‌లో ఉన్న విటమిన్ సి రోగనిరోధక శక్తిని పెంచుతుంది. అంతేకాకుండా విటమిన్ సి ఒక యాంటీఆక్సిడెంట్.. ఇది శరీర కణాలను ఆక్సీకరణ నుంచి కాపాడుతుంది. జీర్ణక్రియ: పైనాపిల్‌లో బ్రోమెలైన్ అనే ఎంజైమ్ ఉంటుంది. ఇది ప్రోటీన్‌లను విచ్ఛిన్నం చేయడానికి సహాయపడుతుంది. దీనివల్ల జీర్ణక్రియ మెరుగవుతుంది. ఈ పండులోని ఫైబర్ పేగుల ఆరోగ్యాన్నీ రక్షిస్తుంది.



**-గుండె ఆరోగ్యం: పైనాపిల్‌లోని పొటాషియం రక్తపోటును నియంత్రించగలదు.**

**గుండె ఆరోగ్యాన్ని కాపాడగలదు.**

ఎముకల పెరుగుదల: పైనాపిల్‌లోని మాంగనీస్ ఎముకల పెరుగుదలలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. అయితే ఇది కీళ్లనొప్పులనూ తగ్గిస్తుందని కొందరు చెబుతున్నప్పటికీ దానికి సమగ్ర ఆధారాలు లేవు. మరో ముఖ్యమైన విషయం.. పైనాపిల్‌లో సహజ చక్కెర ఉంటుంది. కాబట్టి మధుమేహం ఉన్నవారు రక్తంలో చక్కెర స్థాయికి అనుగుణంగా ఈ పండు తీసుకోవాలి.

# పరగడుపునే టీ తాగుతున్నారా? అయితే జాగ్రత్త

చాలామందికి ఉదయం నిద్రలేవగానే టీ తాగడం అలవాటు. టీ తాగిన తరువాతే వారి రోజువారీ పనులను ప్రారంభమవుతాయి. అయితే ఈ అలవాటు కొందరిలో జీర్ణ సంబంధిత సమస్యలకు కారణం కావచ్చని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. ముఖ్యంగా ఎసిడిటీ, గుండెల్లో మంట, వికారం వంటి సమస్యలతో బాధపడేవారు ఈ విషయంలో జాగ్రత్త పడాలి. ఇంతకీ ఉదయాన్నే ఖాళీ కడుపుతో టీ తాగడం వల్ల ఎలాంటి ప్రభావాలు ఉంటాయో తెలుసుకుందామా..?



**-ఖాళీ కడుపుతో టీ తాగితే ఏమవుతుంది?**


టీలో కెఫీన్‌తోపాటు ఇతర రసాయన సమ్మేళనాలు ఉంటాయి. ఇవి జీర్ణక్రియపై ప్రభావం చూపవచ్చు. ఇప్పటికే ఎసిడిటీ, గ్యాస్, గుండెల్లో మంట వంటి సమస్యలతో బాధపడేవారికి ఖాళీ కడుపుతో టీ తాగడం వల్ల అసౌకర్యం పెరిగే అవకాశం ఉంది. పరగడుపున టీ తాగిన తరువాత కడుపులో మంట, వికారం, కడుపు ఉబ్బరం వంటి సమస్యలు వచ్చే అవకాశాలూ ఉన్నాయి. అయితే టీ తాగిన ప్రతి ఒక్కరికీ ఇలాంటి సమస్యలు రాకపోవచ్చు. టీ మోతాదు, చిక్కదనం వంటి అంశాల ఆధారంగా ఈ సమస్యలు వస్తాయి.

**-ఉదయం టీ తాగే అలవాటు ఉంటే ఈ జాగ్రత్తలు ముఖ్యం సుమీ**

ముందుగా నీరు తాగండి: నిద్రలేవగానే ఒక గ్లాసు నీరు తాగండి. దీంతో శరీరానికి ద్రవాలు అందుతాయి. కొంత ఆహారం తీసుకున్న తరువాత టీ: ఖాళీ కడుపుతో టీ తాగినప్పుడు ఎసిడిటీ లేదా కడుపులో మంట వస్తుంటే, తేలికపాటి ఆహారం తీసుకున్న తరువాత టీ తాగడం మంచిది. టీ మోతాదును తగ్గించండి: రోజంతా పదేపదే టీ తాగడం, మరీ చిక్కగా తయారు చేసుకోవడం తగ్గించాలి. కెఫీన్‌కు సున్నితంగా స్పందించే వారు తమకు ఇబ్బంది కలిగించని మోతాదును ఎంచుకోవాలి. లక్షణాలను నిర్లక్ష్యం చేయకండి: తరచూ కడుపునొప్పి, గుండెల్లో మంట లేదా జీర్ణ సంబంధిత సమస్యలు ఎదురైతే వైద్యులను సంప్రదించాలి. టీ పూర్తిగా మానేయాలా? ఉదయం టీ తాగే అలవాటు ఉన్నవారంతా దానిని పూర్తిగా మానేయాల్సిన అవసరం లేదు. అయితే ఖాళీ కడుపుతో టీ తాగినప్పుడు అసౌకర్యం ఎదురైతే ఆ అలవాటులో మార్పులు చేసుకోవాలి. సరైన మోతాదులో టీ తీసుకోవడం, తగినంత నీరు తాగడం వంటి అలవాట్లు ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో సహాయపడతాయి.

# బియ్యపు పిండిలో ఈ రెండూ కలిపి రాసుకుంటే.. మీ చర్మం నిగనిగలాడాల్సిందే..!

ఎలాంటి మచ్చలు లేకుండా కాంతిలా మెరిసే చర్మాన్ని అందరూ కోరుకుంటారు. కొందరు చర్మ సౌందర్యం కోసం తరచూ పార్లర్లకు వెళ్లి ఖరీదైన ఫేషియల్స్, చర్మ చికిత్సలు, రసాయన ఆధారిత ఉత్పత్తులపై వేలకు వేల రూపాయలు ఖర్చు చేస్తారు. కానీ వంటగదిలో ఉన్న ఈ రహస్యంతో కొరియన్ మహిళల లాంటి మెరిసే చర్మాన్ని పొందవచ్చు. అదేంటో మీకు తెలుసా..? వంటగదిలోని బియ్యపు పిండి మీ ముఖాన్ని నిగనిగలాడేలా చేస్తుంది. చర్మాన్ని కాంతివంతంగా మారుస్తుంది. అంటే మీరు నమ్ముతారా..? బియ్యపు పిండిలో కొంచెం తేనె, ఇంకొంచెం పాలు కలిపి ముఖానికి రాసుకుంటే మెరిసే చర్మం మీ సొంతమవుతుంది. ఈ మిశ్రమం మొండి టానింగ్ మచ్చలను, చర్మంలోని మృత కణాలను తొలగిస్తుంది. ఈ మిశ్రమాన్ని ఎలా చేయాలో సవివరంగా తెలుసుకుందామా.! మెత్తగా రుబ్బిన రెండు టేబుల్ స్పూన్ల బియ్యపు పిండి రెండు నుంచి మూడు టేబుల్ స్పూన్ల వచ్చి పాలు టీస్పూన్ స్వచ్ఛమైన తేనెఁ 1/2 టీస్పూన్ రోజ్ వాటర్ (ఆప్షనల్) చేయాల్సినది ఇలా.. ఒక గిన్నెలో రెండు టేబుల్ స్పూన్ల బియ్యపు పిండి తీసుకోండి. దానికి వచ్చి పాలు, తేనె కలపండి. ఈ మిశ్రమం చిక్కటి పేస్ట్‌లా అయ్యే వరకు బాగా మిక్స్ చేయండి. అంతే ఫేస్ ప్యాక్ రెడీ. దీన్ని వాడే ముందు ముఖాన్ని రోజ్ వాటర్‌తో లేదా మామూలు నీటితో శుభ్రం చేసుకోవాలి. తరువాత ఈ ఫేస్ ప్యాక్‌ను ముఖంపై అప్లై చేసుకోవాలి. ఇందులోని పోషకాలు చర్మానికి అందాలంటే దీనిని 20 నిమిషాల పాటు ముఖంపైనే ఉంచుకోవాలి. ప్యాక్ కొద్దిగా ఆరిన తరువాత స్వచ్ఛమైన నీటితో కడగాలి. ఈ చిట్కా చర్మాన్ని కాంతివంతంగా మార్చడానికి ఎంతగానో ఉపయోగపడుతుంది.



# ఇషాన్ కిషన్ కు గాయం..

## టీమిండియాలోకి యువ వికెట్ కీపర్ ఎంట్రీ

**-న్యూజిలాండ్‌తో రెండో టీ20కి ఇషాన్ కిషన్ దూరం**
**-తొలి టీ20లో తొడ కండరాల గాయంతో బాధపడుతున్న ఇషాన్**
**-అతడి స్థానంలో జట్టులోకి వికెట్ కీపర్ కుమార్ కుశాగ్ర**
**-యువ బ్యాటర్ వైభవ్ సూర్యవంశీకి తుది జట్టులో చోటు దక్కే అవకాశం**

న్యూజిలాండ్ పర్యటనలో ఉన్న భారత క్రికెట్ జట్టుకు ఎదురుదెబ్బ తగిలింది. వికెట్ కీపర్-బ్యాటర్ ఇషాన్ కిషన్ గాయం కారణంగా కివీస్‌తో జరగనున్న రెండో టీ20 మ్యాచ్‌కు దూరమయ్యాడు. అతని స్థానంలో యువ వికెట్ కీపర్ కుమార్ కుశాగ్రను జట్టులోకి తీసుకున్నట్లు భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) శుక్రవారం అధికారికంగా ప్రకటించింది. క్రైస్ట్‌చర్చ్ వేదికగా జరిగిన తొలి టీ20లో ఇషాన్ కిషన్ కుడివైపు తొడ కండరాల గాయానికి (లో-గ్రేడ్ రైట్ అడక్టర్ స్ట్రెయిన్) గురయ్యాడు. ప్రస్తుతం బీసీసీఐ వైద్య బృందం అతని పరిస్థితిని నిశితంగా పర్యవేక్షిస్తోందని బోర్డు కార్యదర్శి దేవాజిత్ సైకియా ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం ఇండియా-ఎ జట్టుతో కలిసి క్రైస్ట్‌చర్చ్‌లోనే ఉన్న కుమార్ కుశాగ్ర, నేరుగా భారత సీనియర్ జట్టుతో కలవనున్నాడు. తొలి మ్యాచ్‌లో ఇషాన్ కిషన్ ఐదో స్థానంలో బ్యాటింగ్‌కు రావడంపై వచ్చిన ఊహాగానాలపై భారత బ్యాటింగ్ కోచ్ సితాన్షు కోటక్ స్పష్టత ఇచ్చాడు. "ఇషాన్‌కు గజ్జల్లో గాయం కారణంగానే బ్యాటింగ్ ఆర్డర్‌లో మార్పు చేయాల్సి వచ్చింది" అని విలేకరులకు తెలిపాడు. ఇషాన్ కిషన్ గైర్హాజరీతో యువ సంచలనం వైభవ్ సూర్యవంశీకి తుది జట్టులో చోటు దక్కే అవకాశాలు కనిపిస్తున్నాయి. "ఇషాన్ పూర్తిగా కోలుకోకపోతే, అతని స్థానంలో ఆడేందుకు వైభవ్ సూర్యవంశీ బలమైన పోటీదారుడు" అని కోటక్ సూచనప్రాయంగా వెల్లడించాడు. తొలి టీ20లో భారత్ నాలుగు వికెట్ల తేడాతో విజయం సాధించి సిరీస్‌లో 1-0 ఆధిక్యంలో ఉంది. రెండో టీ20 కోసం భారత జట్టు: శ్రేయస్ అయ్యర్ (కెప్టెన్), అభిషేక్ శర్మ, సంజూ శాంసన్ (వికెట్ కీపర్), వైభవ్ సూర్యవంశీ, తిలక్ వర్మ (వైస్ కెప్టెన్), అక్షర్ పటేల్, శివమ్ దూబే, నితీశ్ కుమార్ రెడ్డి, నమన్ ధీర్, ప్రిన్స్ యాదవ్, మయాంక్ యాదవ్, అర్ష్‌దీప్ సింగ్, భువనేశ్వర్ కుమార్, వరుణ్ చక్రవర్తి, కుల్దీప్ యాదవ్, కుమార్ కుశాగ్ర (వికెట్ కీపర్).



# వడోదరలో శ్రీ చరణి స్పిన్ మాయ.. 197 పరుగులకే జింబాబ్వే ఆలౌట్



**-వడోదరలో భారత్, జింబాబ్వే తొలి వన్డే**
**-టాస్ గెలిచిన జింబాబ్వే మహిళల జట్టు**
**-టీమిండియాకు మొదట బౌలింగ్**
**-4 వికెట్లతో సత్తా చాటిన శ్రీ చరణి**

జింబాబ్వేతో జరుగుతున్న మూడు వన్డేల సిరీస్‌లో ప్రపంచ ఛాంపియన్ భారత మహిళల జట్టు శుభారంభం చేసింది. వడోదర సమీపంలోని కోటంబిలో ఉన్న బీసీఏ స్టేడియంలో శుక్రవారం జరిగిన తొలి వన్డేలో భారత బౌలర్లు చెలరేగడంతో జింబాబ్వే జట్టు 49.5 ఓవర్లలో 197 పరుగులకే ఆలౌట్ అయింది. భారత స్పిన్నర్ శ్రీ చరణి కేవలం 23 పరుగులిచ్చి నాలుగు వికెట్లు పడగొట్టి జింబాబ్వే పతనాన్ని శాసించింది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన జింబాబ్వే తొలుత బ్యాటింగ్ ఎంచుకుంది. అయితే, ఇన్నింగ్స్ మూడో ఓవర్లోనే ఓపెనర్ లారిన్ ఫిరిని క్రాంతి గౌడ్ తన బౌలింగ్‌లోనే క్యాచ్ పట్టి పెవిలియన్ పంపింది. అదే ఓవర్‌లో మరో వికెట్ తీసే అవకాశం భారత్‌కు లభించినా, వికెట్ కీపర్ రిచా ఘోష్ క్యాచ్ జారవిడవడంతో చిపో ముగేరి-తిరిపానో బతికిపోయింది. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ముగేరి, మరో ఓపెనర్ మోడెట్టర్ ముపాచిక్వా కలిసి ఇన్నింగ్స్ చక్కదిద్దే ప్రయత్నం చేశారు. పవర్‌ప్లే ముగిసేసరికి జింబాబ్వే వికెట్ నష్టానికి 46 పరుగులు చేసింది. పవర్‌ప్లే తర్వాత కెప్టెన్ స్మృతి మంధాన బంతిని స్పిన్నర్ శ్రీ చరణికి అందించడం సత్ఫలితాలను ఇచ్చింది. కెప్టెన్ నమ్మకాన్ని నిలబెడుతూ చరణి తన తొలి ఓవర్లోనే 21 పరుగులు చేసిన ముగేరి-తిరిపానోను ఎల్బీడబ్ల్యూగా వెనక్కి పంపింది. ఆ తర్వాత తన తర్వాతి ఓవర్లోనే 25 పరుగులు చేసి ప్రమాదకరంగా మారుతున్న మరో ఓపెనర్ ముపాచిక్వాను కూడా గౌడ్ క్యాచ్ ద్వారా పెవిలియన్ చేర్చింది. దీంతో జింబాబ్వే కష్టాల్లో పడింది. కాసేపటికే దీప్తి శర్మ బౌలింగ్‌లో షార్న్ మేయర్స్ (8) కూడా ఔట్ కావడంతో జింబాబ్వే స్కోరు వేగం మందగించింది. ఈ దశలో బెలోవ్డ్ బిజా, న్యాషా గ్వాంజురా కలిసి కీలక భాగస్వామ్యం నెలకొల్పారు. ఈ జంట వికెట్ల పతనాన్ని అడ్డుకుని స్కోరు బోర్డును ముందుకు నడిపించింది. ఈ భాగస్వామ్యాన్ని కూడా శ్రీ చరణియే విడదీసింది. 13 పరుగులు చేసిన గ్వాంజురాను రిటర్న్ క్యాచ్ ద్వారా ఔట్ చేసింది. అయినప్పటికీ, బెలోవ్డ్ బిజా ఒంటరి పోరాటం కొనసాగించింది. మరో ఎండ్‌లో వికెట్లు పడుతున్నా పట్టుదలగా ఆడి 64 బంతుల్లో అర్ధశతకం పూర్తి చేసుకుంది. మిచెల్ మవుంగా (29) చివర్లో కొన్ని దూకుడైన షాట్లు ఆడి స్కోరును పెంచే ప్రయత్నం చేసినా, ఆమెను ఔట్ చేయడం ద్వారా శ్రీ చరణి తన నాలుగో వికెట్‌ను ఖాతాలో వేసుకుంది. చివరకు బెలోవ్డ్ బిజా 92 బంతుల్లో 4 ఫోర్లతో 62 పరుగులు చేసి జట్టు టాప్ స్కోరర్‌గా నిలిచింది. ఆమెను క్రాంతి గౌడ్ ఔట్ చేసింది. ఇన్నింగ్స్ చివరి బంతికి ముందు టెండయ్ మకుషాను దీప్తి శర్మ బౌల్డ్ చేయడంతో జింబాబ్వే 197 పరుగులకు ఆలౌట్ అయింది. భారత బౌలర్లలో శ్రీ చరణి 4 వికెట్లు తీయగా, క్రాంతి గౌడ్ 3, దీప్తి శర్మ 2, షఫాలీ వర్మ ఒక వికెట్ పడగొట్టారు.

# ప్రతీక అద్భుత సెంచరీ, షఫాలీ దూకుడు.. జింబాబ్వేపై భారత్ సూపర్ ఛేజింగ్

**-జింబాబ్వేతో జరిగిన తొలి వన్డేలో భారత్ 9 వికెట్ల తేడాతో ఘన విజయం**
**-అజేయ సెంచరీతో అదరగొట్టిన ఓపెనర్ ప్రతీక రావల్**
**-కేవలం 33 బంతుల్లో 64 పరుగులు చేసి మెరుపులు మెరిపించిన షఫాలీ వర్మ**
**-నాలుగు వికెట్లతో జింబాబ్వే పతనాన్ని శాసించిన బౌలర్ శ్రీ చరణి**
**-ఈ విజయంతో మూడు వన్డేల సిరీస్‌లో భారత్ 1-0 ఆధిక్యం**

జింబాబ్వేతో జరిగిన తొలి వన్డేలో భారత మహిళల జట్టు ఆల్‌రౌండ్ ప్రదర్శనతో అదరగొట్టింది. ఓపెనర్ ప్రతీక రావల్ (100బి) అద్భుత శతకంతో కదం తొక్కగా, విధ్వంసకర బ్యాటర్ షఫాలీ వర్మ (64బి) మెరుపు అర్ధశతకంతో విరుచుకుపడటంతో భారత్ 9 వికెట్ల తేడాతో సునాయాసంగా గెలుపొందింది. ఈ విజయంతో మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో 1-0 ఆధిక్యంలో నిలిచింది. డోదరలోని బీసీఏ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో తొలుత భారత బౌలర్లు చెలరేగారు. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న జింబాబ్వేను 49.5 ఓవర్లలో 197 పరుగులకే కట్టడి చేశారు. జింబాబ్వే జట్టులో బిలోవ్డ్ బిజా (62) ఒక్కరే అర్ధశతకంతో రాణించారు. భారత బౌలర్లలో యువ సంచలనం శ్రీ చరణి 23 పరుగులిచ్చి 4 వికెట్లతో సత్తాచాటగా, క్రాంతి గౌడ్ 3, దీప్తి శర్మ 2 వికెట్లు వడగొట్టారు. అనంతరం 198 పరుగుల లక్ష్య ఛేదనలో భారత జట్టు ఆరంభం నుంచే దూకుడు ప్రదర్శించింది. కెప్టెన్ స్మృతి మంధాన (32)తో కలిసి ప్రతీక రావల్ తొలి వికెట్‌కు 94 పరుగుల భాగస్వామ్యం అందించింది. మంధాన ఔటయ్యాక క్రీజులోకి వచ్చిన షఫాలీ వర్మ తనదైన శైలిలో బ్యాట్ ఝుళిపించింది. కేవలం 33 బంతుల్లో 5 ఫోర్లు, 4 భారీ సిక్సర్లతో 64 పరుగులు చేసి అజేయంగా నిలిచింది. మరోవైపు, బాధ్యతాయుతమైన ఇన్నింగ్స్ ఆడిన ప్రతీక 96 బంతుల్లో 15 ఫోర్లతో తన కెరీర్‌లో అద్భుతమైన సెంచరీ పూర్తి చేసుకుంది. వీరిద్దరి దూకుడుతో భారత్ కేవలం 27.1 ఓవర్లలోనే ఒక వికెట్ మాత్రమే కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. జింబాబ్వే బౌలింగ్ తేలిపోవడంతో పాటు, ఆ జట్టు ఫీల్డింగ్‌లోనూ విఫలమైంది. 45 పరుగుల వద్ద ప్రతీక ఇచ్చిన క్యాచ్‌ను జారవిడవడం వారికి ప్రతికూలంగా మారింది. బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్.. ఇలా అన్ని విభాగాల్లోనూ ఆధిపత్యం ప్రదర్శించిన భారత జట్టు, సిరీస్‌లో శుభారంభం చేసింది.



# ఎం సి ఎం సి , మీడియా సెంటర్ ను పరిశీలించిన స్థానిక సంస్థల ఎన్నికల పరిశీలకులు...

అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 23 :

స్థానిక జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ (ఎం సి ఎం సి) మీడియా సెంటర్ ల ను శుక్రవారం ఉదయం స్థానిక సాధారణ ఎన్నికల పరిశీలకులు బి. స్మరణ్ రాజ్ ఐ.ఎ. ఎస్. మరియు వ్యయ పరిశీలకులు జి.సుబ్బ రాజ్ ఐ. ఎఫ్. ఎస్. ఆయా విభాగాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు ఎం సి ఎం సి ప్రక్రియను నిర్వర్తించాలని సంబంధిత శాఖ అధికారులను సూచించారు. ముఖ్యంగా జిల్లావ్యాప్తంగా జరగనున్న జడ్పీటిసి ,ఎంపిటిసి ఎన్నికల లో ఆయా అభ్యర్థులు ప్రచారం కోసం ఖర్చు చేసే క్రమంలో ఎంసిఎంసి ప్రధాన విధులు మరియు నిబంధనలో భాగంగా టీవీ, రేడియో, సినిమా హాల్లో, బల్క్, ఎస్ఎంఎస్ లు మరియు సోషల్ మీడియాతో పాటు పోలింగ్ రోజుకు ముందు ప్రింట్ మీడియాలో అభ్యర్థులు ఇచ్చే విషయాలు మరియు రాజకీయ ప్రకటనలకు సంబంధించి ఈ కమిటీ ద్వారా ముందస్తు అనుమతి తప్పనిసరిగా తీసుకొని విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా ప్రింట్ మీడియా వార్త దినపత్రికలు, ఎలక్ట్రానిక్ చానల్స్ ద్వారా వెలువడే అనుకూల వార్త ప్రసారాలు





వివిధ సంఘటనలు తదితర అంశాలపై ప్రత్యేక పర్యవేక్షణ దృష్టిని సారించి ఎప్పటికప్పుడు జిల్లా యంత్రాంగానికి నివేదించాలని సూచించారు. పెయిడ్ న్యూస్ నివారణ లో భాగంగా వార్తల రూపంలో వచ్చే చెల్లింపు కథనాలను గుర్తించి ఆ ఖర్చును అభ్యర్థి ఎన్నికల వ్యయంలో చేర్చే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే సోషల్ మీడియా మరియు డిజిటల్ ప్రచారాలపై వర్యవేక్షణ చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ ఎన్నికల్లో పాల్గొనే జెడ్పీటిసి అభ్యర్థి ఎన్నికల ఖర్చు రూ. 8 లక్షలు మరియు ఎంపీటీసీ అభ్యర్థి ఖర్చులు రూ. 4 లక్షలు మాత్రమే ఖర్చు చేయాల్సి ఉంటుందని ఎన్నికల పరిశీలకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి, మరియు ఎంపీటీసీ రిటర్నింగ్ అధికారి మరియు జిల్లా ప్రజా పరిషత్ సి.ఈ.ఓ పి. విజయలక్ష్మి, జడ్పీ ఏ.వో మల్లికార్జున , ఆనంద్ వీరాంజనేయులు, లెక్కల శ్రీనివాసులు, శ్రీ వాణి సమాచార శాఖ ఎ పి ఆర్ ఓ ఫక్రుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 27న సత్యసాయి జిల్లాలోని అన్ని మునిసిపాలిటీలలో ఎన్నికల విధులలో ఉన్న ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ ల పంపిణీ...

-గతంలో తెలిపిన విధంగా 24వ తేదీ కాకుండా 27వ తేదీ నాడు పోస్టల్ బ్యాలెట్లు అందుబాటులో ఉంటాయని గమనించగలరు...

-జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్

పుట్టపర్తి, కలెక్టరేట్, కదిలించే వార్త, అక్టోబర్ 23:

ఈనెల 27వ తేదీన సత్యసాయి జిల్లాలోని అన్ని మునిసిపాలిటీలలో ఎన్నికల విధులలో ఉన్న ఉద్యోగస్తులు అందరికీ పోస్టల్ బ్యాలెట్ లు అందుబాటులో ఉంటాయని జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు గతంలో తెలిపిన విధంగా 24వ తేదీ కాకుండా ఈనెల 27వ తేదీ నాడు సంబంధిత మునిసిపాలిటీలలో పోస్టల్ బ్యాలెట్లు అందుబాటులో ఉంటాయని గమనించాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఎన్నికల విధులలో ఉన్న ప్రతి ఒక్క ఉద్యోగి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పోస్టల్ బ్యాలెట్ ను సంబంధిత మునిసిపాలిటీల ద్వారా పొంది తమ ఓటు హక్కును వినియోగించుకోవలసిందిగా జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ పేర్కొన్నారు



శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్

# హిందూ ముస్లింల మధ్య గొడవలకు వైసీపీ కుట్ర చేస్తోంది



-వైసీపీ నాయకులపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

-58, 59 డివిజన్లలో విస్తృతంగా ప్రచారం

-తెలుగుదేశం పార్టీలో చేరిన ముస్లిం యువత

-అనంత వెంకట్రామిరెడ్డి ముసలి రాజకీయాలకు కాలం చెల్లింది..

ఎమ్మెల్యే దగ్గుపాటి

అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 23 :

అనంతపురం నగరంలో హిందూ ముస్లింల మధ్య గొడవలు సృష్టించి రాజకీయ లబ్ధి పొందాలని వైసీపీ నాయకులు నీచమైన ప్రయత్నాలు చేస్తున్నారని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కూటమి అభ్యర్థుల తరపున ఆయన ఎన్నికల ప్రచారంలో దూకుడు పెంచారు. శుక్రవారం సాయంత్రం అనంతపురం నగరంలోని 58, 59 డివిజన్లలో ఆయన విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో టీడీపీ జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు, పరిశీలకుడు ఏరాసు ప్రతాప్ రెడ్డి, ఎమ్మెల్సీ దళవాయి రమాదేవి, కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ వెంకటశివుడు యాదవ్, మేయర్ అభ్యర్థి అజేష్ బాబు, కూటమి పార్టీల నాయకులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 59వ





డివిజన్‌లో ఎమ్మెల్యే సమక్షంలో భారీ సంఖ్యలో ముస్లిం యువత తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి ఎమ్మెల్యే సాదరంగా ఆహ్వానించారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ ఇవాళ శుక్రవారం మసీదు వద్ద తాము ప్రచారానికి వెళ్లినప్పుడు వైసీపీ నాయకులు ఉద్దేశపూర్వకంగా రెచ్చగొట్టేలా, కవ్వింపు చర్యలకు పాల్పడ్డారని ఆరోపించారు. అయితే కూటమి నాయకులు అత్యంత సంయమనంతో వ్యవహరించి గొడవలు జరగకుండా చూశారని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ముసలి రాజకీయాలకు కాలం చెల్లిందని, యువత ఉన్న చోట వారి ఆటలు సాగవన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో దంపింగ్ యార్డ్ లో చెత్త తొలగింపు పేరుతో గత మేయర్, గత ఎమ్మెల్యే కలిసి 2 లక్షల టన్నుల చెత్తను క్లియర్ చేశామని అబద్ధాలు చెప్పి 22 కోట్ల ప్రజా ధనాన్ని దోచుకున్నారని దుయ్యబట్టారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 3 లక్షల టన్నుల వ్యర్థాలను ఎత్తివేసే కార్యక్రమం చేపట్టామని, ఇప్పటికే 75 శాతం పనులు పూర్తయ్యాయని, త్వరలోనే అక్కడ వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్ పార్కును ఏర్పాటు తీసుకొస్తున్నట్లు చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఇప్పటికే రాష్ట్రానికి 25 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించిందని, రైజింగ్ రాయలసీమ పేరుతో ఈ ప్రాంతానికి పెద్ద ఎత్తున పరిశ్రమలు వస్తున్నాయని, ఇక్కడ హార్టికల్చర్ హబ్‌ను కూడా తీసుకొచ్చినట్లు చెప్పారు. గతంలో కియా పరిశ్రమ రావడం వల్లే నేడు 50,000 మంది యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించాయని గుర్తు చేశారు. పైన కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం, రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం ఉంటేనే అనంతపురం నగర సమగ్ర అభివృద్ధి సాధ్యమని, ఇక్కడ కూటమి మేయర్ అభ్యర్థి అజేష్ బాబును, 58వ డివిజన్ అభ్యర్థి దళవాయి నాగరత్నను, 59వ డివిజన్ అభ్యర్థి రాయల్ మురళిను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో నగరానికి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గారు ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శులు తలారి ఆదినారాయణ, నంగా తేజస్వినీ, నగర అధ్యక్షుడు సుధాకర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ అహ్మద్, ఏపీఐఐసీ డైరెక్టర్ చల్లా లక్ష్మీప్రసాద్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ అర్షద్‌లా, టిడిపి నాయకులు దళవాయి వెంకటనారాయణ, వన్నూరప్ప టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అనంతపురం నగర అభివృద్ధికి కూటమి అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి..టిడిపి జిల్లా అధ్యక్షుడు, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు



అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 23 :

అనంతపురం నగరపాలక సంస్థ పరిధిలో కూటమి పార్టీల తరపున పోటీ చేస్తున్న 62 మంది అభ్యర్థులతో పాటు మేయర్ అభ్యర్థి అజేష్ బాబు ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అనంతపురం నగరంలోని 59వ డివిజన్‌లో నిర్వహించిన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో మాజీ మంత్రి, జిల్లా ఎన్నికల పరిశీలకుడు ఏరాసు ప్రతాప్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, ఎమ్మెల్సీ దళవాయి రమాదేవి, కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ వెంకటశివుడు యాదవ్, మేయర్ అభ్యర్థి అజేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.





ఈ సందర్భంగా 59వ డివిజన్ కూటమి అభ్యర్థి రాయల్ మురళిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని స్థానిక ప్రజలను కోరారు. ప్రచార కార్యక్రమంలో భాగంగా డివిజన్‌కు చెందిన పలువురు యువకులు తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి నాయకులు సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పూల నాగరాజు మాట్లాడుతూ, ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ ముందుంటుందని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తూ అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం, నగరంలో మౌలిక సదుపాయాల మెరుగుదల కోసం కూటమి అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు. అనంతపురం నగరాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రజలు కూటమికి అండగా నిలవాలని పూల నాగరాజు పిలుపునిచ్చారు.

# జాతీయ అయోడిన్ లోప రుగ్మతల నివారణ వారోత్సవం – 2026

-అయోడిన్ కలిగిన ఉప్పునే వాడండి - ఆరోగ్యాన్ని కాపాడుకోండి: జిల్లా

వైద్య ఆరోగ్యశాఖ

అనంతపురం, వైద్యం, కదిలించే వార్త, అక్టోబర్ 23 :

జాతీయ అయోడిన్ లోప రుగ్మతల నివారణ వారోత్సవం (Global IDD Prevention Week) అక్టోబర్ 21 నుండి 27 వరకు జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. కట్టా వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మానవ శరీరానికి అయోడిన్ అత్యంత అవసరమని, అయోడిన్ లోపం వల్ల పిల్లల్లో మానసిక, శారీరక ఎదుగుదల లోపించడం, గాయిటర్ (బుగ్గత), గర్భిణీ స్త్రీలలో గర్భస్రావం, పుట్టుకతో వచ్చే లోపాలు వంటి తీవ్ర సమస్యలు వస్తాయని హెచ్చరించారు.

-ప్రజలు పాటించాల్సిన ముఖ్య సూచనలు:

1. మార్కెట్లో దొరికే ఏ బ్రాండ్ ఉప్పు అయినా సరే, ఖీూూ× ప్రమాణాల ప్రకారం 15 జూజూఎ అయోడిన్ ఉన్న ఉప్పునే వాడాలి. ప్యాకెట్ పై Iodised Salt అనే ముద్రను చూసి కొనాలి. . రోజుకు 5 గ్రాముల కంటే తక్కువ ఉప్పు తీసుకోవాలి. ఎక్కువ ఉప్పు గుండె జబ్బులకు, దీూ కి కారణమవుతుంది. . ఉప్పును తేమ తగలకుండా మూత ఉన్న డబ్బాలో నిల్వ చేయాలి. . వంట చివరిలో ఉప్పు వేయాలి, ఎక్కువసేపు వేడి చేస్తే అయోడిన్ ఆవిరైపోతుంది. . కల్లు ఉప్పు, బహిరంగంగా అమ్మే ఉప్పును వాడరాదు. అయోడిన్ ఉప్పు వాడడం వల్ల పిల్లల్లో మెదడు వికాసం, చురుకుదనం పెరుగుతుందని, గుండె ఆరోగ్యం బాగుంటుందని తెలిపారు. ఈ వారోత్సవంలో భాగంగా జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఆశా వర్కర్లు, ూచీవీం



ద్వారా ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం చీజణ మరియు లిజిల్లా వైద్య ఆరోగ్యశాఖ, అనంతపురం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్స్, డాక్టర్ విజయలక్ష్మి,, ఎన్సిడి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ విష్ణుమూర్తి,, ఎన్ సి డి స్టాఫ్,, ఆంజనేయులు శ్రీరాములు ప్రేమ్, మౌనిక శశికళ పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ దిగ్దర్శనం పుస్తక ఆవిష్కరణ



అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 23 :

సెంటర్ ఫర్ ఆంధ్ర ప్రదేశ్ స్టడీస్ ( CAPS) ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ కు సంబంధించిన చరిత్ర, సంస్కృతి, ఆచారాలు సాంప్రదాయాలు మరియు స్వాతంత్ర సమరయోధులు, విజ్ఞాన వేత్తలు, కవులు, కళాకారులు, చారిత్రిక ప్రదేశాల గురించి లిఖించబడిన “ఆంధ్రప్రదేశ్ దిగ్దర్శనం” అనే గ్రంధాన్ని ఈరోజు శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ తాత నర్సింగరావు చేతుల మీదగా ఆవిష్కరించడం జరిగినది.ఈ సందర్భంగా ప్రొఫెసర్ తాతా నర్సింగ్ రావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లోని వైవిధ్యమైన సాంస్కృతిక, జానపద ప్రత్యేకతలు, భాషా వైవిధ్యాలు, మాండలికములు, నదులు, పండుగలు, పంటలు,వంటలు ఆహార శైలి, సందర్శనీయ ప్రకృతి రమణీయ ప్రదేశాలు, గుహలు,శిల్ప, చిత్రకళలు,రాజుల కాలం నాటి నిర్మాణములు, పోరాటయోధులు, సంఘసంస్కర్తలు, విద్యావేత్తలు, శాస్త్ర సాంకేతిక విజ్ఞాన వేత్తలు,కళాకారులు, క్రీడాకారులు, సంగీతము, సాహిత్యము, నృత్యము, లలిత జానపద కళలు మొదలైన అనేక అంశములపై సంక్షిప్తంగా తయారుచేసిన ఈ పుస్తకం విద్యార్థినీ విద్యార్థులకు యువతకు మరియు నేటి తరానికి చెందిన అందరికీ కూడా ఆంధ్రప్రదేశ్ గురించి మరింత అవగాహన కలిగించే దానికి ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా క్యాప్స్ సభ్యులు ప్రొఫెసర్ వై వి రామిరెడ్డి మాట్లాడుతూ సెంటర్ ఫర్ ఆంధ్ర ప్రదేశ్ స్టడీస్ సామాజిక మరియు ఉన్నత విద్యాసంస్థల భాగస్వామ్యంతో పరిశోధనలు,సదస్సులు నిర్వహించి భారత దేశ ప్రగతిలో మరియు వైభవములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పాత్రను విస్తృతంగా వెలుగులోనికి తీసుకురావటమే ఆంధ్రప్రదేశ్ అధ్యయన కేంద్రం లక్ష్యమని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఎస్వీ యూనివర్సిటీ రెక్టార్ ప్రొఫెసర్ ఎన్ చంద్రరాయుడు, రిజిస్టార్ ప్రొఫెసర్ ఎం భూపతి నాయుడు, సెంటర్ ఫర్ ఆంధ్ర ప్రదేశ్ స్టడీ సభ్యులు ప్రొఫెసర్ వై వి రామిరెడ్డి,ప్రొఫెసర్ ఎం రాజశేఖర్, ప్రొఫెసర్ దామోదర్, ప్రొఫెసర్ మధు, డాక్టర్ రమేష్ బాబు, డాక్టర్ ముకరన్న డాక్టర్ శంకర్ రెడ్డి, డాక్టర్ వివేక్,డాక్టర్ సుబ్బారెడ్డి,డాక్టర్ వెంకటసుబ్బయ్య, డాక్టర్ బాలసుబ్రమణ్యం మొదలగు వారు పాల్గొన్నారు.

# ప్రజల్లోకి అభివృద్ధిని తీసుకెళ్తున్నాం: మంత్రి సవిత

-పెనుకొండ మున్సిపల్ చైర్మన్‌తో పాటు 23 వార్డులను కూటమి కైవసం చేసుకుంటాం

-పెనుకొండ క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశంలో మంత్రి సవిత

పెనుకొండ, కదిలించే వార్త, అక్టోబర్ 23 :



పెనుకొండ మున్సిపాలిటీలో వందల కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ, అభివృద్ధి ఫలాలను ప్రజల్లోకి తీసుకెళ్తున్నామని రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖల మంత్రి సవిత తెలిపారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో పెనుకొండ మున్సిపల్ చైర్మన్ పదవితో పాటు మొత్తం 23 వార్డులను కూటమి కైవసం చేసుకుంటుమని ధీమా వ్యక్తం చేశారు. పెనుకొండలోని తన క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు.కూటమి ప్రభుత్వానికి ప్రజల ఆశీస్సులు ఉన్నాయని, ప్రజలు తమకు సంపూర్ణ మద్దతు అందిస్తారని మంత్రి సవిత పేర్కొన్నారు. మున్సిపాలిటీలో ఇప్పటికే చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలతో పాటు, భవిష్యత్తులో చేపట్టబోయే పనుల వివరాలను ప్రజలకు వివరిస్తున్నామని తెలిపారు. అర్హులైన వారందరికీ పొజిషన్ పట్టాలు అందించామని వెల్లడించారు.గత ప్రభుత్వం లో అభివృద్ధి జరగలేదని విమర్శించారు కూటమి మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి త్రివేంద్ర అన్న గతంలో ప్రత్యర్థుల చేతిలో ఎదురైన రాజకీయ పరిణామాలను ఆమె ప్రస్తావించారు. రాజకీయ సన్యాసం తీసుకున్నట్లు చెప్పుకుంటూ ఆధ్యాత్మిక ముసుగులో రాజకీయాలు చేస్తున్నారని ప్రస్తుత ప్రత్యర్థిపై మంత్రి సవిత విమర్శలు చేశారు. రామ్ముడు దేవాలయాల ధ్వంసానికి సంబంధించిన ఆరోపణలు ఎదుర్కొన్న పార్టీతో చేరడాన్ని ఆమె తప్పుబట్టారు.పెనుకొండ మున్సిపాలిటీలో ఇప్పటికే చేసిన అభివృద్ధి పనులు, భవిష్యత్తులో చేపట్టనున్న కార్యక్రమాలపై ప్రజలకు పూర్తి స్పష్టత ఇస్తామని మంత్రి తెలిపారు. అభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని, ప్రజల మద్దతుతో మున్సిపాలిటీలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని ఆమె పేర్కొన్నారు.

# సమయపాలనతో వైద్య సేవలు అందించాలి

-డి ఎం అండ్ హెచ్ ఓ

అనంతపురం, వైద్యం, కదిలించే వార్త, అక్టోబర్ 23 :



ప్రజలకు వైద్య ఆరోగ్య సేవలు అందించడంలో సమయపాలన తప్పనిసరిగా పాటించాలని, ఏ మాత్రం అలసత్వం నిర్లక్ష్యం ప్రదర్శించినా ఉపేక్షించబోమని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కట్టా వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. శుక్రవారం అనంతపురం నగరంలోని టీ బి నియంత్రణ కార్యాలయం, పీపీ యూనిట్ లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉద్యోగుల హాజరు, విధుల నిర్వహణ గురించి సమీక్షించారు. సమయపాలన పాటించడం ద్వారా రోగులకు సరైన సేవలు అందించాలని కోరారు. పోస్టు పార్టం యూనిట్లో అందిస్తున్న ఆరోగ్య సేవల వివరాలపై ఆరా తీశారు. వ్యాసక్టమి శస్త్ర చికిత్సలు నిర్వహించకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. అంతర్ ఇంజక్షన్లు, ఐ యు డి లు నిర్దేశించిన లక్ష్యం మేరకు పూర్తి చేయాలని ఆదేశించారు .ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు ఉమామహేశ్వరి, రవికాంత్ ఆరోగ్యపరవేక్షికులు దాస చంద్రమోహన్, విజయ్ శ్రీ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జరిగిన ముత్యాలమ్మ అమ్మవారీఒడి బియ్యం కార్యక్రమం

-సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో 54 శుక్రవారాలు జరగతున్న ఒడిబియ్యం కార్యక్రమం రంగస్వామి నగర్ లోకల

శ్రీ నసనకోట ముత్యాలమ్మ దేవాలయంలో ఘనంగా జరిగింది.

అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 23 :





పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని లలితా సహస్రనామ పారాయణం నిమ్మకాయ , దీపాలతో పూజ ఖడ్గమాల , మణిదీప వర్ణన, కనకదార శోత్రంమొదలగు పూజలు నిర్వహించారు. అనంతరం భాద్రపద మాసం మూడవ శుక్రవారం పురస్కరించుకొని శ్రీ ముత్యాలమ్మ అమ్మవారికి మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ఓడి బియ్యం పెట్టీనారు. 54 వారాలకు ఆర్థిక సహాయాన్ని శ్రీమతి రుక్మిణి సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయ సాయికుమార్ మాతృమూర్తి ఆర్థిక సాయం అందిస్తున్నారు .ఆలయ నిర్వాకులు, కార్యక్రమాన్ని ధర్మకర్త నక్కల నారాయణస్వామి నక్కల చంద్రశేఖర్, శ్రీనివాస చారి శాస్తోతంగానిర్వహించినారనీ సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయ సాయికుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవకర్త రుక్మిణి,నళిని , శ్వేత ,శ్యామల , లక్ష్మి,సాయి ట్రస్ట్ బృందం రాఘవేంద్ర,నరేష్, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.



# కోడలి గెలుపు కోసం బొత్స సోషల్ మీడియా ప్రచారం

-గరివిడి జడ్పీటీసీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కోడలు బొత్స పూజిత
-గెలిపించాలని ఓటర్లను కోరిన ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ
-తమ కుటుంబం ఎప్పుడూ ప్రజాసేవకే అంకితమని పోస్ట్‌లో వెల్లడి
-పూజితను తమ ఇంటి ఆడబిడ్డగా భావించి ఆశీర్వదించాలని అభ్యర్థన

కదిలించే వార్త,అక్టోబర్ ,23




ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో సీనియర్ నేత, శాసనమండలి ప్రతిపక్ష నాయకుడు, వైసీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ తన కుటుంబం నుంచి మరో రాజకీయ వారసురాలిని రంగంలోకి దించారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో, తన కోడలు బొత్స పూజితను గరివిడి మండల జడ్పీటీసీ అభ్యర్థిగా బరిలోకి దింపారు. ఆమెను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ ఆయన సోషల్ మీడియా వేదికగా ఓటర్లకు స్వయంగా విజ్ఞప్తి చేశారు. తమ కుటుంబం ఎల్లప్పుడూ ప్రజాసేవకే అంకితమై ఉందని, అదే స్ఫూర్తితో తన కోడలు పూజిత సైతం మండల ప్రజల సమస్యల పరిష్కారానికి, ప్రాంతాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తారని బొత్స తన పోస్ట్‌లో పేర్కొన్నారు. "పూజితను మీ ఇంటి ఆడబిడ్డగా భావించి, ఓటు వేసి ఆశీర్వదించండి" అని ఆయన ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా బొత్స పూజిత ఫోటోతో కూడిన ప్రచార పోస్టర్‌ను కూడా ఆయన పంచుకున్నారు. ఈ పోస్టర్‌లో బొత్స పూజిత సంప్రదాయబద్ధమైన వస్త్రధారణతో నమస్కరిస్తున్నట్లుగా ఉండగా, పైభాగంలో వైసీపీ ముఖ్య నేతల ఫోటోలను, కింది భాగంలో పార్టీ గుర్తు 'ఫ్యాన్'ను స్పష్టంగా పొందువరిచారు. సీనియర్ నేతగా తనకున్న రాజకీయ పలుకుబడి, బలమైన కుటుంబ నేపథ్యంతో బొత్స తన కోడలిని రాజకీయాల్లోకి తీసుకురావడం ప్రస్తుతం స్థానికంగా ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ పరిణామంతో గరివిడి మండలంలో ఎన్నికల ప్రచారం మరింత ఊపందుకుంది.

# జగన్ మేనమామ కాదు, కంసమామ: ఎమ్మెల్యే గళ్ళా మాధవి

-జగన్ మేనమామ కాదు.. మహిళల కన్నీళ్లకు కారణమైన కంసమామ అంటూ ఫైర్
-సొంత మేనకోడలి పెళ్లిని అడ్డుకుంటున్నారని గళ్ళా మాధవి ఆగ్రహం
-అధికారం కోసం అక్కాచెల్లెమ్మలంటూ ఓట్లు వేయించుకున్నారని ఆరోపణ
-జగన్‌ను సమర్థిస్తున్నారంటూ పేర్ని నానిపై తీవ్ర విమర్శలు
-కుటుంబాలను కలిపేవి కూటమి అయితే, విడదీసేది జగన్ అని వ్యాఖ్య




కదిలించే వార్త,అక్టోబర్ ,23

మాజీ ముఖ్యమంత్రి జగన్ తన సొంత కుటుంబ సభ్యుల పట్ల వ్యవహరిస్తున్న తీరు అత్యంత దారుణంగా ఉందని, ఆయన మేనమామ కాదు.. మహిళల కన్నీళ్లకు కారణమవుతున్న 'కంసమామ' అని గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్ళా మాధవి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అధికారం కోసం 'అక్కాచెల్లెమ్మలు' అంటూ ఓట్లు వేయించుకుని, తీరా గద్దెనెక్కిన తర్వాత సొంత చెల్లిని, తల్లిని కూడా రోడ్డున పడేశారని ఆమె ఆరోపించారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. జగన్ ద్వంద్వ వైఖరిని ఎండగట్టారు. "ఒక నాయకుడి వ్యక్తిత్వం ఆయన మాటల్లో కాదు, చేతల్లో కనిపిస్తుంది. సొంత చెల్లెలు షర్మిల తన కుమార్తె వివాహానికి శుభలేఖలు పంచుతుంటే, ఆ వివాహం జరగకుండా అడ్డుకునేందుకు కన్నతల్లితోనే రాయబారాలు నడపడం జగన్ వికృత మనస్తత్వానికి నిదర్శనం. ఎన్నికల ముందు 'నేను మీ జగన్ మామను' అని చెప్పుకున్న వ్యక్తి, ఇప్పుడు సొంత మేనకోడలి పెళ్లిని అడ్డుకోవడం ఎంతవరకు సమంజసం? ఇది మేనమామ లక్షణం కాదు, కంసమామ వైఖరి" అని గళ్ళా మాధవి మండిపడ్డారు. గతంలో జగన్ జైలులో ఉన్నప్పుడు పార్టీని నిలబెట్టేందుకు వేల కిలోమీటర్లు పాదయాత్ర చేసిన షర్మిలను, అండగా నిలిచిన తల్లి విజయమ్మను అధికారం రాగానే అవమానించి బయటకు వంపారని ఆమె ఆరోపించారు. "ఆస్తిలో ఆడబిడ్డలకు సమాన హక్కు కల్పించిన ఎన్టీఆర్ వంటి మహనీయులు ఏలిన గడ్డ ఇది. అలాంటి చోట సొంత చెల్లికి దక్కాల్సిన హక్కులను కాలరాస్తూ, మహిళా సాధికారత గురించి జగన్ మాట్లాడటం హాస్యాస్పదం" అని విమర్శించారు. జగన్ చర్యలను వైసీపీ నేత పేర్ని నాని సమర్థిస్తున్నారంటూ గళ్ళా మాధవి ఆగ్రహం వ్యక్తం చేశారు. "గతంలో ప్రజలను కలవకుండా పరదాలు కట్టుకుని తిరిగిన జగన్‌కు, ఇప్పుడు మేనకోడలి పెళ్లికి అవరిచితులు వస్తారంటూ భద్రతా కారణాలు గుర్తుకొచ్చాయా? తప్పును సమర్థిస్తే రేపు సొంత కుటుంబంలోనే పేర్ని నానికి గౌరవం దక్కదు" అని ఆమె హెచ్చరించారు. చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం కుటుంబాలను కలుపుతూ రాష్ట్రాభివృద్ధికి కృషి చేస్తుంటే, జగన్ మాత్రం "విభజించు-పాలించు" అనే సిద్ధాంతంతో సొంత కుటుంబాన్నే ముక్కలు చేస్తున్నారని ఆమె విమర్శించారు. తన కుటుంబంలోని ఆడబిడ్డలకే కనీస గౌరవం ఇవ్వలేని జగన్‌కు 'మామ', 'అన్న' అని పిలిపించుకునే నైతిక హక్కు లేదని గళ్ళా మాధవి స్పష్టం చేశారు.

# ఈవీఎం గోదాము వద్ద నిరంతరం పటిష్టమైన నిఘా ఉండాలి

-ధర్మవరం మార్కెట్ యార్డ్‌లోని ఈవీఎం గోదామును త్రైమాసిక తనిఖీ చేసిన
-జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్

ధర్మవరం, కదిలించే వార్త,అక్టోబర్ ,23:

జిల్లాకు కేటాయించిన ఈవీఎంలను భద్రపరిచిన గోదాము వద్ద 24/7 పటిష్టమైన భద్రత, నిరంతర నిఘా కొనసాగించాలని జిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్ అధికారులను ఆదేశించారు. కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న నెలవారీ తనిఖీల్లో భాగంగా, శుక్రవారం ధర్మవరం పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో ఉన్న ఈవీఎం గోదామును రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా గోదాము వద్ద అమలు చేస్తున్న భద్రతా చర్యలు, సీసీ కెమెరాల పనితీరు, రక్షణ ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం గోదాము భద్రత, నిర్వహణకు సంబంధించి వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు కోరిన పలు వివరాలపై, వారి అడిగిన సందేహాలకు కలెక్టర్ స్పష్టమైన



సమాధానాలు ఇచ్చి నివృత్తి చేశారు. ఈ తనిఖీ కార్యక్రమంలో ధర్మవరం ఆర్డీఓ రాంభూపాల్ రెడ్డి,ధర్మవరం మున్సిపల్ కమిషనర్ వెంకట రమణయ్య,ధర్మవరం తహశీల్దార్ దేవరాజు,రెవెన్యూ సిబ్బంది మరియు వివిధ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు

# సాయికృష్ణ డెత్ కేసు: రంగంలోకి సీబీఐ.. విజయవాడలో దర్యాప్తు ప్రారంభం

-సాయికృష్ణ లాకప్ డెత్ కేసు దర్యాప్తును అధికారికంగా చేపట్టిన సీబీఐ
-విజయవాడకు చేరుకుని ఎఫ్ఐఆర్ నమోదు చేసిన సీబీఐ ప్రత్యేక బృందం
-ఇప్పటివరకు దర్యాప్తు చేసిన సిట్ నుంచి రికార్డులను స్వాధీనం చేసుకున్న అధికారులు
-హైకోర్టు ఆదేశాలతో కేసు బదిలీ, మృతుడి తల్లికి రూ.25 లక్షల పరిహారం
-పోలీసులే కొట్టి చంపి, రహస్యంగా దహనం చేశారని ఇటీవల తేల్చిన సిట్

కదిలించే వార్త,అక్టోబర్ ,23

ఆంధ్రప్రదేశ్‌లో సంచలనం సృష్టించిన గాదె సాయికృష్ణ కస్టోడియల్ డెత్ కేసు దర్యాప్తును కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ) అధికారికంగా చేపట్టింది. హైకోర్టు ఆదేశాల మేరకు, సీబీఐ అడిషనల్ ఎస్పీ నేతృత్వంలోని ప్రత్యేక బృందం శుక్రవారం విజయవాడకు చేరుకుంది. ఈ కేసుకు సంబంధించి సీబీఐ ప్రత్యేక కోర్టులో ఎఫ్ఐఆర్ నమోదు చేసి, దర్యాప్తు ప్రక్రియను వేగవంతం చేసింది. ఇప్పటివరకు ఈ కేసును విచారించిన ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) నుంచి కీలకమైన రికార్డులు, ఆధారాలను సీబీఐ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. తదువరి విచారణలో భాగంగా సాయికృష్ణ తల్లి విజయలక్ష్మి సమక్షంలో కృష్ణలంక పోలీస్ స్టేషన్‌లో సీన్ రీ-కన్‌స్ట్రక్షన్ చేసేందుకు సీబీఐ అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ఈ కేసులో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన సిట్ దర్యాప్తుపై హైకోర్టు అసంతృప్తి వ్యక్తం చేసి, నిష్పక్షపాత విచారణ కోసం కేసును సీబీఐకి అప్పగించిన విషయం తెలిసిందే. అంతేకాకుండా, బాధితురాలి తల్లికి నాలుగు వారాల్లోగా రూ.25 లక్షల పరిహారం చెల్లించాలని కూడా ప్రభుత్వాన్ని ఆదేశించింది. అసలేం జరిగింది? విజయవాడ రాణిగారి తోట ప్రాంతానికి చెందిన గాదె సాయికృష్ణ (25) పై ఉన్న రెండు నాన్-బెయిలబుల్ వారెంట్ల అమలు పేరుతో ఈ ఏడాది మే 5వ తేదీ అర్ధరాత్రి మార్కాపురంలో టాస్క్ ఫోర్స్ పోలీసులు అదువులోకి తీసుకున్నారు. అతడిని కృష్ణలంక పీఎస్ లో అప్పగించారు. అయితే, అతడిని 24 గంటల్లో కోర్టులో హాజరుపరచకుండా అక్రమంగా నిర్బంధించారు. ఈ క్రమంలో తన కుమారుడి ఆచూకీ లేదంటూ తల్లి విజయలక్ష్మి హైకోర్టులో హెబియస్ కార్పస్ పిటిషన్ దాఖలు చేశారు. కోర్టు ఆదేశాలతో రంగంలోకి దిగిన సిట్, తన దర్యాప్తులో విస్తుపోయే నిజాలను వెలుగులోకి తెచ్చింది. కృష్ణలంక సీఐ ఎన్.ఎస్.వి.వి. నాగరాజు, ఇతర సిబ్బంది సాయికృష్ణను ఓ పాత భవనంలో నిర్బంధించి తీవ్రంగా కొట్టడంతో మే 12న మరణించాడని తెలిపింది. ఆ తర్వాత శవాన్ని రహస్యంగా స్వర్గపురి శ్మశానవాటికలో దహనం చేశారని సిట్ తన రిమాండ్ రిపోర్ట్‌లో



పేర్కొంది. సాక్ష్యాలను మాయం చేసేందుకు సీసీటీవీ హార్డ్ డిస్క్‌లను మార్చడం, సాయికృష్ణ గోవా వెళ్లాడని నమ్మించేందుకు అతని ఫోన్‌ను వేరే వ్యక్తికి ఇచ్చి వంపడం వంటి చర్యలకు పాల్పడినట్లు తేలింది. ఈ కేసులో సీఐ నాగరాజుతో పాటు పలువురిని సిట్ అరెస్ట్ చేసింది. ప్రస్తుతం సిట్ దర్యాప్తు ముగిసి, సీబీఐ రంగప్రవేశం చేయడంతో ఈ కేసు మరో కీలక దశకు చేరుకుంది. సీబీఐ విచారణలో మరిన్ని వాస్తవాలు, బాధ్యులైన అధికారుల పూర్తి వివరాలు బయటకు వస్తాయని బాధితురాలి కుటుంబం ఆశిస్తోంది.

# ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీకి 40 ఏళ్లు.. రూబీ జూబ్లీ వేడుకలకు ఉపరాష్ట్రపతి, గవర్నర్, చంద్రబాబు

-దేశంలోనే తొలి ఆరోగ్య విశ్వవిద్యాలయంగా గుర్తింపు పొందిన ఎన్టీఆర్ వర్సిటీ
-40 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రూబీ జూబ్లీ వేడుకల నిర్వహణ
-అక్టోబర్ 26న విజయవాడలో జరగనున్న ఉత్సవాలు
-ముఖ్య అతిథులుగా భారత ఉపరాష్ట్రపతి, గవర్నర్, ముఖ్యమంత్రి హాజరు

కదిలించే వార్త,అక్టోబర్ ,23




దేశ వైద్య విద్యారంగంలో ఒక చారిత్రక అధ్యాయాన్ని లిఖించిన డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం 40 ఏళ్ల మైలురాయిని పురస్కరించుకుని రూబీ జూబ్లీ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు సిద్ధమైంది. ఈ ప్రతిష్ఠాత్మక ఉత్సవాలకు భారత ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్, రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబు ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు. ఈ వివరాలను యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ పి. చంద్రశేఖర్ శుక్రవారం విజయవాడలో మీడియాకు వెల్లడించారు. దేశంలోనే మొట్టమొదటి ఆరోగ్య విశ్వవిద్యాలయంగా 1986 నవంబర్ 1న ఏర్పాటైన ఈ సంస్థ, 2026 నవంబర్ 1 నాటికి 40 వసంతాలు పూర్తి చేసుకోనుందని ఆయన తెలిపారు. ఈ చారిత్రక సందర్భాన్ని పురస్కరించుకుని, అక్టోబర్ 26వ తేదీ సోమవారం విజయవాడలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కళావేదికలో రూబీ జూబ్లీ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు వివరించారు. గత నాలుగు దశాబ్దాలుగా లక్షలాది మంది వైద్యులను, ఆరోగ్య నిపుణులను దేశానికి అందించిన ఘనత ఈ విశ్వవిద్యాలయానికి దక్కుతుందని వీసీ చంద్రశేఖర్ కొనియాడారు. ఈ చారిత్రక వేడుకలకు దేశంలోని ప్రముఖ వైద్యులు, పూర్వ విద్యార్థులు, ఇతర ప్రముఖులు హాజరుకానున్నారని, అందుకు తగ్గట్లుగా ఏర్పాట్లు చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

# "నార్పల మండలంలో కూటమి ఎంపీటీసీ అభ్యర్థులతో ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ సమావేశం."












-నార్పల ఎంపీపీ అభ్యర్థిగా ఆలం శిరీష నామినేషన్ దాఖలు

నార్పల మండలం, కదిలించే వార్త, అక్టోబర్ 23 :

నార్పల మండలం చామలూరు ఎంపీటీసీ స్థానం నుంచి కూటమి బలపరిచిన అభ్యర్థిగా, నార్పల మండల ఎంపీపీ అభ్యర్థి ఆలం శిరీష నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో ద్విసభ్య కమిటీ సభ్యులు ఆలం నరసా నాయుడు, ఏపీ సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్, శింగనమల నియోజకవర్గ పరిశీలకులు సుబ్బారెడ్డి,జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు ఆలం వెంకట నర్సా నాయుడు కూటమి ఎంపీటీసీ అభ్యర్థులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ నార్పల మండలానికి చెందిన 16 మంది కూటమి బలపరిచిన ఎంపీటీసీ అభ్యర్థులతో సమావేశమై, నామినేషన్ల వివరాలు, ఎన్నికల ప్రక్రియ, తదువరి కార్యాచరణపై చర్చించారు.ఈ సందర్భంగా అభ్యర్థులు ఎన్నికల నిబంధనలను పాటిస్తూ ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికల్లో పాల్గొనాలని ఎమ్మెల్యే సూచించారు. కూటమి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# అనంతపురం జిల్లాకు ఎయిర్ పోర్టు తీసుకొచ్చే ప్రతిపాదన ఉంది.. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్





-మాసినేని గ్రాండ్ నందు నగర ప్రముఖులతో ఆత్మీయ సమావేశం
-హాజరైన మంత్రి సత్య కుమార్, టీడిపి, బీజేపీ, జనసేన కీలక నాయకులు
-గత ఐదేళ్లలో డమ్మీ మేయర్‌ను పెట్టి దోపిడీ చేశారు
-కూటమి అధికారంలోకి వచ్చాకే నగరానికి రోడ్లు
-అజేష్ బాబు ని గెలిపిస్తే కేంద్ర నిధులతో అభివృద్ధి.. ఎమ్మెల్యే దగ్గుపాటి

అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 23 :





అనంతపురం రూపు రేఖలు మార్చే విధంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ తో పాటు ఎయిర్ పోర్ట్ తీసుకొచ్చే ప్రతిపాదన కూడా ఉందని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ప్రసాద్ తెలిపారు. మేయర్ అభ్యర్థి కె. అజేష్ బాబు విజయానికి మద్దతుగా మసినేని గ్రాండ్స్ హోటల్‌లో నిర్వహించిన ప్రముఖుల ఆత్మీయ సమావేశం ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇన్‌ఛార్జ్ డా. అరవింద్ సింగ్ భదోరియా, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్, సీఎంఎఫ్ఎస్ కింద జగన్మోహన్ రెడ్డి కాజేశారని ఆరోపించారు. నగరానికి వచ్చే 100 కోట్ల రూపాయలను మూడేళ్లపాటు పక్కదారి పట్టించారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాతే స్థానిక సంస్థల నిధులు స్థానికంగానే వాడుకునేలా మార్పు తెచ్చామన్నారు. గతంలో జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు సొంత పార్టీ ఎమ్మెల్యేలకు సైతం అపాయింట్‌మెంట్ ఇవ్వకుండా వారిని ఘోరంగా అవమానించారని, తాడేపల్లి ప్యాలెస్‌లో కేవలం పబ్జీ గేమ్ ఆడుకుంటూ కాలం గడిపారని ఎద్దేవా చేశారు. కానీ నేడు కూటమి ప్రభుత్వ హయాంలో రాష్ట్రానికి 25 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని, ఒకవైపు వ్యవసాయం, మరోవైపు పారిశ్రామికంగా రాష్ట్రం దూసుకుపోతోందని చెప్పారు. రాయలసీమలో లక్ష కోట్ల రూపాయలతో హార్టికల్చర్ హబ్ ఏర్పాటు చేస్తున్నామని, హంద్రీ-నీవా కాలువను వెడల్పు చేసి 4000 క్యూసెక్కుల నీరు వచ్చేలా పనులు చేపట్టామని గుర్తుచేశారు. జగన్మోహన్ రెడ్డి విధానాల వల్ల, ఇక్కడి మాజీ ఎమ్మెల్యే, మాజీ మేయర్ల వైఫల్యాల వల్ల గతంలో నగరంలో కనీసం ఒక కొత్త రోడ్డు వేయలేదు, ఒక డ్రైనేజీ కూడా నిర్మించలేదని విమర్శలు చేశారు. కానీ కూటమి అధికారంలోకి వచ్చిన ఈ 2 ఏళ్ల స్వల్ప కాలంలోనే నగరంలోని ప్రతి కాలనీలో కొత్త సిమెంట్ రోడ్లు స్పష్టంగా కనిపిస్తున్నాయని చెప్పారు. ప్రస్తుతం కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం, రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సహకారంతో అనంతపురంలో ఎన్డీఏ మేయర్ అభ్యర్థి కె. అజేష్ బాబును గెలిపిస్తే నగరానికి కేంద్ర నిధులతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను ఖచ్చితంగా తీసుకువస్తామని హామీ ఇచ్చారు. నగరంలో ఇలాంటి ప్రతిష్టాత్మక అభివృద్ధి కార్యక్రమాలు నిరంతరాయంగా కొనసాగాలంటే మేధావులంతా ఆలోచించి కూటమి అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విలుపునిచ్చారు.

# 1వ వార్డుల్లో మంత్రి సత్యకుమార్ యాదవ్ సతీమణి త్రివేణి ఎన్నికల ప్రచారం

-గుడ్‌సెట్ కొట్టాల్లో త్రివేణి ఎన్నికల ప్రచారం.. ఎన్డీఏ అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి
-1వ వార్డు బీజేపీ అభ్యర్థి సాకే లక్ష్మీదేవికి మద్దతుగా ఇంటింటి ప్రచారం..
-చైర్మన్ అభ్యర్థి పరిశే సుధాకర్ విజయానికి సహకరించాలని ప్రజలకు పిలుపునిచ్చిన త్రివేణి

ధర్మవరం, కదిలించే వార్త, అక్టోబరు 23:--











ధర్మవరం
మున్సిపల్ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ఎన్నికల ప్రచారం ముమ్మరంగా సాగుతోంది. ఇందులో భాగంగా రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్యాశాఖ మంత్రి, ధర్మవరం శాసనసభ్యులు సత్యకుమార్ యాదవ్ సతీమణి త్రివేణి శుక్రవారం సాయంత్రం ధర్మవరం పట్టణంలోని 1వ వార్డు గుడ్‌సెట్ కొట్టాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీజేపీ అభ్యర్థి సాకే లక్ష్మీదేవితో పాటు ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆమె వార్డులో పర్యటించి స్థానిక ప్రజలను కలుసుకున్నారు. ప్రజల వద్దకు వెళ్లి మద్దతు కోరిన త్రివేణి... గుడ్‌సెట్ కొట్టాల్లో ప్రజలను కలుసుకున్న త్రివేణి 1వ వార్డు బీజేపీ అభ్యర్థి సాకే లక్ష్మీదేవిని కమలం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తెలుసుకొని, వార్డు అభివృద్ధికి కృషి చేసే నాయకత్వానికి ప్రజలు మద్దతు ఇవ్వాలని కోరారు. వార్డు ప్రజల ఆదరణతో సాకే లక్ష్మీదేవి విజయం సాధించేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆమె పిలుపునిచ్చారు. చైర్మన్ అభ్యర్థి పరిశే సుధాకర్‌కు మద్దతివ్వండి.... ధర్మవరం మున్సిపాలిటీ చైర్మన్ పదవికి ఎన్డీఏ కూటమి తరఫున పోటీ చేస్తున్న పరిశే సుధాకర్ ని సైకిల్ గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని త్రివేణి ప్రజలను కోరారు. వార్డు స్థాయిలో కౌన్సిలర్ అభ్యర్థుల విజయంతో పాటు మున్సిపాలిటీ స్థాయిలో ఎన్డీఏ కూటమికి ప్రజల మద్దతు లభించాలని, పట్టణ అభివృద్ధికి కూటమి అభ్యర్థులకు అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. ఎన్డీఏ నాయకులు, కార్యకర్తల భాగస్వామ్యంతో ఈ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో టీడీపీ నాయకులు రాళ్లపల్లి షరీఫ్, వరిశే వంశీ, రాళ్లవల్లి బాబు, సాకే ఓబిలేసు, పోతలయ్య, లింగమయ్య, ఖాదర్ బాషా, జనసేన నాయకులు విజయ్, రాములప్ప తదితర ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 19వ డివిజన్‌లో నియాజ్ అహ్మద్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించండి..ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్







అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 23 :



అనంతపురం నగరంలోని 19వ డివిజన్ కూటమి కార్పొరేటర్ అభ్యర్థి నియాజ్ అహ్మద్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ముస్లిం మైనార్టీ నాయకులు, ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రహమత్ నగర్‌లోని మసీదును సందర్శించిన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, 19వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి నియాజ్ అహ్మద్ తో కలిసి మసీదులో ప్రార్థనల్లో పాల్గొన్నారు. అనంతరం మసీదు వెలుపల సీనియర్ నాయకురాలు, మాజీ కార్పొరేటర్ రహమత్ బి తో ముస్లిం మైనార్టీ నాయకులు, స్థానికులతో మాట్లాడి నియాజ్ అహ్మద్‌కు మద్దతు తెలిపి, అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. డివిజన్ అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారం, మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేసే అభ్యర్థికి ప్రజలు అండగా నిలవాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విజ్ఞప్తి చేశారు.

# ఉదయం వాక్‌లో ప్రజలతో మాట్లాడిన రమేష్ గౌడ

-నగరంలోని హౌసింగ్ బోర్డ్ చిల్డ్రన్స్ పార్క్ లో వాకర్స్ తో మాటా మంతి
- వైసీపీ మేయర్ అభ్యర్థి రమేష్ గౌడ్

అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 23 :











అనంతపురం నగరంలోని హౌసింగ్ బోర్డ్ లో ఉన్న చిల్డ్రన్స్ పార్క్‌లో ఉదయాన్నే మార్నింగ్ వాక్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మేయర్ అభ్యర్థి సి. రమేష్ గౌడ్ పార్క్‌కు వచ్చి, అక్కడ ఉదయం నడకకు వచ్చిన సీనియర్ సిటిజన్లు, మార్నింగ్ వాకర్లతో స్నేహపూర్వకంగా మాట్లాడారు. వైసీపీ అనంతపురం మేయర్ అభ్యర్థిగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ.. అనంతపురం నగరాభివృద్ధికి, ప్రజల సమస్యల పరిష్కారానికి వైసీపీ అభ్యర్థులకు అండగా నిలవాలని రమేష్ గౌడ్ కోరారు. మేయర్‌గా గెలిస్తే ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, నగర సమస్యలపై ప్రాధాన్యతతో పనిచేస్తానని ఆయన తెలిపారు. పార్క్‌లో వాకింగ్ చేస్తున్న పెద్దలు, యువకులు, స్థానికులతో మాట్లాడే అవకాశం దొరకడం సంతోషంగా ఉందని అన్నారు. నగరంలో మౌలిక సదుపాయాలు, పార్కుల అభివృద్ధి, పరిశుభ్రత, తాగునీరు, రోడ్లు వంటి అంశాలపై ప్రజలు వెల్లడించిన అభిప్రాయాలకు విలువిస్తానని ఆయన చెప్పారు. అనంతపురం నగరపాలక సంస్థ ఎన్నికల్లో వైసీపీ మేయర్ అభ్యర్థి రమేష్ గౌడ్‌కు, అలాగే 62 డివిజన్లలో పోటీ చేస్తున్న వైసీపీ కార్పొరేటర్ అభ్యర్థులకు మద్దతుగా నిలవాలని ఆయన ఓటర్లను కోరారు. వైసీపీ అభ్యర్థులు గెలిస్తే నగర అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా సాగుతాయని ఆయన నమ్మకం వ్యక్తం చేశారు. రమేష్ గౌడ్ ప్రజలతో నేరుగా మాట్లాడే శైలికి స్పందిస్తూ, సీనియర్ సిటిజన్లు నగర సమస్యలపై తమ సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, స్థానిక నాయకులు, మార్నింగ్ వాకర్లు పాల్గొన్నారు.

# రమేష్ అన్నా.. గెలిచేది నువ్వే..













**-నువ్వు టెన్షన్ పడాల్సిన అవసరం లేదు**

**-16వ డివిజన్లో ప్రజల నుంచి వైసీపీకి పెద్ద ఎత్తున మద్దతు**

**-ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి రమేష్ గౌడ్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజల ధీమా**

**అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 23 :**

అనంతపురం నగరపాలక సంస్థ ఎన్నికల నేపథ్యంలో 16వ డివిజన్లో వైసీపీకి ప్రజల నుంచి పెద్ద ఎత్తున మద్దతు లభిస్తోంది. “రమేష్ అన్నా.. గెలిచేది నువ్వే.. నువ్వు టెన్షన్ పడాల్సిన అవసరం లేదు” అంటూ ప్రజలు వైసీపీ మేయర్ అభ్యర్థి సి.రమేష్ గౌడ్‌కు, 16వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి పి.కోనమ్మకు తమ విశ్వాసాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా వైసీపీ మేయర్ అభ్యర్థి రమేష్ గౌడ్, కార్పొరేటర్ అభ్యర్థి పి.కోనమ్మ 16వ డివిజన్ పరిధిలోని ఇంటింటికి వెళ్లి ప్రజలను కలిశారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి, రమేష్ గౌడ్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని వారు ప్రజలను అభ్యర్థించారు. స్థానిక సమస్యలు, ప్రజల అవసరాలపై కూడా అభ్యర్థులు చర్చించారు. డివిజన్‌లోని ప్రజలు మాట్లాడుతూ.. వైసీపీ మేయర్ అభ్యర్థి రమేష్ గౌడ్ గెలిచే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, అందుకే ఆయన ఎలాంటి టెన్షన్ పడాల్సిన అవసరం లేదని ధీమా వ్యక్తం చేశారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైసీపీ అభ్యర్థులను గెలిపించడమే తమ బాధ్యత అని పేర్కొన్నారు. ఈ ఎన్నికల ప్రచారంలో మాజీ డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య, వైసీపీ నాయకుడు బండి శ్రీకాంత్ తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ప్రచారంలో భాగంగా కార్యకర్తలు గడపగడపా తిరిగి, ఓటర్లను ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరుతున్నారు.

**-మార్నింగ్ వాకర్స్‌తో రమేష్ గౌడ్ మాటామంతీ..**

అనంతపురం నగరంలోని హౌసింగ్ బోర్డ్‌లో ఉన్న చిల్డ్రన్స్ పార్క్‌లో ఉదయాన్నే మార్నింగ్ వాక్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మేయర్ అభ్యర్థి సి.రమేష్ గౌడ్ పార్క్‌కు వచ్చి, అక్కడ ఉదయం నడకకు వచ్చిన సీనియర్ సిటిజన్లు, మార్నింగ్ వాకర్లతో స్నేహపూర్వకంగా మాట్లాడారు. అనంతపురం నగరాభివృద్ధికి, ప్రజల సమస్యల పరిష్కారానికి వైసీపీ అభ్యర్థులకు అండగా నిలవాలని రమేష్ గౌడ్ కోరారు. మేయర్‌గా గెలిస్తే ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, నగర సమస్యలపై ప్రాధాన్యతతో పని చేస్తానని ఆయన తెలిపారు. పార్క్‌లో వాకింగ్ చేస్తున్న పెద్దలు, యువకులు, స్థానికులతో మాట్లాడే అవకాశం దొరకడం సంతోషంగా ఉందన్నారు. నగరంలో మౌలిక సదుపాయాలు, పార్కుల అభివృద్ధి, పరిశుభ్రత, తాగునీరు, రోడ్లు వంటి అంశాలపై ప్రజలు వెల్లడించిన అభిప్రాయాలకు విలువిస్తానని ఆయన చెప్పారు. అనంతపురం నగరపాలక సంస్థ ఎన్నికల్లో వైసీపీ మేయర్ అభ్యర్థి రమేష్ గౌడ్‌కు, అలాగే 62 డివిజన్లలో పోటీ చేస్తున్న వైసీపీ కార్పొరేటర్ అభ్యర్థులకు మద్దతుగా నిలవాలని ఆయన ఓటర్లను కోరారు. వైసీపీ అభ్యర్థులు గెలిస్తే నగర అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా సాగుతాయని ఆయన నమ్మకం వ్యక్తం చేశారు. రమేష్ గౌడ్ ప్రజలతో నేరుగా మాట్లాడే శైలికి స్పందిస్తూ, సీనియర్ సిటిజన్లు నగర సమస్యలపై తమ సూచనలు అందించారు. అనంత నగరాన్ని మళ్లీ అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లాలంటే వైసీపీని గెలిపించాలి : మేయర్ అభ్యర్థి సి.రమేష్ అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా రహీమ్ ఖాద్రి మస్జీద్ (ఖబ్రస్తాన్), నూరని మస్జీద్ ల సమీపంలో వైయస్సార్ సీపీ మేయర్ అభ్యర్థి సి.రమేష్ మైనార్టీ ముఖ్య నాయకులతో కలిసి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి తనతో పాటు కార్పొరేటర్ అభ్యర్థులను గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి హయాంలో ముస్లిం మైనార్టీలకు జరిగిన మేలును వివరించారు. అనంతపురం నగరాన్ని మళ్లీ అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లాలంటే వైఎసఆర్ కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు అనంత చంద్రారెడ్డి, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ ఫయాజ్, వక్ఫ్ బోర్డు మాజీ చైర్మన్ కాగజ్ ఘర్ రిజ్వాన్, వైస్సార్సీపీ రాష్ట్ర సెక్రటరీ గౌస్ బేగ్, రాష్ట్ర మైనారిటీ విభాగం సెక్రటరీ నదీమ్, మైనార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**-వైసీపీ లీగల్ సెల్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం**

వైసీపీ లీగల్ విభాగం నాయకులు నీరజా ఆధ్వర్యంలో తమ నివాసం వద్ద ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి పార్టీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, మేయర్ అభ్యర్థి సి.రమేష్, అహుడా మాజీ చైర్మన్ మహాలక్ష్మి శ్రీనివాస్, మాజీ డిప్యూటీ మేయర్ కోగటం విజయభాస్కర్ రెడ్డి, వైసిపి సీనియర్ నాయకులు మీసాల రంగన్న, మాజీ వక్ఫ్‌బోర్డ్ చైర్మన్ కాగజ్ ఘర్ రిజ్వాన్, రాయలసీమ బలిజ సంఘం గౌరవ అధ్యక్షుడు బళ్లారి వెంకట రాముడులతో పాటు ముఖ్య నాయకులు, లీగల్ సెల్ నాయకులు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా గత వైసీపీ ప్రభుత్వంలో మనం చేసిన అభివృద్ధిని, ప్రస్తుతం జరుగుతున్న అరాచక పాలనను గురించి ప్రజలకు వివరిస్తూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి, వేయించి మేయర్ అభ్యర్థి సి.రమేష్‌తో పాటు కార్పొరేటర్ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు.

# కూటమి ప్రభుత్వానికి ఓటుతో బుద్ధి చెబుదాం









**-నగరాన్ని నాశనం చేసేందుకే బీజేపీ ఎత్తుగడలు**

**-కూటమి ప్రభుత్వ ఆపద్దపు హామీలను నమ్మకండి**

**-అనంతపురం నగరాన్ని కాపాడుకుందాం..**

**-వైసీపీ మేయర్ అభ్యర్థి రమేష్, సీపీఐ నాయకులు**

**అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 23 :**

కూటమి ప్రభుత్వానికి ఓటుతో బుద్ధి చెబుదామని అనంతపురం నగర మేయర్ అభ్యర్థి రమేష్ గౌడ్, సీపీఐ నాయకులు జగదీష్, జాఫర్‌లు అన్నారు. శుక్రవారం సీపీఐ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వైసీపీ మేయర్ అభ్యర్థి రమేష్ గౌడ్ మాట్లాడుతూ.. 2024 ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలకు కూటమి ప్రభుత్వం వెన్నుపోటు పొడుస్తుందన్నారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో నగరంలో మేయర్, ఎంపీ, ఎమ్మెల్యేలు మూడు ముక్కలాటాడుతూ నగరాన్ని నాశనం చేశారన్నారు. వైసీపీ ప్రభుత్వంలో కోవిడ్, వరదలు వచ్చినప్పటికీ సంక్షేమం ఎప్పటికీ ఆగలేదన్నారు. ప్రజల ఓట్లతో గెలిచి సంక్షేమాన్ని కూటమి ప్రభుత్వ నాయకులు పక్కన పెట్టారన్నారు. నగర ప్రజలందరూ కలిసి కూటమి ప్రభుత్వానికి ఓటుతో బుద్ధి చెప్పే రోజు వచ్చిందన్నారు. సీపీఐ, సీపీఎం, వైసీపీ కలిసి అనంతపురం నగరాన్ని కాపాడుకుందామన్నారు. ఢిల్లీ గర్వానికి.. అనంతపురం ఆత్మవిశ్వాసానికి జరుగుతున్న పోరాటం ఇది అన్నారు. బిజెపి ప్రభుత్వం అనంతపురం నగరాన్ని తమ చేతుల్లోకి తీసుకోవాలని చూస్తోందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లలో అనంతపురం నగరాన్ని నాశనం చేసిందన్నారు. మంత్రి సత్య కుమార్ యాదవ్ ఎన్నికల ముందు ధర్మవరం నియోజకవర్గానికి ఇచ్చిన హామీలను పక్కనపెట్టి.. మళ్లీ మోసం చేసేందుకు అనంతపురానికి కొత్త హామీలు తీసుకురావడం విడ్డూరంగా ఉందన్నారు. డంపింగ్ యార్డ్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ అని అబద్ధపు హామీలు ఇచ్చి అనంత నగర ప్రజలను మోసం చేయొద్దని సూచించారు. అనంతపురం నగర ప్రజల రుణం తీర్చుకునేందుకు వైసీపీ మేయర్ అభ్యర్థిగా తనకు నియమించినందుకు సంతోషంగా ఉందని తెలిపారు. అనంతరం సీపీఐ నాయకులు జగదీష్ తదితరులు మాట్లాడుతూ.. సీఎం చంద్రబాబు నాయుడు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోలీసులు అడ్డం పెట్టుకుని నామినేషన్ వేయకుండా ఏవిధంగా చేస్తున్నారో రాష్ట్ర ప్రజలందరూ చూస్తూనే ఉన్నారన్నారు. మళ్లీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే.. ఏవిధంగా ఉంటుందో టీడీపీ నాయకులు, కార్యకర్తలు తెలుసుకోవాలన్నారు. నామినేషన్ కేంద్రాల వద్ద గంజాయి, రౌడీలను పెట్టించి నామినేషన్ దాఖలు చేసేందుకు వచ్చిన వారిపై దాడులు చేయడం తగదన్నారు. ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరిపితే.. కూటమి ప్రభుత్వం ఓడిపోతుందన్న భయంతో వైసీపీ, సీపీఐ, సీపీఎం నాయకులు నామినేషన్ వేయనీకుండా చేస్తున్నారన్నారు. టీడీపీ నాయకులు చేస్తున్న అరాచకాలను చూసిన ప్రజలు వారికి ఓటు వేయరన్న ఉద్దేశంతోనే బిజెపి అభ్యర్థిని ఇక్కడ పెట్టారని, అయితే ప్రశాంతతకు మారుపేరైన అనంతపురం నగరాన్ని కుల, మత కల్లోలాలు సృష్టించేందుకే బీజేపీ అభ్యర్థిని ఇక్కడ పెట్టారన్నారు. అన్ని పార్టీల నాయకులంతా ఏకతాటిపై ఉంటూ బీజేపీ ప్రభుత్వాన్ని ఓడించడమే లక్ష్యంగా పని చేస్తున్నారన్నారు. సమష్టి కృషితో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మేయర్ అభ్యర్థి రమేష్ గౌడ్‌తోపాటు 60 వైసీపీ కార్పొరేటర్ అభ్యర్థులు, 2 సీపీఐ, సీపీఎం కార్పొరేటర్ అభ్యర్థులను కూడా గెలిపించేందుకు కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు నారాయణస్వామి, మల్లికార్జున, రాజారెడ్డి, శ్రీరాములు, రాజేష్ గౌడ్, కృష్ణుడు, లింగమయ్య, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# అనంతపురం నగరాన్ని మళ్లీ అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లాలంటే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని గెలిపించాలి..





**-వైయస్సార్ సీపీ మేయర్ అభ్యర్థి సి.రమేష్**

**అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 23 :**



అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా రహీమ్ ఖాద్రి మస్జీద్( ఖబ్రస్తాన్), నూరని మస్జీద్ ల సమీపంలో వైయస్సార్ సీపీ మేయర్ అభ్యర్థి సి.రమేష్ మైనార్టీ ముఖ్య నాయకులు లతో కలిసి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి తనతో పాటు కార్పొరేటర్ అభ్యర్థులను గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి హయాంలో ముస్లిం మైనార్టీలకు జరిగిన మేలును వివరించారు. అనంతపురం నగరాన్ని మళ్లీ అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లాలంటే వైఎసఆర్ కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు అనంత చంద్రారెడ్డి, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ ఫయాజ్, వక్ఫ్ బోర్డు మాజీ చైర్మన్ కాగజ్ ఘర్ రిజ్వాన్, వైస్సార్సీపీ రాష్ట్ర సెక్రటరీ గౌస్ బేగ్, రాష్ట్ర మైనారిటీ విభాగం సెక్రటరీ నదీమ్, మైనార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (DE)APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sal Nagar. Anantapur. ANANTAPUR (DE).(A.P) Editior Neeruganti Shashikala Cell: 6303427710